17-12Pg1fBPGOL 1 GNT_17-12Pg1fBPGOL.qxd 16/Dec/25 11:48 PM Page 1


ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM



సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP కపిల్ చిట్స్ 45
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం



గుంటూరు : fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

17-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 316 పేజీలు: 12 వెల: 6.50




మంగళవారం విశాఖలో తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు ఒప్పంద కార్యక్రమంలో కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, గోవా గవర్నర్ అశోక్ గజపతి రాజు, మంత్రి నారా లోకేష్

## విశాఖలో ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ

**మంత్రి నారా లోకేష్ సమక్షంలో జిఎంఆర్ గ్రూపు, మాన్సాస్ ట్రస్టు ఒప్పందం**

**హాజరైన గోవా గవర్నర్ అశోక్ గజపతిరాజు, కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖనుఐటీకారిడార్‌గా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కంకణం కట్టుకున్నదని మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. ప్రభుత్వం అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న భోగాపురం ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా నిలపనుంది. దీనిలో భాగంగా విజయనగరం-విశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి >>2

# భారీగా కొత్త కానిస్టేబుళ్లు

**ట్రైనీ కానిస్టేబుళ్లకు స్టైపెండ్ రూ.12,500కు పెంపు**

**రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారిపట్ల జాగ్రత్త**

**నూతన కానిస్టేబుళ్ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమంలో సిఎం చంద్రబాబు**

**ఎంపికైన 5,757 మందికి నియామక పత్రాలు అందించిన సిఎం, డిప్యూటీ సిఎం**



మంగళవారం మంగళగిరిలో కానిస్టేబుళ్ల నియామక పత్రాలు అందజేస్తున్న సిఎం చంద్రబాబు. చిత్రంలో డి.సిఎం పవన్ కల్యాణ్, హోంమంత్రి అనిత ఉన్నారు

**విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** శాంతిభద్రతల విషయంలో రాజీపడే ప్రసక్తే లేదని, ప్రజా భద్రతకే కూటమి ప్రభుత్వ తొలి ప్రాధాన్యత ఇస్తోందని సిఎం చంద్రబాబు స్పష్టం చేశారు. పోలీసుల గౌరవాన్ని పెంచేబాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని, ప్రజలకు రక్షణ ఇచ్చే బాధ్యత పోలీసులదని అన్నారు. పోలీసింగ్‌లో ప్రిడిక్షన్, ప్రివెన్షన్, ప్రొటెక్షన్ విధానాన్ని అవలంభించాలని, రాజకీయ ముసుగులో నేరాలు చేసే వారి పట్ల పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సిఎం సూచించారు. మంగళగిరి ఏపీఎస్పీ 6 బెటాలియన్ పరేడ్ గ్రౌండ్‌లో కానిస్టేబుళ్ల నియామక పత్రాల పంపిణీ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు హాజరయ్యారు. డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, హోం మంత్రి అనితతో కలిసి కానిస్టేబుళ్లుగా ఎంపికైన 5,757 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. కొత్తగా విధుల్లో చేరినవారు నిబద్ధతతో పనిచేయాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారు.

అలాగే శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు స్టైపెండ్ రూ.12,500కు పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబుమాట్లాడుతూ.. "గత ప్రభుత్వ అసమర్థపాలనతోరాష్ట్రం తీవ్రంగా నష్టపోయింది. రాష్ట్రాన్ని పునర్నిర్మించి, యువ >>2

**ఖాకీ దుస్తుల గౌరవాన్ని కానిస్టేబుళ్లు నిలబెట్టాలి** 11లో

**మా నాన్న కానిస్టేబుల్‌గానే మాకు ఈ జీవితాన్ని ఇచ్చాడు: డి.సిఎం పవన్**

**గాంధీ ఉపాధి పథకానికి చెల్లు చీటీ!**

**మంటల్లో బస్సులు దగ్ధం: 13 మంది మృతి**

**కోల్‌కతా మెస్సీ ఘటన: క్రీడామంత్రి రాజీనామా**

**నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా రాహుల్‌కు ఊరట** 9లో

## తిరుపతిలో ఇంటెగ్రేటెడ్ టౌన్‌షిప్

**తిరుమలలో రహదారులు, ప్రధాన కూడళ్లకు భక్తాగ్రేసరుల పేర్లు**

**టిటిడి అర్చకులు, పరిచారకుల వేతనాలు పెంపు**

**ముంబై బాంద్రాలో రూ.14.40కోట్లతో శ్రీవారి ఆలయం: టిటిడి బోర్డు నిర్ణయాలు**

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల విజన్ 2047 కార్యరూపం దాల్చేందుకు ధార్మిక సంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం భక్తులకు వసతి సౌకర్యాల పెంపుపై "ఇంటెగ్రేటెడ్ టౌన్‌షిప్"పేరుతో తిరుపతిలో మెరుగైన సదుపాయాలు కల్పించేందుకు నిర్ణయించింది. ఇందుకు కార్యాచరణ రూపొందించారు. తిరుపతి అలిపిరి వద్ద 20 ఎకరాల్లో ఇంటెగ్రేటెడ్ టౌన్‌షిప్ నిర్మించాలని భావించారు. ఇక్కడే భక్తులకు వసతితో బాటు టిక్కెట్ కౌంటర్లు, అన్నప్రసాదాలు పంపిణీ చేయాలని నిర్ణయించారు. దేశవిదేశాల నుండి తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య అనూహ్యంగా పెరుగుతుండటంతో వసతికి అవస్థలు తప్పడంలేదు. ఈ నేపథ్యంలో అలిపిరి వద్ద ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్ ఏర్పాటుచేయాలని మంగళవారం టిటిడి ధర్మకర్తలమండలి ఆమోదించింది. తిరుమల అన్నమయ్య భవనంలో మంగళవారం టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షతన >>2

**ధ్వజస్తంభం కోసం పవిత్ర వృక్షాల వనం** 2లో




## పరకామణిలో నేరం చోరీ కంటే పెద్దది

**టిటిడి నిర్వహణలో ఎఐ ఉపయోగించండి: హైకోర్టు కీలక వ్యాఖ్యలు**

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** టిటిడి పరకామణిలో జరిగిన నేరం, దొంగతనం కంటే పెద్దదని హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భక్తుల మనోభావాలు దెబ్బతినకుండా చూడాలని సూచించింది. బాధ్యతారాహిత్యంతోనే పరకామణి చోరీ ఘటన జరిగిందన్న హైకోర్టు ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి బాధ్యత ఉండదని అభిప్రాయం వ్యక్తం చేసింది. టిటిడిలో ఔట్‌సోర్సింగ్ నియామకాలు సరికాదన్న న్యాయస్థానం విరాళాల లెక్కింపు వద్ద టేబుళ్ల ఏర్పాటు చేయాలని ఆదేశించింది. విరాళాల లెక్కింపు కోసం భక్తులను ఎందుకు తీసుకోకూడదని న్యాయస్థానం ప్రశ్నించింది. టిటిడి నిర్వహణలో ఎఐని ఉపయోగించాలని హైకోర్టు సూచించింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో జరిగిన హుండీ కానుకల లెక్కింపు కేంద్రం పరకామణిలో దొంగతనం కేసు విచార >>2




17-12pg2exHMNWJQE 2_17-12pg2exHMNWJQE.qxd 16/Dec/25 11:31 PM Page 1





సిఆర్‌డిఏ భవనంలో ఏర్పాటు చేసిన బుద్ధుని బొమ్మ

## ఆకట్టుకున్న సిఆర్డీఏ భవనంలోని బుద్ధుని బొమ్మ

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాజధాని అమరావతి లోని సిఆర్డీఏ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటుచేసిన బుద్ధుడి విగ్రహమిది. విగ్రహాన్ని ముందు,వెనుకగా సరళరేఖ మార్గంలో చూస్తూ ఆకర్షణీయంగా కనిపించింది. కాస్త పక్కకు జరిగి చూస్తే అక్కడో చక్కటి బుద్ధుడి విగ్రహం కనువిందు చేస్తుంది. పల్చటి స్టెయిన్‌లెస్ స్టీల్ రేకులను పొందికగా అమర్చితే ఈ కళాఖండం ఏర్పడింది. కార్యాలయం ఎదురుగా స్వాగతం పలుకుతున్న ఈ ప్రతిమ సందర్శకులను ఆకట్టుకుంటోంది.

# ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ

>> ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు చేయనుంది. విశాఖలో మరో ప్రతిష్టాత్మక సంస్థ ఏర్పాటుకు నాంది పడింది. దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యు సిటీకి జీఎంఆర్ గ్రూప్, మాన్సాస్ ట్రస్ట్ ఒప్పందం చేసుకున్నాయి. ఆ రాడిసన్ బ్లూ రిసార్టులో రాష్ట్ర మంత్రి లోకేష్ సమక్షంలో జరిగింది. విశాఖ వేదికగా జరిగిన ఈ కార్యక్రమంలో గోవా గవర్నర్ అశోక్‌గజపతి రాజు, కేంద్రమంత్రి రామ్మోహనాయుడు, శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు, ఐటీ, విద్యాశాఖ మంత్రి లోకేష్ పాల్గొన్నారు. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ప్రథమస్థానంలో ఉంచే బాధ్యత మనదని లోకేష్ చెప్పారు. వచ్చేకాలంలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలనేదే మా లక్ష్యమని స్పష్టం చేశారు. 99 పైసలకు భూములిస్తామంటే చాలామంది ఎగతాళి చేశారని ఆ నిర్ణయంతో కాగ్నిజెంట్, టిసిఎస్ వచ్చాయని వంద రోజుల్లో కనీసం మరో రెండు ఐటీ కంపెనీలు తీసుకొస్తామని చెప్పారు.

భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయాన్ని అందరం సిద్ధం చేస్తున్నామని కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు అన్నారు. వచ్చే నెలలో ట్రయల్ రన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రాజెక్టు ప్రారంభ కార్యక్రమంలో రామ్మోహన్‌నాయుడు మాట్లాడుతూ వచ్చే ఏడాది జూన్ నాటికి ఎయిర్‌పోర్టును ప్రారంభించానున్నామని ఒక నెల ముందుగానే అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎడ్యుసిటీ ఉంటే ఎన్నో విద్యాలయాలు, యూనివర్సిటీలు పెట్టుకోవచ్చన్నారు. ఏవియేషన్ రంగంలో శిక్షణ ఇచ్చేందుకు ఇది ఉపకరిస్తుందన్నారు.

**జీఎంఆర్ మాన్సాస్ ఎడ్యు సిటీ**

అంతర్జాతీయ విమానాశ్రయం నిర్మిస్తున్న భోగాపురం ప్రాంతాన్ని తొలి ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషన్, ఇన్నోవేషన్ హబ్‌గా ప్రభుత్వం నిలపనుంది. దీనిలో భాగంగా విజయనగరంవిశాఖపట్నం సరిహద్దుల్లో దేశంలోనే తొలి ఏవియేషన్ ఎడ్యుకేషన్ సిటీ ఏర్పాటు చేయనుంది. ఈ ఏవియేషన్ వర్సిటీ రాకతో ఇంటర్నేషనల్ శిక్షణ పొందవచ్చని విజయనగరం ఎమ్మెల్యే అదితి విజయలక్ష్మి … అన్నారు. ఇలాంటి గొప్ప సాంకేతిక విద్యాసంస్థ మన ప్రాంతానికి రావడం ఎంతో సంతోషమని తెలిపారు. గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ అవకాశాలు అందిపుచ్చుకోవటంలో సీఎం ముందుంటారన్నారు.

భోగాపురం ఎయిర్‌పోర్టు మూలకేంద్రంగా యూనివర్సిటీ పని చేస్తుందని వివరించారు. ఇటీవలే విశాఖలో 9 ఐటీ కంపెనీలకు శంకుస్థాపనలు జరిగాయన్నారు. స్పీకర్ అయ్యన్నపాత్రుడు మాట్లాడుతూ ఉత్తరాంధ్రకు మహర్దశ పట్టిందన్నారు. ఎన్టీఆర్ హయాంలో ఉత్తరాంధ్రకు గుర్తింపు వచ్చిందని, నేడు మళ్లీ చంద్రబాబు హయాంలో అభివృద్ధి వచ్చిందని ఆయన అన్నారు. దేశంలోని తొలిసారి ఏవియేషన్ శిక్షణ కేంద్రం మొదలవుతోందన్నారు. ఏవియేషన్ రంగంలో నైపుణ్యం ఉన్నవారి కొరత ఉందని, కేవలం మన దేశంలోనే కాదు ఇతర దేశాల్లోనూ మంచి ఉపాధి అవకాశాలున్నాయని జీవీఎస్ రాజు పేర్కొన్నారు.

# భారీగా కొత్త కానిస్టేబుళ్లు

>> తకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నాం. మీకు ఉద్యోగం వస్తే నాకు, మిత్రులు పవన్ కళ్యాణ్‌కు మంచి పేరు వస్తుందని 31 కేసులు వేశారు. వాటిని అధిగమించాం. కోర్టు కేసులు పరిష్కరించి నియాకమ పత్రాలను అందించాం. 6100 మంది రిక్రూట్మెంట్ కోసం నోటిఫికేషన్ ఇస్తే అందులో 6014 మంది సెలక్ట్ అయ్యారు. ఇందులో 5757 మంది ట్రైనింగ్‌కు ఎంపిక అయ్యారు. వీరిలో సివిల్ కానిస్టేబుళ్లుగా 3,343 మంది, ఏపీఎస్పీ కానిస్టేబుళ్లుగా 2,414 మంది ఎంపికయ్యారు. సివిల్‌లో మహిళా కానిస్టేబుళ్లు 993 మంది ఉన్నారు. మగవారికి ఏ విషయంలోనూ మహిళలు తీసి పోకూడదనే ఉద్దేశంతో గతంలోనే ఉద్యోగాల్లో 33 శాతం రిజర్వేషన్లు అమలు చేశాను. ఆర్టీసీలో మహిళలను కండెక్టర్లుగా నియమించాం. అలాగే ఉమ్మడి శ్రీకాకుళం, విశాఖ, తూర్పుగోదావరి జిల్లాల్లో 183 మంది ఆదివాసీ అభ్యర్థులు ఎంపిక కావడం గర్వంగా ఉందని సిఎం చంద్రబాబు అన్నారు. శిక్షణలో ఉన్న కానిస్టేబుళ్లకు స్టైపెండ్ ను రూ.12,500కు పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు సభా వేదిక నుంచి ప్రకటించారు.

**పారదర్శకంగా కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియ**

"గత ప్రభుత్వం నిరుద్యోగ యువతను మభ్య పెట్టడానికి మొక్కుబడిగా నోటిఫికేషన్ ఇచ్చింది. కూటమి ప్రభుత్వం రికార్డ్ టైమ్‌లోనే పరీక్షలు, రిక్రూట్మెంట్ ప్రక్రియ నిర్వహించి 60 రోజుల్లోనే ఫలితాలు ప్రకటించింది. అవినీతికి తావు లేకుండా పారదర్శకంగా నిర్వహించాం. నియామకాల్లో టెక్నాలజీ సాయాన్ని తీసుకున్నాం. మానవ జోక్యం అనేది లేకుండా అన్ని ఫిజికల్ ఈవెంట్స్‌లో టెక్నాలజీని వినియోగించాం. డిజిటల్ మీటర్లతో ఎత్తు, ఛాతీ కొలతలు తీసుకున్నాం. లైవ్‌గా రికార్డ్ చేసి సర్వర్లలో భద్రపరిచాం. ఆర్ఎఫ్ ఐడీ చిప్‌లతో 100 మీటర్లు, 1600 మీటర్ల పరుగులు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించాం. కానిస్టేబుళ్ల ఉద్యోగాలకు ఎంపికైన ఒక్కొక్కరిది ఒక్కో గాథ. వారికి విద్యను, విలువల్ని నేర్పిన వారి తల్లితండ్రులకు అభినందనలు తెలియచేస్తున్నాను. కానిస్టేబుల్‌గా ఎంపికైన గిరిజన యువకుడు బాబూరావు తన సొంత గ్రామానికి రహదారి వేయాలని సామాజిక హితం కోసం కోరారు. దీనికి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రియల్ టైమ్ లోనే అనుమతులను, నిధుల్ని మంజూరు చేయించారు. అల్లూరి జిల్లా జీకేవీధిలోని వెలుగురాతిబండ తిమ్మల బండ గ్రామానికి రోడ్డు నిర్మించేందుకు రూ.3.90 కోట్లు మంజూరు చేయడం ప్రజా సంక్షేమం పట్ల కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని సిఎం చంద్రబాబు అన్నారు. ఉద్యోగాలు రావాలంటే ఎన్డీఏ రావాలని ప్రజలు ఆకాంక్షి ంచి మమ్మల్ని గెలిపించారు. నేను ముఖ్యమంత్రిగా ఇప్పటివరకూ పోలీస్ శాఖలో 23,676 ఉద్యోగాలు ఇచ్చాను. రాష్ట్రంలో 58 వేల మంది కానిస్టేబుళ్లు ఉండగా వారిలో 24 వేల మందికి ఉద్యోగాలు ఇచ్చినందుకు గర్వ పడుతున్నాను. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు 20 లక్షల ఉద్యోగాల కల్పనకు కట్టుబడి ఉన్నాం. ఇప్పటికే మెగా డీఎస్సీ ద్వారా 15,591 ఉద్యోగాలు ఇచ్చాం. అన్ని శాఖల్లో కలిపి 4 లక్షల మందికి ఉద్యోగాలు వచ్చాయి. 18 నెలల పాలనలో రూ. 8.5 లక్షల పెట్టుబడులకు ఆమోదం ఇచ్చాం. విశాఖలో 538 ఎంఓయూలు చేస్తే రూ.11.38 లక్షల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయి. 735 పరిశ్రమలు, రూ.19 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి వస్తున్నాయి" అని ముఖ్యమంత్రి తెలిపారు.

**నేరాల నియంత్రణకు పిపిపి విధానం**

కూటమి ప్రభుత్వం వచ్చాక సమర్థవంతమైన పోలీస్ వ్యవస్థకు శ్రీకారం చుట్టాం. విజిబుల్ పోలీసింగ్ -ఇన్విజిబుల్ పోలీస్ విధానంతో ముందుకు వెళుతున్నాం. నేరాల నియంత్రణలో పోలీసులు టెక్నాలజీని వాడాలి. అప్పుడే క్రిమినల్స్ ఆటలు కట్టించవచ్చు. నేరాలు తగ్గించేందుకు అవసరమైన ప్రణాళికలు అమలు చేయాలి. ముందు జాగ్రత్తల ద్వారా, అప్రమత్తత ద్వారా నేరాలను తగ్గించవచ్చు. డాటా, టెక్నాలజీ ద్వారా నేరాలను నియంత్రించే అవకాశం రావాలి. నేరం జరిగిన వెంటనే మీరు వేగంగా స్పందించాలి. ఒకప్పుడు నేరస్తులు రాజకీయాల్లో ఉండేవారు కాదు. నేడు రాజకీయ ముసుగులో నేరాలు చేసే వాళ్లు తయారు అయ్యారు. రాష్ట్రంలో బీటీ దాన్లను కూడా మాసే పరిస్థితి వచ్చింది. గత పాలనలో శాంతిభద్రతలు ఎంతగా దిగజారాయో ఇది ప్రత్యక్ష ఉదాహరణ. వివేకా హత్య కేసులో నాపై ఆరోపణలు చేశారు. గుండె పోటు అని చెప్పి ముఖ్యమంత్రిగా నన్నే ఏమార్చారు. గొడ్డలి రక్తపు మరకలు కడిగించినా సిఐ ఉన్నతాధికారులకు చెప్పలేదు. కానీ సిబిఐ తన దర్యాప్తులో గూగుల్ టేకవుట్ వంటి సాంకేతిక విధానాలను వినియోగించడం ద్వారా వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. అలాగే పాస్టర్ ప్రవీణ్ మృతిలో సిసి కెమెరాల ఆధారాలు లేకపోతే ఉంటే హత్య అని చెప్పి ప్రభుత్వంపై నెపం వేసేవారని సిఎం అన్నారు.

**ప్రాణాపాయం వచ్చినా విధినిర్వహణలో వెరవలేదు**

శాంతిభద్రతల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నాం. సమైక్యాంధ్రలో నేను ముఖ్యమంత్రిగా ఫ్యాక్షనిజం, రౌడీయిజం, నక్సలిజం అణిచివేశాం. మత కలహాలను అరికట్టాం. ప్రజలకు నష్టం కలిగించే వారిని ఉపేక్షించబోం. ఎన్డీఏ ప్రభుత్వం వచ్చాక నేరాలు అదుపులోకి వచ్చాయి. గంజాయి, డ్రగ్స్ పై ఉక్కుపాదం మోపాం. సైబర్ క్రైమ్, ఆర్థిక నేరాలు, డ్రగ్ మాఫియా, మహిళలపై అఘాయిత్యాలను పూర్తిగా అరికట్టాలి. ప్రజలకు, వారి ఆస్తులకు భద్రత ఉండాలి అందుకు పోలీసులు రక్షణగా ఉండాలని కోరారు. పోలీసులు పూర్తి స్వేచ్ఛతో పని చేసి రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్ గా నిలబెట్టాలి. అలాగే హోంశాఖను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్న వంగలపూడి అనితను అభినందిస్తున్నా. 2047 స్వర్ణాంధ్ర సాధన లక్ష్యంగా సుపరిపాలన అందిస్తున్నామని సీఎం చంద్రబాబు తెలిపారు. అంతకుముందు సభా ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ర్యాంపులపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోం మంత్రి అనితతో కలిసి సీఎం నూతనంగా ఎంపికైన కానిస్టేబుళ్లు చెంతకు వెళ్లి వారికి అభివాదం తెలియచేశారు. నియామక ప్రక్రియలో టాపర్లుగా నిలిచిన వారికి శాలువా కప్పి నియామకపత్రాన్ని, రాజ్యాంగ ప్రతిని ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి అందించారు. సభావేదికపై టాపర్లుగా నిలిచిన వారి కుటుంబ పరిస్థితుల దృశ్యమాలికను వీక్షించిన ముఖ్యమంత్రి చలించి పోయారు. వారు ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.

## వారం - వర్జ్యం

17-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
త్రయోదశి రా.2.32
విశాఖ సా.5.10, మూలా కార్తె
వర్జ్యం : రా.9.39-11.27
దు.ఉ.11.42-12.27,
శుభసమయం: 6.30-7.30
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం:** చిన్ననాటి మిత్రుల నుండి ముఖ్య సమాచారం అందుకుంటారు. నూతన వస్తువులు కొనుగోలు. మిత్రుల కలయిక.

**వృషభం:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. నూతన పెట్టుబడులకు అనుకూలం.శుభకార్యాలు.

**మిథునం:** కుటుంబ సభ్యులతో స్వల్ప విభేదాలు తలెత్తుతాయి. ఇంటా బయటా మీదే పై చేయిగా ఉంటుంది.

**కర్కాటకం :** సంఘసేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతారు.క్రయ విక్రయాలలో లాభాలు.

**సింహం:** కొత్త వ్యాపార, విద్యా సంబంధితమైన విషయములకు, గృహ నిర్మాణాలకు అనుకూలం. మిత్రుల కలయిక.

**కన్య :** సన్నిహితుల సహకారము పూర్తిగా లభించుట వలన కొన్ని కార్యక్రమములలో విజయాలను చవిచూస్తారు.

**తుల :** ఆర్థిక పరిస్థితులు మెరుగుపడుట వలన మానసిక ఉల్లాసమును కలిగి యుంటారు. వస్త్రా లాభాలు.

**వృశ్చికం:** అధికారుల అండదండలు లభించుటవలన వృత్తి యందు రాణించ గలుగుతారు. ప్రయాణాలు లాభిస్తాయి.

**ధనుస్సు:** సంతాన, ఆధ్యాత్మిక విషయములు సంతృప్తిని ఇస్తాయి. భార్యవైపు బంధువులకు సాయం చేస్తారు.

**మకరం:** అధికారులతో సహోద్యోగులతో స్నేహ భావముతో మెలగండి. విందు, వినోదాలలో పాల్గొంటారు.

**కుంభం:** వ్యాపారములో, వృత్తిలో మీరు చూపించే నైపుణ్యమునకు గాను, మంచి అభివృద్ధిని సాధిస్తారు.మిత్రుల కలయిక.

**మీనం :** విదేశీయానములకు, ఉద్యోగ ప్రయత్నములకు మీరు చేసే కృషి సానుకూల పడుతుంది. కాంట్రాక్టులు లాభిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చోరీ కంటే పెద్దది

>> ఇలో భాగంగా హైకోర్టు కీలక వ్యాఖ్యలు, సూచనలు చేసింది. విరాళాల లెక్కింపులో అవకతకవలు అత్యంత తీవ్రమైనవిగా పేర్కొంది. ఇది కోట్ల మంది భక్తుల విశ్వాసానికి ప్రతీకగా అభిప్రాయపడింది. పరకామణిలో జరిగిన నేరం దొంగతనం కంటే మించిందనే భావనను వ్యక్తం చేసింది. భక్తుల నమ్మకాన్ని దెబ్బతీసే ఇలాంటి ఘటనలను ఎంత మాత్రం ఉపేక్షించలేమని స్పష్టం చేసింది. హైకోర్టులో ఈ కేసు విచారణలో భాగంగా ఇరుపక్షాల న్యాయవాదుల మధ్య వాదోపవాదనలు జరిగాయి. సందర్భంగా హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. కానుకల రూపేణా వచ్చిన సొమ్ము చోరీకి గురైతే కోట్లాదిమంది భక్తుల మనోభావాలు దెబ్బతింటాయని తెలిపింది. పరకామణిలో కానుకల లెక్కింపు ప్రక్రియను ఆధునీకీకరించాల్సిన అవసరముందని వెల్లడించింది. మనుషుల ప్రమేయాన్ని తగ్గించి, యంత్రాలు, ఎఐ టెక్నాలజీని వినియోగించాలని తిరుమల తిరుపతి దేవస్థానానికి సూచించింది. తిరుమల తిరుపతి దేవస్థానంలో ఇలాంటి చోరీ ఘటనలు తరచూ జరుగుతున్నా కానుకలు లెక్కించేందుకు పాత విధానాన్ని అనుసరించడం సరికాదని ధర్మాసనం స్పష్టం చేసింది.

విరాళాల లెక్కింపు, భద్రత, పర్యవేక్షణ వంటి అంశాల్లో ఎఐ ఆధారిత వ్యవస్థలను అమలు చేస్తే మానవతప్పిదాలు, అక్రమాలకు తావు ఉండదని న్యాయస్థానం సూచించింది. భక్తుల సమక్షంలో లెక్కింపు జరిగితే పారదర్శకత పెరుగుతుందని నమ్మకం మరింత బలపడుతుందని అభిప్రాయపడింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు విజిలెన్స్ వ్యవస్థను పూర్తిగా ఆధునికీకరించాలని సూచించంది. కానుకలు లెక్కింపునకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించడానికి వీల్లేదని స్పష్టం చేసింది. ఈ విషయంలో తగిన సూచనలు, సలహాలతో తమ ముందుకు రావాలంటూ కేసు విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

ఏప్రిల్ 2023లో టిటిడికి చెందిన ఒక మఠం ఉద్యోగి సి.వి. రవికుమార్ పరకామణి హాల్‌లోసుమారు 900 అమెరికన్‌డాలర్లను దొంగిలిస్తూ విజిలెన్స్ అధికారులకు పట్టుబడ్డారు. ఈ దొంగతనం కేసులో విచారణ జరపకుండానే, నిందితుడు రవికుమార్ తిరుపతి చెన్నైలోని తనకున్న 7 ఆస్తులను టిటిడికి విరాళంగా ఇచ్చేలా సెప్టెంబర్ 2023లో లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదిర్చారు. ఈ రాజీ వెనుక ఉన్న అక్రమాలపై ఏపీ హైకోర్టు ఆదేశాల మేరకు సీఐడీ, ఏసీబీ దర్యాప్తు చేపట్టాయి. రెండు సంస్థలకు కేసు నమోదు చేసి, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేయాలని హైకోర్టు ఆదేశించింది. ఈ కేసులో ప్రధాన ఫిర్యాదుదారుడైన మాజీ ఏవీఎస్ఓ వై.సతీష్ కుమార్ గత నెల 13వ తేదీన అనంతపురం జిల్లాలో రైల్వే ట్రాక్‌పై మరణించి కనిపించారు. ఇది ఆత్మహత్యగా భావించినప్పటికీ, దీనిపై హైకోర్టు సమగ్ర విచారణకు ఆదేశించింది. పోస్టుమార్టం నివేదికను సమర్పించాలని కోరింది.

# తిరుపతిలో ఇంటిగ్రేటెడ్ టౌన్‌షిప్

>> సమావేశం జరిగింది. టిటిడి ఇఒ అనిల్‌కుమార్‌సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ల వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు జి.భానుప్రకాశ్‌రెడ్డి, సి.దివాకర్‌రెడ్డి, పనబాకలక్ష్మి, వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి, జ్యోతులనెహ్రూ, శాంతారాం, నరేశ్, ఎంఎస్‌రాజు, నర్సిరెడ్డి, జంగా కృష్ణ మూర్తి, జానకీదేవి తదితరులు పాల్గొన్నారు. దాదాపు 60అంశాలపై చర్చించి ఆమోదించిన వివరాలను ఛైర్మన్ బిఆర్‌నాయుడు మీడియా ప్రతినిధులకు వెల్లడించారు. తిరుమలకు వస్తున్న భక్తులకు వసతిసదుపాయం మెరుగుపరిచేందుకు తిరుపతిలో అన్ని హంగులతో మెరుగైన వసతి అనువుగా ఏర్పాటుకు ఆమోదించారు. అవసరమైన టౌన్‌ప్లానింగ్, ఆర్కిటెక్ నియామకానికి ఆమోదం తెలిపారు. ముంబై బాంద్రాలో 14.40కోట్ల రూపాయలతో శ్రీవారి ఆలయ నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరుచేశారు. టిటిడి ఆలయాల్లో ధ్వజస్తంభాలు, రథాల తయారీకి అవసరమైన కలపకోసం చిత్తూరుజిల్లా పలమనేరులో వంద ఎకరాల్లో దివ్య వృక్షాలను పెంచే ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. తిరుమల ఆలయ పోటులో నిబంధనల మేరకు కొత్తగా 18మంది పర్యవేక్షకులు(సూపర్‌వైజర్)పాచక పోస్టుల భర్తీకి ప్రభుత్వానికి నివేదించాలని నిర్ణయించారు. కలియుగవైకుంఠం తిరుమలలో రహదారులు, ముఖ్యకూడళ్ల పేర్లను వైష్ణవ పురాణాలు, ఆళ్వార్లు, అన్నమాచార్య సంకీర్తనల్లోని శ్రీవారి నామాలు వంటి పేర్లతో మార్చేందుకు కమిటీ ఏర్పాటు చేశారు. ఈ కమిటీలో జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం దూర విద్యకేంద్రం డైరెక్టర్ డాక్టర్ చక్రవర్తి రంగనాధన్, అన్నమాచార్యప్రాజెక్టు ప్రత్యేక అధికారి డాక్టర్ మేడసాని మోహన్, పురాణ ఇతిహాస ప్రాజెక్ట్ ప్రత్యేక అధికారి డాక్టర్ డి.ప్రభాకర్ కృష్ణమూర్తి ఉన్నారు. తిరుమల శ్రీవారి ఆలయంలో ఒక ప్రధాన సన్నిధి యాదవతోబాటు అదనంగా మరోసన్నిధి యాదవ పోస్టు ఏర్పాటుచేసి భర్తీకి ఆమోదం తెలిపారు. తెలంగాణ జగిత్యాల జిల్లా కొండగట్టులోని వీరాంజనేయస్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం వసతి సముదాయం నిర్మాణానికి నిర్ణయం తీసుకున్నారు. టిటిడి అనుబంధ ఆలయాల్లో పనిచేస్తున్న 62మంది అర్చక, పరిచారక,పోటు



మంగళవారం తిరుమలలో టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు అధ్యక్షత జరిగిన సమావేశం

వర్కర్లు, ప్రసాదం పంపిణీ చేసేవాళ్లకు వేతనాలు పెంచాలని ధర్మకర్తలమండలి నిర్ణయించింది. అర్చకులకు ప్రస్తుతం 25వేల రూపాయలు వేతనం ఇస్తుండగా 45వేల రూపాయలకు పెంచారు. పరిచారకులకు 23,140 రూపాయల నుండి 30వేల రూపాయలు చేశారు. పోటు కార్మికులకు 24,279 రూపాయల నుండి 30వేల రూపాయలు పెంచారు. ఆలయంలోపల ప్రసాదం పంపిణీ చేసే వారికి 23,640 రూపాయల నుండి 30వేల రూపాయలకు పెంచారు. తిరుపతిలో శ్రీపద్మావతి చిన్నపిల్లల హృదయాలయంలో అత్యాధునిక సౌకర్యాలు కల్పించేందుకు అదనంగా 48కోట్ల రూపాయలు మంజూరు చేయడానికి ఆమోదం తెలిపారు. దాతల కాటేజీల నిర్వహణ, నిర్మాణాలపై నూతన సమగ్ర విధానం తీసుకురావాలని నిర్ణయించారు. టిటిడి ఇంజనీరింగ్ విభాగంలో నాలుగు కేటగిరిలలో ఖాళీగా ఉన్న 60 పోస్టులకు ఇప్పటికే ఇచ్చిన నోటిఫికేషన్ ఆధారంగా త్వరలో భర్తీచేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. టిటిడి జూనియర్ కళాశాలల్లోనూ డేస్కాలర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలుచేయాలని నిర్ణయించారు.



మంగళవారం డి.సిఎం పవన్ కల్యాణ్‌తో భేటీ అయిన యుఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ తదితరులు

## డి.సిఎం పవన్‌తో యుఎస్ కాన్సుల్ జనరల్ భేటీ

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను యు.ఎస్. కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో పలు అంశాలు చర్చకు వచ్చాయి. భేటీలో పవన్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధికి పెట్టుబడులు అత్యంత అవసరమన్నారు.ఇందు కోసం ముందుకు వచ్చేవారికి సిఎం చంద్రబాబు నేతృత్వంలోని తమ ప్రభుత్వం భారీగా ప్రోత్సాహకాలు, రాయితీలు అందిస్తుందన్నారు. సాంకేతిక రంగంలో తమ రాష్ట్రం మంచి అభ్యున్నతిని సాధిస్తుందన్నారు.యుఎస్ కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ మాట్లాడుతూ ఆయా రంగాల్లో ఎపి అభివృద్ధికి అన్ని విధాలుగా సహకారం అందిస్తామన్నారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధికి సహకరిస్తామన్నారు.ఈ సమావేశంలో యుఎస్ ఎంబసీకి చెందిన మెరెడిత్ మెట్జలర్, యు.ఎస్ పబ్లిక్ డిప్లమసీ ఆఫీసర్ అబ్దుల్ రెహ్మాన్ హబీబ్, పొలిటికల్ స్పెషలిస్ట్ శ్రీమాలి కారి, ఎకనమిక్ స్పెషలిస్ట్ శిబా త్రిపాఠి తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభం కోసం పవిత్ర వృక్షాల వనం

## దేశంలోనే తొలిసారిగా వంద ఎకరాల్లో టిటిడి నూతన ప్రాజెక్టు

**తిరుమల, డిసెంబరు 16, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచంలోనే అతిపెద్ద హిందూ ధార్మికసంస్థ తిరుమల తిరుపతి దేవస్థానం దేశంలోనే తొలిసారిగా వంద ఎకరాల్లో దివ్యవృక్షాల ప్రాజెక్టు నెలకొల్పేం దుకు కార్యాచరణ రూపొందించింది. దివ్యవృక్షాలతో ఆలయాల్లో ధ్వజస్తంభాలు తయారీ, రథాల తయారీకి వినియోగించే కలప లభిస్తుంది. ఈ దివ్యవృక్షాల వనం విషయంలో టిటిడి బోర్డు కూడా సానుకూలంగా నిర్ణయించింది. చిత్తూరుజిల్లా పలమనేరు వద్ద వంద ఎకరాల్లో ఈ పవిత్ర వృక్షాలను టిటిడి స్వయంగా అభివృద్ధి చేసి, ఆధ్యాత్మికతతోపాటు పర్యావరణ పరిరక్షణ చేయాలని భావించింది. టిటిడి ఆలయాలకు అవసరమైన కలపను అందిస్తూ, భవిష్యత్ తరాలకు సంప్రదాయాలను, ప్రకృతిని అందించాలని ఈ వినూత్న కార్యక్రమం చేపడుతోంది. టిటిడి ఛైర్మన్ బిఆర్‌నాయుడు స్వయంగా ఈ ప్రాజెక్టు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు.మంగళవారం జరిగిన బోర్డు సమావేశంలో ఆమోదించారు. ప్రాచీన ఆగమశాస్త్రాలకు అనుగుణమైన హిందూ దేవాలయాల్లో అత్యంత ప్రాముఖ్యమైన ధ్వజస్తంభాల నిర్మాణానికి అవసరమైన దివ్యవృక్షాలను టిటిడి స్వయంగా పెంచాలని నిర్ణయం. ఆగమ సాంప్రదాయాల ప్రకారం ధ్వజస్తంభాల తయారీలో సాధారణంగా టేకు,ఏగిశా,టెర్మినేలియా, షోరియా జాతికి చెందిన వృక్షాలను వినియోగిస్తారు. ఇవి బలంగా, దీర్ఘకాలికంగా నిటారుగాపెరిగే స్వభావం కలిగిఉంటాయి. అందువల్ల ధ్వజస్తంభాలకు అనుకూలంగా ఉంటాయి. ఆ వృక్షాన్ని పూజించి, ఆపై ధ్వజస్తంభంగా రూపకల్పన చేస్తారు. అనంతరం దానిని కవచంతో కప్పి, పవిత్రమైన ఆలయాల్లో స్వర్ణకవచంతో అలంకరిస్తారు. దేశవ్యాప్తంగా 60కిపైగా ఆలయాలను టిటిడి నిర్వహిస్తోంది. భవిష్యత్తులో వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలని దృష్టిలో ఉంచుకుని ఈ దివ్యవృక్షాల ప్రాజెక్టును దూరదృష్టితో టిటిడి నిర్మించనున్న ఆలయాలకు ధ్వజస్తంభాల కోసం పవిత్రమైన కలపను ముందుగానే సిద్ధం చేయడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశ్యం. దివ్యవృక్షాలను పెంచే దేశంలోనే టిటిడి చరిత్రలో నిలిచిపోనుంది.

# ప్రజలపై వైద్యఖర్చుల భారం తగ్గిస్తాం

## డిజిటల్ హెల్త్ కార్డులు సంజీవని ద్వారా రూపొందిస్తున్నాం: సిఎం చంద్రబాబు

**విజయవాడ డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజారోగ్య పరిరక్షణకు మెరుగైన విధానాలను అవలంబిస్తూ ప్రజలకు సేవలు అందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ మేరకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోవడంతోపాటు... నిపుణుల సలహాలను తీసుకోవాలని సిఎం సూచించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సమీక్షించారు. ఈ మేరకు గేట్స్ ఫౌండేషన్‌తో కలిసి వైద్యారోగ్య రంగంలో ప్రభుత్వం అమలు చేస్తోన్న సంజీవని సహా వివిధ ప్రాజెక్టులపై సిఎం చంద్రబాబు చర్చించారు. ఏపీలో మెరుగైన ప్రజారోగ్య నిర్వహణకు గేట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వైద్యారోగ్య రంగంలోని నిపుణులతో కూడిన 10 మంది సభ్యుల బృందాన్ని ఏర్పాటు చేశారు. యూఎన్‌ఎయిడ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పీటర్ పాయిట్, ప్రపంచ ఆరోగ్య సంస్థ సీనియర్ శాస్త్రవేత్త సౌమ్య స్వామినాథన్, ఎఐజీ ఛైర్మన్ డి.నాగేశ్వర్ రెడ్డి, సింగపూర్ నేషనల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఇక్ ఇంగ్ టియో, రిటైర్డ్ ఐఏఎస్ ఆర్తి అహుజా, సైటెస్ ఛైర్ పర్సన్ రిజ్వాన్ కొయిటా, కోస్లా ల్యాబ్స్ వ్యవస్థాపకుడు శ్రీకాంత్ నాదముని, గేట్స్ ఫౌండేషన్ జినోమిక్స్ అండ్ ఎపిడామిలజీ డైరెక్టర్ డాక్టర్ గగన్ దీప్ కాంగ్, పబ్లిక్ హెల్త్ నిపుణురాలు మార్గరెట్ ఎలిజిబెత్, ఢిల్లీ ఎయిమ్స్ ఎండోక్రినాలజీ విభాగాధిపతి డాక్టర్ నిఖిల్ టాండన్ అత్యుతన్నతస్థాయి నిపుణుల సలహా బృందంలో ఉన్నారు. అత్యున్నత స్థాయి నిపుణుల సలహా బృందం సభ్యులు వర్చువల్‌గా ఈ సమీక్షకు హజరయ్యారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.."వైద్యారోగ్య రంగంలో వివిధ ప్రమాణాలను అందుకునేలా డబ్ల్యూహెచ్‌ఓ లాంటి సంస్థలు నిర్దేశించిన అంశాలను అమలు చేస్తున్నాం. ప్రజల డిజిటల్ హెల్త్ రికార్డులను సంజీవని ప్రాజెక్టు ద్వారా రూపొందిస్తున్నాం. గేట్స్ ఫౌండేషన్ సహకారంతో కుప్పం, చిత్తూరు జిల్లాల్లో డిజిటల్ నెర్వ్ సెంటర్ ద్వారా ఈ వివరాలను సేకరించి ఇంటిగ్రేట్ చేశాం. రియల్ టైమ్ లోనే వారి వివరాలు తెలుసుకునేలా సంజీవని ప్రాజెక్టు పని చేస్తుంది. వివిధ అంశాల్లో ప్రజలకు సంబంధించిన ఆరోగ్య సమాచారం అందుబాటులో ఉంటుంది.త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ప్రాజెక్టును అమలు చేస్తాం"అని చెప్పారు.

**ప్రభుత్వంతో కలిసి గేట్స్ ఫౌండేషన్ ముందుకు..**

రాష్ట్రంలో గ్లోబల్ స్థాయి ప్రమాణాలతో వైద్యారోగ్య నిపుణులు ఉండేలా రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి గేట్స్ ఫౌండేషన్ పనిచేస్తోందని .. ఆ సంస్థ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్ అన్నారు. ప్రజారోగ్య పర్యవేక్షణ కోసం ఓ హెల్త్ సెక్రటేరియట్ ఏర్పాటు చేసుకుని పర్యవేక్షించేలా కార్యాచరణ రూపొందిస్తామని ఆమె స్పష్టం చేశారు. వైద్యారోగ్య రంగాన్ని విప్లవాత్మకంగా మార్చేందుకు అవసరమైన సూచనల్ని నిపుణుల బృందం చేసిందని ..వారి సిఫార్సులు హెల్తీ వెల్తీ హ్యాపీ ఆంధ్రప్రదేశ్ సాధన కోసం ఉపకరిస్తాయని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. నిపుణుల సలహాలను మరింత లోతుగా చర్చించి వాటిని ఏపీలో అమలు చేస్తామని సత్యకుమార్ అన్నారు. సీఎం చంద్రబాబు తరచూ ప్రజారోగ్యం రంగాన్ని ఎలా పటిష్ట పరచాలన్న అంశాలపైనే ఆలోచన చేస్తారని మంత్రి వివరించారు. ఇకపై ఏడాదిలో రెండుసార్లు నిపుణుల బృందంతో భేటీ అవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. నిపుణులు ఇచ్చిన సలహాలను.. సూచనలను క్రోడీకరించి యాక్షన్ ప్లాన్ తయారు చేసే బాధ్యతను గేట్స్ ఫౌండేషన్ కంట్రీ డైరెక్టర్ అర్చనా వ్యాస్‌కు సిఎం అప్పగించారు.

## పిజి మెడికల్‌లో అదనంగా 36 సీట్లు మంజూరు!

**విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవతో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పిజి వైద్య విద్యలో అదనంగా 36 సీట్లను జాతీయ వైద్య కమిషన్ మంజూరు చేసింది. తొలివిడతలో ఇంతకుముందే 60 సీట్లను ఎన్ఎంసి మంజూరు చేసింది. మరికొన్ని సీట్ల మంజూరు కోసం కూటమి ప్రభుత్వం అవసరమైన నియామకాలు చేపట్టడమే కాకుండా మౌలిక సదుపాయాలను సదరు కళాశాలల్లో కల్పించింది. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అధికారుల సూచనల మేరకు ఏలూరు, రాజమహేంద్రవరం, నంద్యాల, విజయనగరం, మచిలీపట్నం కళాశాలల ప్రిన్సిపాళ్లు ఎన్ఎంసీకి దరఖాస్తు చేశారు. ఇదే సమయంలో మంత్రి సత్యకుమార్ తనకు ఉన్న విస్తృత పరిచయాల మేరకు అదనపు సీట్ల మంజూరుపై చేసిన విజ్ఞప్తి మేరకు కేంద్ర ప్రభుత్వం స్పందించింది. ఈ మేరకు ఏలూరు వైద్య కళాశాలకు12, రాజమహేంద్రవరం 4, మచిలీపట్నం 8, నంద్యాల 4, విజయనగరం కళాశాలకు 8 చొప్పున సీట్లను పీజీ వైద్యవిద్యలో ఎన్ఎంసీ కేటాయించినట్లు మంగళవారం డిఎంఇ డాక్టర్ రఘునందన్ ఓ ప్రకటనలో తెలిపారు.

## పిపిపి విధానంలోనే వైద్యకళాశాలు: మంత్రి సత్య కుమార్

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** ఎవ్వరు ఎన్ని అపవాదులు వేసినా,అడ్డంకుల పెట్టాలనుకున్న ఏపీలో పీపీ విధానంలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేస్తామని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు,రాష్ట్ర ఆరోగ్య వ్యవస్థలో మార్పు తీసుకురావడం జరుగుతుందని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. 10 వ్యాధులను మ్యాపింగ్ చేసి ఎక్స్‌పర్ట్స్ ఆలోచనలకు అనుగుణంగా ట్రీట్‌మెంట్ చేయటం జరుగుతుందని వెల్లడించారు. జాతీయ, అంతర్జాతీయ ఎక్స్‌పర్ట్స్‌తో ఉండే శాస్త్రవేత్తలు ఈ గ్రూప్‌లో ఉన్నారని తెలిపారు. దేశ విదేశాలలో ఉన్న ఈ సైంటిస్ట్‌లు వర్చువల్ విధానంలో మొటి సమావేశానికి హాజరయ్యారన్నారు. వ్యక్తిగత చికిత్స అందించేందుకు ప్రతిష్టాత్మకంగా ఈ ఎక్స్‌పర్ట్స్ గ్రూప్ పనిచేస్తుందని అన్నారు. ఆరోగ్య వ్యవస్థను పటిష్టత చేసే యోచనలో ముందుకు వెళ్తున్నామని వెల్లడించారు. రాబోయే రోజుల్లో ఫీల్డ్ విజిట్ చేయటం జరుగుతుందని మంత్రి తెలిపారు.

# ఎపిలో ఆరు జోన్లు, రెండు మల్టీ జోన్లు

## 26 జిల్లాల ఆధారంగా గెజిట్ నోటిఫికేషన్

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్త ప్రతినిధి:**పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్ 1975 ప్రకారం ఉన్న జోనల్ నిబంధనలు కేంద్రం సవరించింది. ప్రత్యక్ష నియామకాల్లో స్థానికత కేడర్,జోనల్,మల్టీ జోనల్‌పై స్పష్టతనిస్తూ గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చింది. 26 జిల్లాల ప్రకారం ఆరు జోన్లుగా ప్రకటించింది. వాటిని రెండు మల్టీ జోన్లుగా విభజించింది. ఏడేళ్ళు ఒకే చోట చదివిన ప్రాంతాన్ని స్థానికంగా పరిగణనలోకి తీసుకోనున్నట్లు పేర్కొంది. జోన్-1లో శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం, మన్యం,విశాఖపట్నం,అనకాపల్లి జిల్లాలు ఉంటాయి.జోన్-2లోన అల్లూరిసీతా రామరాజు,తూర్పుగోదావరి,కాకినాడ,డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు ఉంటాయి, జోన్-3లోపశ్చిమ గోదావరి,ఏలూరు,ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు ఉంటాయి,జోన్-4లో గుంటూరు, పల్నాడు, బాపట్ల, ప్రకాశం,శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలు ఉన్నాయి.. జోన్-6లో నంద్యాల, అనంతపురం, కర్నూలు, శ్రీసత్యసాయి జిల్లాలు ఉంటాయి. రెండు మల్టీ జోన్లు ఉంటాయి.

# వైజాగ్, కాకినాడతో అన్ని పోర్టులలో లాండింగ్ చట్టం అమలు

### కేంద్రమంత్రి సర్బానంద సోనోవాల్



**రాజంపేట, డిసెంబరు 16 ప్రభాత వార్త:** రాష్ట్రంలోని వైజాగ్, కాకినాడ సహా అన్ని పోర్టులలో ఎగుమతులకు సంబంధించి బిల్లుల లాడింగ్ చట్టం అమలు జరుగుతుందని ఓడరేవులు, షిప్పింగ్ జలమార్గాల మంత్రి సర్బానంద సోనోవాల్ వెల్లడించారు. మంగళవారం రాజ్యసభలో జరిగిన చర్చలో కేంద్ర అంశాలను వైసీపీ రాజ్యసభ సభ్యులు ఎంపి మేడా రఘునాథ్ రెడ్డి ప్రస్తావించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పెద్ద, చిన్న ఓడరేవులలో బిల్స్ ఆఫ్ లాడింగ్ చట్టం, 2025లోని నిబంధనలు అమలుచేయబడతాయా, పోర్ట్ అధికారులు ఎగుమతిదారులకు శిక్షణ సామర్థ్య నిర్మాణ మాడ్యూల్స్ ప్రణాళిక చేయబడ్డాయా అని ప్రశ్నించారు. విశాఖపట్నం, కాకినాడ ఓడరేవులలో వాణిజ్య లాజిస్టిక్స్‌పై అంచనా వేసిన ప్రభావాలని తెలపాలని కోరారు. ఈ ప్రశ్నకు సమాధానంగా సర్బానంద సోనోవాల్ అన్ని ఓడరేవులకు వర్తించే బిల్స్ ఆఫ్ లాడింగ్ చట్టం 10.09.2025 నుండి అమల్లోకి వచ్చిందని తెలిపారు. ఈ చట్టం నిబంధనల భాషను సరళీకృతం చేసిందని, స్పష్టతను పెంచి, అవగాహన సౌలభ్యాన్ని ప్రోత్సహించిందని విశాఖపట్నం, కాకినాడతో సహా అన్ని ఓడరేవులలో మెరుగైన లాజిస్టిక్స్ కోసం సున్నితమైన అమలును అనుమతిస్తుందని తెలియజేసారు.

# హాయ్‌ల్యాండ్‌లో మూల్యాంకనం నిజమే!

### గ్రూప్-1 హైకోర్టుకు నివేదించిన జస్టిస్ శంకర్ కమిటీ
### - కేసు విచారణ 29కి వాయిదా

**విజయవాడ, డిసెంబర్ 16:** ఏపీపీఎస్సీ నిర్వహించిన గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబు పత్రాలను మంగళగిరి,సమీపం లోని హాయ్‌ల్యాండ్ రిసార్ట్స్‌లో మూల్యాంకనం చేసినట్లు హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్ నేతృత్వం లోని స్వతం త్ర కమిటీ తేల్చింది. ఓఎంఆర్ షీట్లపై మార్కులు నమోదు చేశారని పేర్కొంది. ఈ మేరకు నివేదికను హైకోర్టుకు సమర్పించింది.ఈ నివేదిక ప్రతులను ఇరుపక్షాల న్యాయవాదులు రిజిస్ట్రీ నుంచి పొందేందుకు వెసులుబాటు ఇచ్చింది. మరో వైపు మూల్యాంకనంలో గతంలో వాదనలు ముగిం పు తీర్పును రిజర్వు చేసిన ధర్మాసనం,విచారణను తిరిగి ప్రారంభించాలంటూ ఉద్యోగాలు పొందిన కొందరు అభ్యర్థులు వేసిన అనుబంధ పిటిషన్‌ను అనుమతించింది. ఈ కేసుకు సంబంధించి కోర్టు వద్ద ఉన్న రికార్డుల ధృవపత్రాలు పొందేందుకు న్యాయవాదులకు వీలు కల్పించింది. హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ బట్టు దేవానంద్,జస్టిస్ హరిహరనాథ శర్మతో కూడిన ధర్మాసనం...తదుపరి విచారణను ఈ నెల 29కి వాయిదా వేసింది. 2018 నాటి నోటిఫికేషన్ ఆధారంగా నిర్వహించిన గ్రూప్-1 ప్రధాన పరీక్ష జవాబుపత్రాల మాన్యువల్ మూల్యాంకనంలో అక్రమాలు జరిగాయన్న కారణంగా పరీక్షను రద్దు చేసి,తాజాగా నిర్వహించాలని హైకోర్టు సింగిల్ జడ్జి 2024 మార్చి 13న తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పును సవాలు చేస్తూ ఏపీపీఎస్సీ ఉద్యోగాలు పొందిన వారు,పొందని వారు ధర్మాసనం ముందు వేర్వేరుగా అప్పీళ్ళు వేశారు. వీటిపై విచారణ జరిపిన ధర్మాసనం...నివేదిక ఇచ్చేందుకు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ కేజీ శంకర్ చైర్మన్‌గా,బార్ కౌన్సిల్ మాజీ చైర్మన్ గంటా రామారావు,ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పూర్వ వీసీ,ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ సభ్యులుగా స్వతంత్ర కమిటీని నియమించింది.

# జగన్‌కు న్యాయస్థానాలంటే గౌరవం లేదు: సీఎం చంద్రబాబు



**విజయవాడ,డిసెంబరు 16,ప్రభాతవార్తప్రతినిధి:** జగన్‌కు న్యాయస్థానాలంటే గౌరవం లేదని, లెక్కలేనట్లు మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు.వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌పై ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడిన సీఎం.. న్యాయస్థానాల పట్ల జగన్ వ్యవహార శైలిని తప్పుపట్టారు. 'జగన్ తన అక్రమాస్తుల కేసుల్లో కోర్టుకు గైర్హాజరవుతాడు. సుప్రీంకోర్టు ఉత్తర్వులను అమలు చేస్తున్నా అభ్యంతరం వ్యక్తం చేస్తాడు. న్యాయస్థానాలంటే జగన్‌కు ఏమాత్రం లెక్కలేదు, అంటూ విమర్శలు గుప్పించారు సీఎం. పరకామణి చోరీ కేసును సాధారణ కేసుగా చూడటాన్ని హైకోర్టు కూడా తప్పు పట్టిందని గుర్తు చేశారు సీఎం. భక్తులు కానుకగా సమర్పించిన సొమ్ము చోరీ కావటం సెంటిమెంట్‌తో ముడిపడిన అంశం అని.. పరకామణి లెక్కింపులో కూడా ఏఐ వాడాలని న్యాయస్థానాలు చెప్పటం శుభ పరిణామం అన్నారు.పీపీపీ వైద్య కళాశాలల విషయంలో వైసీపీ ఎంపీలు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌ను సైతం తప్పుదోవ పట్టించే యత్నం చేశారని సీఎం చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. పీపీపీ విధానంపై తనను తప్పుదోవ పట్టించే యత్నం చేయవద్దని కేంద్ర ఆర్థిక మంత్రి గట్టిగా చెప్పటంతో వారు వెనుదిరిగారన్నారు. పీపీపీ అనేది ప్రపంచ వ్యాప్తంగా అమలవుతున్న సక్సెక్ మోడల్ అని.. అన్ని రంగాల్లోనూ ఇది అమలవుతోందన్నారు సీఎం. దీని కారణంగా సీట్లు పెరగటంతో పాటు పేదలకు కార్పొరేట్ వైద్యం అందుతుందన్నారు. కుటుంబ సభ్యుల మధ్య ఉద్యోగ నియామక పత్రాలు అందచేయటం అభ్యర్థులకు గొప్ప అనుభూతినిస్తుందన్నారు ముఖ్యమంత్రి. నాడు డీఎస్సీ, నేడు యువగళం పేరిట పోలీసు కానిస్టేబుల్ నియామకాలు ఈ తరహా విధానం అందుకే అనుసరిస్తున్నామని సీఎం చంద్రబాబు చెప్పారు,జగన్‌ను ప్రజలు విశ్వసించడం లేదు. అతని నిజస్వరూపం గమనించిన తరువాతే గట్టి బుద్ధి చెప్పారు.

# పరకామణి లెక్కింపుల్లో యంత్రాలు, ఎఐ వినియోగంపై హైకోర్టు కీలక సూచనలు

## - ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు చెక్

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి భక్తులు మొక్కుబడులుగా హుండీకి సమర్పించే కానుకల లెక్కింపు పరకామణిలో పాతపద్ధతులు అనుసరించడం సరికాదని హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. భారీగా చోరీలు జరుగుతున్నప్పటికీ పాత 'పద్ధతులకు మానవప్రమేయాన్ని తగ్గించి, పూర్తిగా స్వస్తిచెప్పి యంత్రాలు, మానవకృత్రిమ మేధ(ఎఐ)వంటినూతన సాంకేతికతను వినియోగించాలని టిటిడికి సూచించింది. తిరుమల పరకామణి భవనంలో చోరీ కేసు మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల చోటుచేసుకున్న అనేక పరిణామాల నేపథ్యంలో చోరీ కేసును తీవ్రంగా పరిగణించి కీలక వ్యాఖ్యలు చేసింది. తిరుమల ఆలయంలో శ్రీవారి హుండీ కానుకల లెక్కించే పరకామణి భవనంలో చోటుచేసుకునే దొంగతనాలను సాధారణ దొంగతనాలుగా పరిగణించలేమని స్పష్టం చేసింది. ఇది కోట్లాదిమంది భక్తుల మనోభావాలకు ముడిపడిన సున్నితమైన విషయంగా అభిప్రాయం వెలువడించింది. పరకామణిలో కానుకల లెక్కింపు ప్రక్రియను వెంటనే ఆధునీకరించాల్సిన అవసరం ఉందని హైకోర్టు పేర్కొంది. మానవ ప్రమేయాన్ని తగ్గించి కృత్రిమ మేధస్సును వినియోగించాలని స్పష్టం చేసింది. కానుకల లెక్కింపుకు సేవాభావంతో పాల్గొనే భక్తులను దుస్తులు లేకుండా తనిఖీ చేయడం సరికాదని సూచించింది, వారిని అవమానించడం మంచిదికాదని పేర్కొంది. అంతేగాక ఎంతో అమూల్యమైన పరకామణి లెక్కింపు ప్రక్రియలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను వినియోగించవద్దని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విషయంగా మరింతగా తగిన సూచనలు, సలహాలతో హైకోర్టు ముందుకు రావాలని నిందితుడు తరపున న్యాయవాదులను, టిటిడి తరపున న్యాయవాదులను ఆదేశించింది. తదుపరి 18వతేదీకి విచారణ వాయిదా వేసింది. ఇప్పటికే తిరుమల పరకామణిలో 920 అమెరికన్ డాలర్లు చోరీకేసు తదనంతరం చోటుచేసుకున్న పరిణామాలు, నిందితుడు నుండి గిఫ్ట్‌డీడ్‌లుగా ఆస్తులు రాయించుకోవడం, లోక్‌అదాలత్‌లో మధ్యవర్తిత్వంతో రాజీచేయడం వంటివి హైకోర్టు దృష్టిలో ఉన్నాయి. ఇప్పుడు ఈ కేసును తీవ్రమైన నేరంగా పరిగణించడంతో ఎలాంటి చర్యలు ఉంటాయనేది ఆందోళనకలిగించే అంశం.

# టిడిపి అధిష్ఠానం మరో కీలక నిర్ణయం జిల్లాల పార్టీ అధ్యక్షులు ఖరారు

**విజయవాడ,డిసెంబరు 16,ప్రభా తవార్తప్రతినిధి:** తెలుగుదేశం పార్టీ అధిష్టానం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు అధ్యక్షులను దాదాపుగా ఖరారు చేసినట్లు సమాచారం. ఈ మేరకు నియోజకవర్గ ఎమ్మెల్యేలతోపాటు జిల్లా పార్టీ నేతలకు అధిష్టానం సమాచారం ఇచ్చినట్లు ఒక ప్రచారం జరుగుతుంది.టీడీపీ జిల్లా అధ్యక్షులు జాబితాను గమనిసే _ తిరుపతి జిల్లా: పనబాక లక్ష్మి చిత్తూరు జిల్లా: షణ్ముగం అన్నమయ్య జిల్లా: సుగవాసి ప్రసాద్ ప్రకాశం జిల్లా: ఉగ్ర నరసింహారెడ్డి అనంతపురం జిల్లా: కాలవ శ్రీనివాసులు శీసత్యసాయి జిల్లా: ఎంఎస్ రాజు నంద్యాల జిల్లా: ధర్మవరపు సుబ్బారెడి విజయనగరం జిల్లా: కిమిడి నాగార్జున ఏలూరు జిల్లా: బడేటి చంటి కాకినాడ జిల్లా: జోత్యుల నవీన్ బాపట్ల జిల్లా: సలగల రాజశేఖర్ పల్నాడు జిల్లా: కొమ్మాలపాటి శ్రీధర్ గుంటూరు జిల్లా: పిల్లి మాణిక్యాలరావు ఎన్టీఆర్ జిల్లా: గద్దె అనురాధ కృష్ణా జిల్లా: వీరంకి గురుమూర్తి పశ్చిమ గోదావరి జిల్లా: రామరా తూర్పుగోదావరి జిల్లా: వెంకటరమణచౌదరి 'సీమ జిల్లా: గుత్తుల సాయి విశాఖ జిల్లా: చోడే పట్టాభిరావ్ అనకాపల్లి జిల్లా: బత్తుల తాతబ్బాయ్ కర్నూలు జిల్లా: వహీద్ నెల్లూరు జిల్లా: బీదా రవిచంద్ర కడప జిల్లా: భూపేశ్ రెడ్డిలను నియమించినట్లు సమాచారం.

# పోక్సోకేసులో ఆటోడ్రైవర్ అరెస్ట్

**తిరుపతి,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో ఓ విద్యార్థినికి మాయమాటలు చెప్పించి రూమ్‌కు తీసుకెళ్ళి అత్యాచారం చేసిన ఫోక్సో కేసులో ఆటోడ్రైవర్ సాయికుమార్‌ను అలిపిరి పోలీసులు అరెస్ట్ చేశారు. గతనెలలో హాస్టల్ మారే సమయంలో పాలిటెక్నిక్ విద్యార్థినితో పరిచయం కావడం, సహాయం పేరుతో అత్యాచారానికి పాల్పడటం అలిపిరి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో నిందితుడు ఆటోడ్రైవర్ సత్యసాయిజిల్లా పుట్టపర్తికి చెందిన సాయికుమార్‌ను అలిపిరి సిఐ రామకిశోర్ మంగళవారం అరెస్ట్ చేశారు. కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

# అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా పేద విద్యార్థులకు సివిల్స్ ఉచిత శిక్షణ

### - మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి




**విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** ఐ.ఏ.ఎస్ కావాలన్న పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకే అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్ ఉచిత శిక్షణనిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. మంగళవారం నాడు విజయవాడ అంబేద్కర్ స్టడీ సర్కిల్లో ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు సివిల్స్ ఉచిత శిక్షణను మంత్రి డా. స్వామి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గత వైసీపీ ప్రభుత్వం అంబేద్కర్ స్టడీ సర్కిళ్లను నిర్వీర్యం చేసింది. ఐ.ఏ.ఎస్ కావాలన్న పేద విద్యార్థుల కలను సాకారం చేసేందుకే అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా సివిల్స్ ఉచిత శిక్షణనిస్తున్నాం. రాష్ట్రంలో విజయవాడ, విశాఖ, తిరుపతి అంబేద్కర్ స్టడీ సర్కిళ్లలో 340 మందికి సివిల్స్ ఉచిత శిక్షణనిస్తున్నాం. శిక్షణ కాలంలో అభ్యర్థులకు స్టడీ మెటీరియల్స్‌తో పాటు భోజనం, వసతి ఉచితంగా కల్పిస్తున్నాం. ప్రతిభకు పేదరికం అడ్డు కాకూడదని పేద విద్యార్థుకు కూటమి ప్రభుత్వం అన్ని విధాల చేయూతనిస్తోంది. సివిల్స్ కోచింగ్ అభ్యర్థులు కష్టపడి చదివి అనుకున్న లక్ష్యాన్ని సాధించాలి. పేద పిల్లలు సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు సంకల్పం. డా.బీఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిళ్ల ద్వారా పేద విద్యార్థుల్ని పెద్ద మెత్తంలో ఐఏఎస్ చేయాలన్న

సంకల్పంతో ముందుకెళ్తున్నాం. విశాఖ కేంద్రంగా రాష్ట్రంలోని అభ్యర్థులందరికీ సివిల్స్ ఉచిత శిక్షణిచ్చేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ స్టడీ సర్కిల్ డైరెక్టర్ ఐ.ఏ.యస్ వి. ప్రసన్న వెంకటేష్, సోషల్ వెల్ఫేర్ డైరెక్టర్ ఐ.ఏ.యస్ బి. లావణ్యవేణి, ఐ.ఏ.యస్ సదా భార్గవి తదితరులు పాల్గొన్నారు.

# 22న విజయవాడలో క్రిస్మస్ హై టీ ముఖ్య అతిథిగా సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడలో ఈనెల 22వ తేదీన క్రిస్మస్ హై టీ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ వెల్లడించారు. మంగళవారం తాడేపల్లిలోని న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి క్యాంపు కార్యాలయంలో మైనారిటీ సంక్షేమ శాఖ ఉన్నతాధికారులతో హైటీ ఏర్పాట్లపై మంత్రి ఫరూక్ సమీక్షి ంచారు. క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తు వేడుకల్లో భాగంగా హైటీ కార్యక్రమాన్ని విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యఅతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతారని, పొరపాట్లు లేకుండా ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జాగ్రత్తగా ఏర్పాటు చేయాలని అధికారులు, సిబ్బందిని మంత్రి ఫరూక్ ఆదేశించారు. ఈ సమావేశంలో క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఎండి ఏ. శేఖర్, మైనార్టీ కార్పొరేషన్ ఎండి యాకుబ్ భాష,వక్ఫ్ బోర్డు సీఈవో మహమ్మద్ అలీ, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ గౌస్ పీర్, మైనారిటీ కమిషన్ కార్యదర్శి నిజాముద్దీన్, సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్ల టెండర్లలో ఇకపై సింగిల్ బిడ్‌కు ఆమోదం - ప్రభుత్వం తాజా నిర్ణయం

**విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా యుద్ధ ప్రాతిపదికన రహదారుల మరమ్మతుల పనులు చేపడుతున్నామని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వంలో త్వరితగతిన రోడ్ల అభివృద్ధి పనులు పూర్తి చేసి, వెహికల్ మూమెంట్ తీసుకురావడమే లక్ష్యంగా ఆర్ అండ్ బీ శాఖ ఒక కీలక నిర్ణయం తీసుకుంది. ఆర్ అండ్ బి శాఖలో రహదారుల అభివృద్ధికి సంబంధించిన కాంట్రాక్ట్ పనులకు టెండర్లు పిలిచే క్రమంలో.. సాధారణంగా టెండర్లకు ఒకే బిడ్ వచ్చే సందర్భంలో.. తిరిగి టెండర్లు రీకాల్ చేయడం ఆనవాయితీ.. అయితే దీని కారణంగా తిరిగి మళ్లీ, మళ్లీ నూతనంగా టెండర్లు పిలవడం, బిడ్‌లు సమర్పించడం.. వాటిని ఫైనల్ చేసి, ఒప్పందాలు పూర్తిచేసి పనులు చేపట్టడానికి దాదాపు 45 రోజులు పైగా సమయం పడుతోంది. దీంతో పనులు సకాలంలో ప్రారంభం కాకపోవడంతో, అధ్వాన్నంగా మారిన రోడ్లతో ప్రజలు మరింత ఎక్కువకాలం ఇబ్బందులు పడే దారుణ పరిస్థితి నెలకొంటుంది. ఈ జాప్యాన్ని నివారించి, ప్రజా సౌకర్యార్థం, త్వరితగతిన రహదారుల మరమ్మతులు - అభివృద్ధి పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా.. ఆర్ అండ్ బీ శాఖలో తొలిసారి టెండర్లు పిలిచినప్పుడు, కేవలం ఒక్క బిడ్ మాత్రమే వచ్చినప్పటికీ.. రీ కాల్‌కు ఆస్కారం లేకుండా.. దానిని పరిగణలోకి తీసుకుని, టెండర్ ఫైనల్ చేసి, పనులు ప్రారంభించేందుకు వెసులుబాటు కల్పిస్తూ, ఆర్ అండ్ బీ శాఖ నిర్ణయం తీసుకుందన్నారు.. తద్వారా అనవసర తాత్సారాన్ని నివారించడంతో పాటు, వేగవంతంగా పనులను పూర్తి చేసి, ప్రజలకు సకాలంలో మెరుగైన రహదారులు కల్పిస్తూ.. భద్రతతో కూడిన, సాఫీ ప్రయాణానికి కారణమవుతుందన్నారు.

# ఇడి కేసులను వాదించడానికి ప్రత్యేక ఎపిపిగా 'వెన్నా'

**విజయవాడ కార్పొరేషన్, డిసెంబరు 16,ప్రభాత వార్త:** _ఇడి కేసులను వాదించేందుకు గాను విజయవాడకు చెందిన ప్రస్తుతం సిబిఐ కేసులను వాదిస్తున్న స్పెషల్ పిపి వెన్నా కళ్యాణ్ చక్రవర్తిని నియమిస్తూ కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.ఈడీకి స్పెషల్ పిపిగా నియామకం కావడంతో దేశం లోని రెండు ప్రతిష్టాత్మక కేంద్ర సంస్థలకు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఏకకాలంలో సేవలు అందించే అరుదైన అవకాశాన్ని కళ్యాణ చక్రవర్తి దక్కించు కున్నారు.

# తిరుప్పావై ప్రవచనామృతంతో భగవంతుని కటాక్షం :పెదజీయర్‌స్వామి

**తిరుమల,డిసెంబర్ 16ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన ధనుర్మాసంలో తిరుప్పావై ప్రవచనామృతంతో భగవంతుని కృపా కటాక్షాలకు పాత్రులు కావచ్చని పెద్దజీయం 'స్వామి అనుగ్రహభాషణం చేశారు. శ్రీవారి వైభవాన్ని పాశురాల ద్వారా వ్యాప్తిచేసిన 12మంది ఆళ్వార్లలో గోదాదేవి ఒకరని చెప్పారు. ధనుర్మాసం ఆరంభసూచకకంగా తిరుమల ఆలయంలో,తిరుపతిలోనిస్థానిక ఆలయాల్లో తిరుప్పావై ప్రవచనాల పారా యణం మొదలైంది. ఏడుకొండల వేంకటేశ్వం'స్వామి ఆలయంలో వేకువ జామున సుప్రభాతం సేవ స్థానంలో తిరుప్పావై పారాయణం చేస్తారు.

### మొదలైన ధనుర్మాస వేడుకలు

త్రిరుపతి,డిసెంబర్16ప్రభాత వార్త ప్రతినిధి: ఆధ్యాత్మికనగరం తిరుపతిలో పవిత్రమైన ధనర్మాసం వేడుకలు మంగళవారం వేకువజామున ఆరంభమయ్యాయి. ఈ వేడుకల్లో భాగంగా తిరుపతిలో కోదండరామ స్వామి ఆలయ మాఢవీధుల్లో రామలసీమ రంగస్థలి కళాసంస్థ ఛైర్మన్ గుండాల గోపీనాధరెడ్డి ఆద్వర్యంలో కళాకారులు,భజన మండళ్ళు చిత్రపు హనుమంతరావు ఏ, తొండమనాటి సుబ్రమణ్యంరెడ్డి, కృష్ణయ్య, కస్పాపద్మనాభం, కర్నాటి మురళి, కేశవరెడ్డి, సురేశ్‌స్వామి, లోకప్రభాకర్‌నాయుడు, తిరుపాల ఆచారి, శారద,నిర్మల, భాగవతుల విజయలక్ష్మి, రంగనాథన్, రాజశేఖర్‌రెడ్డి, కెవిన్‌రాజ,కృష్ణవ ూర్తిరెడ్డి స్వాగత భజనలు, శ్రీరామ నామసంకీర్తనలు జరిగాయి.

### హిమగిరులను తలపిస్తున్న సప్తగిరులు

తిరుమల,డిసెంబర్ 16ప్రభాత వార్తప్రతి నిధి: తుఫాన్ కారణంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సప్తగిరులు హిమగిరులను తలపించేలా వాతావరణం మారింది. మంగళవారం ఉదయం చిరుజల్లులు కురవడంతో ఒక్కసారిగా తిరుమలలో వాతావరణం లో చలిగాలులు వీస్తున్నాయి. చల్లటి గాలులతో భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆలయంపైన, తిరుమల అంతటా పొగ 'మంచు కమ్ముకుంది. చలి గాలులకు ఆలయం లోపలకు వెళ్ళే భక్తులు,ఆలయం వెలుపలకు వచ్చిన భక్తులు వణికిపోతున్నారు. స్వెట్టర్‌లు, తలకు టోపీలు ధరించకుంటే బయటకు రాలేని పరిస్థితి మారింది.


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య శాఖ**

నిట్ నెం. 10/2025-26, **ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన** తేది: 12.12.2025

గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్య డివిజన్, గుంటూరు వారి కార్యాలయ పరిధిలో పొన్నూరు మండలంలోని గ్రామంలో మండల ప్రజా పరిషద్ 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా ఒక పనికి గాను అంచనా విలువ: రూ.7.95 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు కోరబడినవి. టెండరు డాక్యుమెంట్లు ఇ-సైటు నందు తేది: 18.12.2025 నుంచి అందుబాటులో ఉంచబడును. ఇతర వివరములకు www.apeprocurement.gov.inలో చూడగలరు.

సం/- కార్యపాలక ఇంజనీరు, గ్రా.నీ.స. & పా డివిజన్, గుంటూరు

DIPR.No.18399/CL/Advt/1/1/2022-23, తేది: 16.12.2025

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY**
Rayapudi, Amaravati - 522 237 (A.P.)

**E PROCUREMENT TENDER NOTICE**

NIT No. 102/PROC/MAU61-USI0HB(OTH)/378/2025-HB, Dated: 16-12-2025

Name of the work: RFP for "Selection of Agency for Liaisoning and Obtaining Environmental Clearances for Desilting on Fore Shore area of Prakasam Barrage on Krishna River".

The bid can be downloaded on AP e-procurement portal from **17.12.2025 to 24.12.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **24.12.2025 up to 15.00 Hrs**, Technical bid opening **24.12.2025 @ 16.00 Hrs.** The prebid Meeting on **20/12/2025.**

**E PROCUREMENT TENDER NOTICE (THIRD CALL)**

NIT No. 81/MAU61-EE0ED(OTH)/16/2025-DP/3rd call, Dated: 16-12-2025

**Name of Work:** APCRDA-"RFP for Engagement of Developers for Development of the **30.34 Acres** Land Parcel Located in **Rayapudi** Village, Amaravati Through PPP Mode".

The bid can be downloaded on AP e-procurement portal from **17.12.2025 to 01.01.2026 up to 14.00 Hrs.** Due date for submission of Bid is **01.01.2026 up to 15.00 Hrs,** Technical bid opening **01.01.2026 @ 16.00 Hrs.**

For further details Please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in.**

**EMPLOYMENT NOTIFICATION No.26/2025**

Rc.No.MAU61-OPCS0CNTE(APPT)/31/2025-HR. Dt.15-12-2025

Notification is hereby issued for engagement of services of (01) Server Administrator Infrastructure and One (01) ICT Executive-Application Support in the Information Systems division in APCRDA, Vijayawada on contract basis.

Online application is available in the APCRDA website in careers tab and can be submitted from dt. **17.12.2025 to dt. 30.12.2025**. For further details, please visit **https://crda.ap.gov.in**

Sd/- Commissioner, APCRDA, Amaravati

**గౌరవనీయ రుణాల రికవరీ ట్రిబ్యునల్ వారి న్యాయస్థానంలో విశాఖపట్నం వద్ద**
**O.A. నం. 902/2025**

వీరి మధ్య:
ఇండస్‌ఇండ్ బ్యాంక్ లిమిటెడ్, గుంటూరు శాఖ ...అభ్యర్థి బ్యాంక్
మరియు
M/s లక్ష్మీ వెంకటేశ్వర పెయింట్స్ మరియు సానిటరీ స్టోర్స్ & ఇతరులు ...ప్రతివాదులు

1 TO 4 ప్రతివాదులకు, అభ్యర్థించబడిన ఉపశమనాలు ఎందుకు ఇవ్వకూడదో షోయింగ్ కాజ్ కొరకు పత్రికా ప్రచురణ ద్వారా సమ్మన్‌లు

ప్రతివాది నం.1:
M/s లక్ష్మీ వెంకటేశ్వర పెయింట్స్ మరియు సానిటరీ స్టోర్స్ దాని యజమానిచే ప్రాతినిధ్యం: లేట్ VNV సురేష్ కుమార్, నం.23/6/124, పట్నం బజార్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522003.
ప్రతివాది నం.2:
శ్రీమతి వందమసు వెంకట కళావతి W/o V నాగ వెంకట సురేష్ కుమార్, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006.
ప్రతివాది నం.3:
వందమసు జ్ఞాన మనోజ్ఞ, కుమార్తె మరియు దివంగత VNV సురేష్ కుమార్ యొక్క చట్టబద్ధ వారసురాలు, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006.
ప్రతివాది నం.4:
వందమసు సాయి సుమంత్, కుమారుడు మరియు దివంగత VNV సురేష్ కుమార్ యొక్క చట్టబద్ధ వారసుడు, పట్టాభిపురం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522006.

1. ఇది ఇలా ఉండగా, 1993 బ్యాంక్‌లు మరియు ఆర్థిక సంస్థల చట్టం రుణాల బకాయి యొక్క రికవరీ యొక్క సెక్షన్ 19 క్రింద మీకు ఎదురుగా అందులో పేర్కొనబడిన మొత్తాన్ని ప్రస్తుత మరియు భవిష్యత్ వడ్డీ మరియు ఇతర రిలీఫ్‌లతో కలిపి రికవరీ నిమిత్తం అభ్యర్థి బ్యాంక్, ఒక దరఖాస్తు పెట్టుకుంది. అందువలన **19.01.2026న ఉ.10.30 గం.** వద్ద మీరు ఈ ట్రిబ్యునల్ ఎదుట స్వయంగా గానీ లేదా ఒక న్యాయవాది ద్వారా లేదా సక్రమంగా అధీకృతులైన ఏజెంట్ గానీ ట్రిబ్యునల్ ఎదుట హాజరుకావలసినదిగా మరియు మీ సమాధానం దాఖలు చేయవలసినదిగా ఇందుమూలముగా మిమ్మల్ని సమ్మన్స్ చేయడమైనది.
2. మీకు ఏవైనా డాక్యుమెంట్లు దాఖలు చేసే ఉద్దేశం ఉంటే వాటిని ఒక జాబితాతో, రాతపూర్వక స్టేట్‌మెంట్‌తో వెంబడి దాఖలు చేయవచ్చును.
3. మీరు సూచించబడిన విధంగా స్వయంగా గానీ లేదా ప్లీడర్/న్యాయవాదిచేగానీ ట్రిబ్యునల్ ఎదుట ప్రవేశించి హాజరైనప్పుడు, మీ హాజరు యొక్క ఒక మెమో మరియు మీ సమోదిత చిరునామా మీరు దాఖలు చేయవలెను.
4. పైన నిర్దేశింపబడిన తేదీ మరియు సమయంలో హాజరుకావటంలో మీరు విఫలమైతే, మీ గైర్హాజరులోనే దరఖాస్తు వినటం మరియు నిర్ణయం నిశ్చయింపబడుతుందని ఇందుమూలముగా మీకు తెలుపుతూ ప్రకటించడమైనది.

**2025, డిసెంబర్ యొక్క ఈ 11వ రోజున** ఇది విశాఖపట్నం వద్ద ట్రిబ్యునల్ యొక్క సీల్ మరియు నా స్వహస్తం క్రింద ఇవ్వబడింది.

సమ్మన్‌లు జారీ చేయుటకు
అధీకృతులైన అధికారి యొక్క సంతకం

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం అమరావతి, ఆంధ్రప్రదేశ్. | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

**ఇ-వేలం ద్వారా బంగారు ఆభరణములు అమ్మకం**
https://bankeauctions.com

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరినను, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను https://www.bankeauctions.com ద్వారా **23.12.2025 వ తేదీన ఆన్‌లైన్ ఇ-వేలం** వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| నెం. | ఖతా నెంబర్లు | ఖాతాదారుల పేర్లు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|---|
| కోమటినేనివారిపాలెం బ్రాంచ్ (1491), పల్నాడు జిల్లా. ఫోన్: 83310 15712 ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలసిన అకౌంట్ నెం.209272434, IFSC: CNRB0001491 | | | |
| 1 | 180115524216 | కుంభ తిరుపతమ్మ, C/o. కుంభ జేజయ్య, 7-65-20, ఎస్ టి కాలనీ, గంగన్నపాలెం, చిలకలూరిపేట మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522616. | 12.5 గ్రా |
| మాచెర్ల బ్రాంచ్ (3507), పల్నాడు జిల్లా. ఫోన్: 83310 15719 ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలసిన అకౌంట్ నెం.209272434, IFSC: CNRB0003507 | | | |
| 2 | 180155516618 | షేక్ మౌలాలి, తండ్రి : నాసర్ వలీ, హెచ్ నెం.11-2-19, బికారి నాయక్ బజార్, 27వ వార్డు, మాచెర్ల, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522426. | 8.2 గ్రా |
| నరసరావుపేట-II బ్రాంచ్ (13278), పల్నాడు జిల్లా. ఫోన్: 94409 05458 ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలసిన అకౌంట్ నెం.209272434, IFSC: CNRB0013278 | | | |
| 3 | 180395392651 | పోగుల మారుతీ ప్రసాద్, తండ్రి : పి. వెంకట నరసయ్య, డి నెం. 8-18-1, ఆంజనేయస్వామి గుడి బజార్, పంగన్నపాలెం, గోవిందపురం, చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్-522611. | 16.0 గ్రా |

వేలం నియమనిబంధనలు: (1) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (2) ఖాతాదారులు సదరు గడువులోగా ఋణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల తేది.23.12.2025 మంగళవారం రోజున మ॥ 12.00 గం.ల నుండి మ॥ 3.00 గం.ల వరకు https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం వేయబడును. (3) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000/- ధరావత్తు సొమ్మును తేది 22.12.2025 సా॥ 4 గం.లోపు పైన తెలిపిన సంబంధిత బ్రాంచ్ కలెక్షన్ అకౌంట్ నెం.కు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (4) వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (5) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (6) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (7) మరిన్ని వివరములకు ఫోన్: 99481 82222 సంప్రదించండి మరియు సవివరమైన నియమనిబంధనల కొరకు https://www.bankeauctions.com చూడండి.

తేది : 16.12.2025, ప్రదేశం : అమరావతి సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

కెనరా బ్యాంక్ Canara Bank | ప్రాంతీయ కార్యాలయం గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్. | బంగారు ఆభరణముల వేలం ప్రకటన

**ఇ-వేలం ద్వారా బంగారు ఆభరణములు అమ్మకం**
https://bankeauctions.com

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడమేమనగా ఈ క్రింది పేర్కొనబడిన ఖాతాదారులు, దిగువ తెలిపిన కెనరా బ్యాంకు బ్రాంచ్‌లలో బంగారు నగలు తాకట్టు పెట్టి, ఋణం పొందిన క్రింది ఖాతాదారులు గడువు మీరినను, ఋణములు చెల్లించాల్సిందిగా బ్యాంకు వారు పలుమార్లు కోరినను, వారు తమ బాకీలు చెల్లించలేదు. ఋణము బకాయి అయినందున సదరు బంగారు నగలను https://www.bankeauctions.com ద్వారా **23.12.2025 వ తేదీన ఆన్‌లైన్ ఇ-వేలం** వేసి వారి పేరున ఉన్న బకాయిలు జమకట్టుకొనబడును. ఈ ఖాతాదారులలో ఎవరికైననూ బ్యాంకు వారి నోటీసులు అందని యెడల లేదా నోటీసులు తిరస్కరించిన వారికి పత్రికాముఖంగా చివరగా తెలియజేయడమైనది. వేలము వేసినా బకాయిలు రద్దుకాని యెడల వారిపై చట్టరీత్యా తగుచర్యలు తీసుకొని మిగిలిన బకాయిలు వసూలు చేయబడును మరియు వేలము తదితర ఖర్చులు వారి ఖాతాలకు వ్రాయబడును. ఈ దిగువ ఖాతాదారులలో ఎవరైనా మరణించిన యెడల వారి వారసులకు ఈ వేలము నోటీసు వర్తిస్తుంది.

| నెం. | ఖతా నెంబర్లు | ఖాతాదారుల పేర్లు మరియు చిరునామా | స్థూల బరువు |
|---|---|---|---|
| చంద్రమౌళినగర్ బ్రాంచ్ (2492), గుంటూరు జిల్లా. ఫోన్: 83310 15716 ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలసిన అకౌంట్ నెం.209272434, IFSC: CNRB0002492 | | | |
| 1 | 180095699419 | మాదినేని సాయి కృష్ణ, తండ్రి : ఎమ్. వెంకటేశ్వర్లు, డి నెం.2-183, గంగలపాలెం, బొల్లపల్లి, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-523302. | 3.8 గ్రా |
| కొమ్మలపాడు బ్రాంచ్ (1547), బాపట్ల జిల్లా. ఫోన్: 83310 15730 ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలసిన అకౌంట్ నెం.209272434, IFSC: CNRB0001547 | | | |
| 2 | 164013996054 | శ్రీరామ్ చైతన్య, తండ్రి : చిన్న, సుజాతనగర్, శంకరలింగం, గుడిపాడు, ఆంధ్రప్రదేశ్-523303. | 3.8 గ్రా |
| తంగెడుమల్లి బ్రాంచ్ (13698), బాపట్ల జిల్లా. ఫోన్: 94409 05312 ధరావత్తు (ఇ.ఎం.డి) సొమ్ము జమచేయవలసిన అకౌంట్ నెం.209272434, IFSC: CNRB0013698 | | | |
| 3 | 180422506455 | సావ వెంకాయమ్మ, భర్త : వెంకటేశ్వర్లు, గురిజేపల్లి, సంతమాగులూరు, ఆంధ్రప్రదేశ్-523302. | 75.9 గ్రా |
| 4 | 180428733693 | | 56.7 గ్రా |
| 5 | 180430492019 | | 22.5 గ్రా |

వేలం నియమనిబంధనలు: (1) పై ఖాతాదారులలో ఎవరికైనా మా బ్యాంకు నందు ఇంకనూ అప్పులు వున్నచో, వేలం ద్వారా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును. (2) ఖాతాదారులు సదరు గడువులోగా ఋణం చెల్లించి మీ బంగారు నగలను విడిపించుకోవాలని చివరగా మరొకసారి కోరడమైనది. లేని యెడల తేది.23.12.2025 మంగళవారం రోజున మ॥ 12.00 గం.ల నుండి మ॥ 3.00 గం.ల వరకు https://www.bankeauctions.com ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం వేయబడును. (3) వేలంలో పాల్గొనదలచిన వారు రూ. 25,000/- ధరావత్తు సొమ్మును తేది 22.12.2025 సా॥ 4 గం.లోపు పైన తెలిపిన సంబంధిత బ్రాంచ్ కలెక్షన్ అకౌంట్ నెం.కు చెల్లించి వేలంలో పాల్గొనవచ్చును. (4) వేలంలో పాల్గొన్నవారు పై వస్తువుల విలువ పరిమాణము, నాణ్యత కొరకు ఎటువంటి వివాదములకు బ్యాంకు బాధ్యత వహించదు. (5) హెచ్చుపాటదారుడు మొత్తం పాట సొమ్మును అదేరోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేనియెడల ధరావత్తు సొమ్ము కోల్పోవుదురు. (6) ఏకారణం చూపకుండానే వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి సర్వహక్కులు కలిగియున్నవి. (7) మరిన్ని వివరములకు ఫోన్: 99481 82222 సంప్రదించండి మరియు సవివరమైన నియమనిబంధనల కొరకు https://www.bankeauctions.com చూడండి.

తేది : 16.12.2025, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

వార్త

బలీయమైన విశ్వాసాలకు, నైతిక సూత్రాలకు కట్టుబడని వారు ఏ పార్టీలో ఉన్నా వారికి ఆ పార్టీకి కూడా క్షేమం కలగదు.

-అండర్సన్

# ప్రకృతితో చెలగాటాలొద్దు

మానవ తప్పిదాల వల్లనే విపత్తులు ఒకదాని వెంట ఒకటి తోసుకువస్తున్నాయి. అపార ప్రాణా, ఆస్తి నష్టాలకు కారణమవుతున్నాయి. వాతావరణంలో తలెత్తుతున్న అనేక మార్పులు ప్రకృతి వైపరీత్యాలకు దారితీస్తున్నాయి. ఇందుకు ముందుగా నిందించాల్సింది, తప్పుపట్టాల్సింది మానవుడినే. మానవుని పర్యావరణ విధ్వంస చర్యలే ఈ బీభత్సానికి, విపత్తులకు కారణమవుతున్నాయని ఎన్నో అధ్యయనాలు స్పష్టం చేస్తున్నాయి. పర్యావరణాన్ని కాపాడుకోలేకపోతే మానవుడి మనుగడే భవిష్యత్తులో ప్రశ్నార్థకంగా మారుతుందని ఎందరో పర్యావరణ శాస్త్రవేత్తలు, ప్రేమికులు దశాబ్దాల తరబడి పదేపదే చెబుతూ ఆందోళన వ్యక్తం చేస్తున్నా పట్టించుకునే నాథుడే లేకుండాపోతున్నాడు. పర్యావరణాన్ని కాపాడడం అటుంచి దానికి తూట్లు పొడవడం దురదృష్టకరం. ఫలితంగా మానవాళిపై ప్రకృతి చేస్తున్న విలయతాండవంతో అతలాకుతలం అవుతున్నారు. సముద్రాలు పొంగి దేశాలకు దేశాలే కనుమరగయ్యే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. తాజాగా తువాలా దేశం కనుమరగయ్యే ప్రమాదంలోకి చేరుకోవడంతో ఆ దేశవాసులకు ఆస్ట్రేలియా ఆశ్రయం కల్పించేందుకు అంగీకరించింది. దశలవారీగా వారిని తమ దేశంలోకి అనుమతించి అన్ని వసతులు కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆస్ట్రేలియా ఇప్పటికే ప్రకటించింది. దీంతో ఒక్కసారిగా మూడువేల మంది తువాలా దేశస్థులు దరఖాస్తులు చేసుకున్నారు. అయితే దశల వారీగా వారిని అనుమతిస్తామని ప్రస్తుతం మొదటి విడతగా 280మందిని మాత్రమే అనుమతికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆ దేశం ప్రకటించింది. సముద్ర తీరంలో ఉన్న అనేక దేశాల పరిస్థితి రానురాను ఆందోళనకరంగా తయారవుతున్నది. పర్యావరణాన్ని మానవుడు ఎంతటి విఘాతం కల్పిస్తున్నాడో అంతకు రెట్టింపు స్థాయిలో ప్రకృతి విరుచుకుపడుతున్నది. అభివృద్ధి పేరుతో ప్రభుత్వాలు చేపడుతున్న కార్యక్రమాలు కూడా పర్యావరణానికి చేటుతెస్తున్నాయి. ఇష్టానుసారంగా ఇసుక తవ్వకాల నుంచి మొదలుపెడితే కొండలను తొలచి, ప్రాజెక్టులు, రహదారుల నిర్మాణం, నగరీకరణ పేరుతో ప్రపంచవ్యాప్తంగా కోట్లాది ఎకరాల పంట పొలాలను జనావాసాలుగా మార్చడం ఒక్కటేమిటి ఎన్ని విధాలుగా పర్యావరణానికి నష్టం చేయగలుగుతారో అన్నిమార్గాల్లో నిత్యం అన్వేషణ, విధ్వంసం కొనసాగుతూనే ఉన్నది. ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం మరో ఏడెనిమిదేళ్లలో ఇండియా జనాభా 150 కోట్లకుపైగా చేరుకుంటుందని అందుకు తగినట్టుగా సహజవనరులపై ఒత్తిడి పెరుగుతుందని ముఖ్యంగాఅటవీ సంపద హరించుకుపోతుందని స్పష్టం చేసింది. ఇప్పటికే భారతదేశంలో దాదాపుప్రతిరోజూ మూడువందల ముప్పై ఎకరాలకుపైగా అటవీ భూమి అదృశ్యమైపోతున్నదని ఐక్యరాజ్యసమితి నివేదికలో వెల్లడించింది. బొగ్గు గనులు, థర్మల్ విద్యుత్ కేంద్రాలు, పరిశ్రమలు, నదీలోయలోప్రాజెక్టుల కోసం యథేచ్ఛగా అడవులను నరికివేస్తున్నారు. ఇలాంటి కారణాలు ఎన్నో పర్యావరణానికి విఘాతం కల్పిస్తున్నాయి. ఇక ప్లాస్టిక్ సంచి మట్టిలో కలిసిపోవడానికి కొన్ని వందల సంవత్సరాలు పడుతుంది. కొన్ని ప్లాస్టిక్ వస్తువులను నిషేధించినా అవి కాగితాలకే పరిమితమైపోతున్నది. ప్లాస్టిక్ వినియోగం పర్యావరణానికి ఎంతటినష్టం చేకూరుస్తున్నదో ప్రజల్లోఅవగాహన కల్పించడంలోఅధికార వర్గాలు విఫలమవుతున్నాయని చెప్పొచ్చు. ఇక పెట్రోలు, డీజిల్ వంటి ఇంధనాల వాడకం గురించి చెప్పక్కర్లేదు. పరిశ్రమలు వదులుతున్న పొగ, ధూళికణాలు, తదితరవన్నీ కలిసి వాయు కాలుష్యాన్ని పెంచుతున్నాయి. తాజాగా ఢిల్లీలో వాయుకాలుష్యం తారస్థాయికి చేరుకున్నది. ఎన్నో పరిమితులు విధించారు. డీజిల్ వాహనాలు తిరగకుండా నిషేధం విధించారు. మరొకపక్క పాఠశాలలకు సెలవులు ప్రకటించి వర్క్‌ఫ్రమ్ హోమ్‌లో నడుపుతున్నారు. ఇదే పరిస్థితి కొనసాగితే ఉష్ణోగ్రత పెరిగిప్రపంచంలోని తీర ప్రాంతాలు, దీవులతోసహా అనేక దేశాలు ముంపునకుగురయ్యే ప్రమాదం ఉందని ఏనాడోపర్యావరణ శాస్త్రవేత్తలు హెచ్చరించారు. మరొకపక్క పర్యా వరణ సమతుల్యం దెబ్బతిన్న కారణంగా వర్షాలు కురవక పోవడం, కురిస్తే ఒకే ప్రాంతంలో కుంభవృష్టి కురవడం ఇటీవల కాలంలో పెరిగిపోయింది. అంతేకాదు వరదలు, తుఫాన్‌లు, భూకంపాలు లాంటివి ఉపద్రవాలు చోటు చేసుకుంటున్నాయి. యేటా 380కిపైగా ప్రపంచవ్యాప్తంగా ఉపద్రవాలు సంభవిస్తున్నట్లు అధికార రికార్డులే వెల్ల డిస్తున్నాయి. లక్షలాది మంది ఈఉపద్రవాలతో ప్రాణాలు పోగొట్టుకుంటుంటే కోట్లసంఖ్యలో రోగపీడితులు అవుతున్నారు. పాకిస్థాన్, ఇరాన్, హైతి, న్యూజిలాండ్ నేపాలు, జపాన్, జర్మనీ లాంటి దేశాల్లో గత నాలుగైదేళ్లుగా వస్తున్న భూకంపాలు ప్రళయాలనే సృష్టిస్తున్నాయని చెప్పొచ్చు. మొన్న ఆ మధ్య సిరియాలో భూకంపం కారణంగా దాదాపు తొమ్మిదివేల మందికిపైగా అసువులు భాసారు. మొరాకలో వచ్చిన ప్రకంపనాలతో దాదాపు నాలుగువేల మంది జీవితాలు సజీవ సమాధి అయిపోయాయి. పశ్చిమ పాకిస్థాన్‌లో తరుచుగా వస్తున్న భూకం పాలకు అక్కడిప్రజలు వణికిపోతున్నారు. భారత దేశానికి సంబంధించి కూడా అనేక ప్రాంతాల్లో భూప్రకంపనాలు కన్పిస్తూనే ఉన్నాయి. పాలకులు తీసుకుంటున్న ముందు జాగ్రత్తల వల్ల ఉపద్రవాలకు సంబంధించి ప్రాణ, ఆస్తుల నష్టం కొంతవరకు నియంత్రించగలుగుతున్నారు. కానీ పర్యావరణ సమతుల్యత దెబ్బతిన్న కారణంగా ఏర్పడుతున్న ప్రకృతి విజృంభణకు అడ్డుకట్టవేయలేకపోతున్నారు. ఏదిఏమైనా ఈఉపద్రవాలనియంత్రణకుపర్యావరణాన్ని కాపాడేందుకు త్రికరణశుద్ధిగా కృషి చేయాలి.

లోకులు తొందరగా నిందిస్తారు. అంతే త్వరగా అభినందిస్తారు కూడా. అందువల్ల ఇతరులు నిన్ను గురించి అనుకునే మాటలకు అంత విలువ ఇవ్వొద్దు.



రామకృష్ణ పరమహంస

మూర్ఖుని హృదయం నాలుక మీద ఉంటుంది. వివేకవంతుని నాలుక హృదయంలో ఉంటుంది.



ఫ్రాంక్లిన్

## ప్రజావాక్కు



### దీర్ఘకాలిక సవాళ్లు

భూవాతావరణంలో చోటుచేసుకుంటున్న వేగవంతమైన మార్పులు ప్రకృతి విపత్తులను అరుదైన ఘటనలుగా కాకుండా, తరచూ ఎదురయ్యే సాధారణ ప్రమాదాలుగా మార్చేశాయి. ఈఏడాది దక్షిణాసియాలో కురిసిన అసాధారణవర్షాలు, వరదలు థాయిలాండ్, ఇండోనేషియా, శ్రీలంక వంటి దేశాలను తీవ్రంగా దెబ్బతీశాయి. వందలాది ప్రాణ నష్టం సంభవించగా, వేలకుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. ఈ విధ్వంసం, ప్రకృతి పట్ల మనం వ్యవహరించిన నిర్లక్ష్యానికి పర్యవసానమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. భారతదేశంలో మాత్రంప్రభుత్వయంత్రాంగం అనుభవం, ముందస్తు హెచ్చరికలు, సకాలంలో ప్రజలను తరలించడం, రక్షణ బృందాల సంసిద్ధ వలన ప్రాణ నష్టం కొంత వరకు తగ్గింది. ప్రజల రక్షణకు ప్రాధాన్యత ఇవ్వడం ఒక సానుకూల పరిణామం.

- సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### విద్యార్థులపై ఒత్తిడి పెంచకండి

ప్రభుత్వ పాఠశాలలు ,జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలు నిర్వహించాలి. వాటి నిర్వహణ తీరును చూసి ప్రభుత్వ అనుమతితో, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నాన్ గవర్నమెంట్ ఆర్గనైజేషన్ హెక్టార్లలో నడపబడుతున్న ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్ ప్రభుత్వం విధిస్తున్న మార్గదర్శకాలు విధిగా పాటించాలి. కానీఅందుకు విరుద్ధంగా ఈరోజుల్లో ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలలు తీరును ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలల్లో విద్యార్థిని విద్యార్థుల మీద ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మీద రుద్దాలని ఉన్నతాధికారులు చూడడం సరి అయినది కానే కాదు.

- వీరగంట భాస్కర్ రావు, బొబ్బిలి

### రైజింగ్ తెలంగాణ

స్థానిక సంస్థలు ఎన్నికలు ఒకరకంగా ప్రభుత్వానికి హెచ్చరికలు పంపుతున్నాయి. ఎంఎల్ఏల ఇలాకాలలో కూడా విపక్షం జెండా ఎగురుతున్న నేపథ్యాలు చూస్తున్నాం. భారత రాష్ట్ర సమితికి మళ్లీ జీవం పోసే దిశగా ఈ ఫలితాలు ఉంటున్నాయి. భారత రాష్ట్ర సమితిని శాసన సభ ఎన్నికలలో ఓడించిన గ్రామీణ ప్రజానీకం ఇప్పుడు అధికార పార్టీకి హెచ్చరికలు పంపుతున్నారు.

- భారత అవినాష్, జనగామ్

### నిజాయితీకి తూట్లు..

ఆంధ్రప్రదేశ్ ఇంటర్ విద్యా వ్యవస్థలో రెగ్యులర్, ఎం.టి.ఎస్, పార్ట్ టైం, కాంట్రాక్ట్, గెస్ట్ అని ఐదు రకాల నియామకాలతో ప్రభుత్వం ద్వారా తరగతులు నడుస్తున్నాయి. అందరు చేసేది పని ఒకటే. కాని వేతనాల వ్యత్యాసం కొండకు కొమ్మకు ఉన్నంత ఉంటుంది. వీరిలోనే అన్నిరకాల ఉన్నత విద్యావంతులున్నప్పటికీ గౌరవ మర్యాదల్లో కూడా చాలా వ్యత్యాసముంటుంది. ఏదో ఒక రూపంలో పని చేయించుకొని పబ్బం గడుపుకొనే ధోరణే తప్ప మానవతా దృక్పథంతో ఆలోచించేవారు లేరు. అంతేకాదు గెస్ట్‌లెక్చరర్ల వంటి కొన్ని నియామకాలు, అనుభవానికి, ఉన్నత విద్యలకు, అవకాశమివ్వాలని ఉన్నతాధికారుల గైడ్లెన్స్ ఉన్నప్పటికీ, ప్రజాప్రతినిధులు సిఫారసు చేసినప్పటికీ లక్ష్యపెట్టక అక్కడి అధికారులు లంచాలు, బంధుప్రీతితో తన జాబులో పనిలా తమకనుకూలురను నియమించుకొని నిజాయితీకి తూట్లు పొడిచారు.

- డి. అప్పలనాయుడు, చీపురుపల్లి

### మాతృభాషలో విద్యకు ప్రాధాన్యమివ్వాలి

భారత విద్యావ్యవస్థలో రోటు లెర్నింగ్ పద్ధతి ఇంకా ప్రబలంగా ఉంది. విద్యార్థులు పాఠ్యాంశాలను కంఠస్థం చేయడంలోనే పరిమితం అవ్వడంతో, వారిఆలోచన శక్తి, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలు పరిమితమవుతున్నాయి. ఈ పరిస్థితిని మార్చేందుకు సృజనాత్మకత, లేటరల్ థింకింగ్, సాఫ్ట్ స్కిల్స్ అభివృద్ధి అత్యవసరం. విద్య పరీక్షల మార్కులకు మాత్రమే పరిమితం కాకుండా, విద్యార్థుల మేధో వికాసానికి దోహదపడేలా ఉండాలి. ప్రపంచంలోని ఉత్తమవిద్యా విధానాలు వ్యక్తిత్వ వికాసం, భారత విద్యలో కూడా ఇలాంటి మార్పులు అవసరం. పాఠ్యాంశాల్లో సృజనాత్మక ప్రాజెక్టులు, ఆవిష్కరణాత్మకపనులు, సమస్యల పరిష్కారంపై కార్యకలాపాలుండాలి..

- కె.ఎల్.రామారావు, హైదరాబాద్

### వైద్యులకు సదుపాయాలు కల్పించాలి

వైద్యుడు మనిషి ప్రాణం కాపాడేదేవుడు. ఆ అవకాశం అందరికీ రాదు. వైద్య విద్య తర్వాత ఉన్నత పట్టా పొందిన వారికి సీనియారిటీ, మెరిట్ ప్రకారం వైద్యుల ఖాళీలు గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో కూడా ఉండొచ్చు. ఆ పోస్టులకు వారిని నియామకం జరిగినప్పుడు పట్టణ ప్రాంతాల్లో ఉన్న సదుపాయాలు అక్కడ ఉండవు. అక్కడి ప్రజలకు ప్రభుత్వ వైద్యశాలే శరణ్యం. విధి నిర్వహణ ఒక అవకాశంగా తీసుకొని, సేవ చేయాలి.

-బి. మేఘనాథం, విశాఖపట్నం

మన వి — ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# ఆర్థికపంథా మారితేనే ముందడుగు

*ప్రజలందరూ జీవించడానికి కనీసమౌలిక సదుపాయాలు కావాలి. పరిశుభ్రమైన త్రాగునీరు, వ్యవసాయానికి సాగునీరు పుష్కలంగా అందుబాటులో ఉండాలి. రైల్వే, రోడ్డు, సదుపాయాలు మరింతగా మెరుగుపడాలి. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ప్రజలందరికీఉచిత విద్య అందించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆకలితో తనువు చాలించే పరిస్థితులు మారాలి. ఉచిత పథకాల వలన ప్రజలపైమోయ లేనిపన్నుల భారంపడతుండడం సముచి తంకాదు. గతంలో పోల్చిచూస్తే భారత్‌లోఉపాధి అవకాశాలు పెరిగిన మాటవాస్తవం. సర్వీసు రంగం, తయారీ రంగం పుంజుకున్న మాటయథార్థం. అయితే నేటికీ భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారే తప్పఅభివృద్ధి చెందిన దేశంగా భావించడం లేదెందుకు? ఈ పరిస్థితులను బేరీజు వేసుకుని భారత్ తన ఆర్థికపంథాను నిర్ణయించుకోవాలి. దేశంలోని సహజ సంపదను, యువశక్తిని సద్వినియోగం చేసుకుని ప్రపంచ దేశాలకుధీటుగా ఎదగాలి.*



సుంకవల్లి సత్తిరాజు

అంకెలు అభివృద్ధిని సూచిస్తాయా? అంచనాలు అభివృద్ధికి సంకేతాలా? అనే మీమాంస ప్రజల్లో కలగడం సహజం. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా చెప్పుకుంటున్న అమెరికా లాంటి దేశాలే అనేక ఆర్థిక ఒడిదుడుకుల నుఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ఇతర దేశాల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఆయా దేశాల్లోని విలువైన ఖనిజ సంపదను కొల్లగొట్టి, తన ఆర్థికవ్యవస్థను చక్కదిద్దుకోవడానికి అమెరికా చేస్తున్న ప్రయత్నాలే ఇందుకు ప్రత్యక్ష తార్కాణం. కొన్ని దేశాలు ఆర్థికంగా దివాలాతీసి, అప్పులతో నెట్టుకొస్తున్నా వాటిని కూడా ఆర్థికంగా ఉన్నతమైన దేశాలుగా కొన్ని ప్రపంచ ప్రఖ్యాత ఆర్థిక అంచనా సంస్థలు పేర్కొనడం వర్తమానంలో జరుగుతున్న ఒక ప్రహసనంగా పేర్కొనవచ్చు. ఈ నేపథ్యంలో అభివృద్ధికి, బలమైన ఆర్థిక వ్యవస్థకు నిజమైన నిర్వచనం అన్వేషించవలసిన పరిస్థితులు ఉత్పన్నమైనాయి. జర్మనీ, జపాన్ దేశాలు రెండవ ప్రపంచ యుద్ధానంతరం వేగంగా అభివృద్ధి చెందడం జరిగింది. వినాశనం నుండి అభివృద్ధి సాధన దిశగా ఈ రెండు దేశాలు పరివర్తన చెందడానికి ప్రధాన కారణం ఆయా దేశాలు అనుసరించిన ఆర్థిక, పారిశ్రామిక, సాంకేతిక విధానాలే కారణం. ఎన్నో ఆర్థిక సంక్షోభాలు ఎదుర్కొంటున్నా నేటికీ అమెరికా డాలర్ విలువ పెరుగుతూనే ఉంది. ప్రపంచాన్ని డాలర్ శాసిస్తూనే ఉంది. 30.5 ట్రిలియన్ల డాలర్లతో అమెరికా ప్రపంచంలో అగ్ర ఆర్థిక వ్యవస్థగా కొనసాగుతూనే ఉంది. చైనా 19.23 ట్రిలియన్ డాలర్లతో, జర్మనీ 4.74 ట్రిలియన్ల డాలర్లతో, జపాన్ 4.19 ట్రిలియన్ల డాలర్లతో బలమైన ఆర్థిక వ్యవస్థలను కలిగిఉన్నాయి. ఐ.ఎం.ఎఫ్ అంచనా ప్రకారం జపాన్ 4.186 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థను అధిగమించి స్వల్ప వ్యత్యాసంతో ఇండియా 4.187 ట్రిలియన్ డాలర్లతో ప్రపంచంలో నాల్గవ ఆర్థిక వ్యవస్థగా ఎదిగింది. రాబోయే రెండు మూడేళ్లలో భారత్ జర్మనీని అధిగమించి మూడవ ఆర్థిక వ్యవస్థగా ఎదుగుతుందని నీతి ఆయోగ్ అంచనా వేసింది. అయితే భారత్‌లో ప్రజల జీవన ప్రమాణాల స్థాయి ఆశించినంతగా పెరగలేదనే అంచనాలున్నాయి. జపాన్ జనాభా 12కోట్లు, జర్మనీ 8.5 కోట్లు. ఈ రెండు దేశాలు ఎన్నో దశాబ్దాల క్రిందటే అభివృద్ధిబాటలో కొనసాగుతున్నాయి. 140 కోట్ల జనాభా గల భారత దేశం జపాన్, జర్మనీ ఆర్థిక వ్యవస్థలను అధిగమించడంలో ఆశ్చర్యంలేదు. ఎందుకంటే ఇవి భారత్‌తో పోల్చిచూస్తే జనాభా పరంగాను, భూవిస్తీర్ణంలోను చిన్నదేశాలు. అయినప్పటికీ ఈదేశాలుబలమైన పారిశ్రామిక దేశాలుగా ఎదిగాయి. భారత్ కంటే ఎన్నో రెట్లు భూవిస్తీర్ణం కలిగి, తక్కువ జనాభాతో అన్నిరంగాల్లో ముందంజలో ఉండి బలమైన ఆర్థిక వ్యవస్థగా ఉన్న అమెరికాను ఢీకొట్టడం భారత్‌కు ఇప్పట్లో సాధ్యమయ్యే పని కాదు. భారత దేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగాలంటే చైనాతో పోటీపడాలి. చైనా మాదిరి క్రమశిక్షణతో అన్ని రంగాల్లో స్వయం స్వావలంభన సాధించగలగాలి. అప్పులను తగ్గించుకోవాలి. ప్రజలపైభారం పడకుండా దేశంలోని అన్నిరాష్ట్రాలు తమ ఆదాయ మార్గాలను పెంచుకోవాలి. అనవసరమైన ఉచిత పథకాలకు స్వస్తి చెప్పాలి. ఇందుకు అన్ని రాజకీయ పక్షాలు అంగీకారం తెలపాలి. అప్పుల భారం తగ్గించుకుని ఆర్థిక వృద్ధి రేటును పెంపొందించుకోవాలి. భారత దేశం అప్పు 192 శాతం పెరిగింది. గతపదేళ్లలో 62లక్షల కోట్ల నుండి 181లక్షల కోట్లకు అప్పుపెరిగిందని 2025 ప్రథమంలో పేర్కొన్నారు. 2026నాటికి 196197 లక్షల కోట్లకు అప్పు చేరుతుందనే అంచనా ఉంది. అయితే కేంద్రం




మాత్రం అప్పుల భారం తగ్గిందని, ఆర్థిక వ్యవస్థ పుంజుకుందని పేర్కొనడంలో గల ఔచిత్యం ఏమిటో తెలియదు. ఐ.ఎమ్.ఎఫ్ అంచనాల ప్రకారం భారత్ అప్పు 212 లక్షల కోట్లు ఉంటుందని అవగతమవుతున్నది. భారత దేశ జి.డి.పిలో 83శాతం అప్పులే ఉండవచ్చని కొన్ని నివేదికలు సూచిస్తున్నాయి. అయితే 2026నాటికి భారత్ అప్పు 200 లక్షల కోట్లు ఉంటుందని మరో అంచనాఉంది. భారత ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటుందనే ఆనందం అప్పుల కారణంగా ఆవిరైపోతున్నది. డాలర్ విలువ పెరిగిపోతూ భారతీయ రూపాయి వెలవెలపోవడం ఆందోళన కలిగిస్తున్నది. భారతీయ రూపాయితో పోల్చితే అమెరికా డాలర్ 90రూపాయలు దాటడం దేనికి సంకేతం? భారతీయుల ప్రస్తుత తలసరి ఆదాయం 2.4 లక్షలని అనధికార అంచనా. 2026 నాటికి భారతదేశ తలసరి జి.డి.పి 3200 డాలర్లుగా ఉండొచ్చని అంచనా. భారత దేశంలో ప్రతీవ్యక్తి మీద అప్పుభారం 2026 నాటికి 1.4లక్షలు ఉండవచ్చని అంచనా. ప్రభుత్వ అప్పులతో కలిపి దీనిపరిమాణం 2.2లక్షలకు చేరవచ్చు. భారత్ నాలుగవ ఆర్థిక వ్యవస్థగా అవతరించినా ట్రంప్ భారత్‌ను డెడ్ ఎకానమీగా అభివర్ణించడంలో గల ఆంతర్యమేమిటి? భారత్ ఆర్థికవ్యవస్థ ముఖ చిత్రం ఎలా ఉంది అనే నిజంతెలియాలి. దేశంలో హైవేలు పెరిగాయి. ప్రజలకు ఉపాధి అవకాశాలు లభిస్తున్న మాట వాస్తవం. ప్రపంచ దిగ్గజ కంపెనీలు భారత్‌కు రావడానికి ఎదురుచూస్తున్న సంగతిని కాదనలేము. ఒకప్పుడు భారత్ ను హేళన చేసిన దేశాలు ప్రస్తుతం భారత్ పట్ల సానుకూల దృక్పథం కలిగి ఉండడమే కాకుండా, భారత్‌తో ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాల కోసం ఎదురుచూస్తున్న మాట వాస్తవం. భారత్ జనాభా, యువత దేశానికివరం. అయితే ట్రంప్ భారత్‌పై అక్కసుతో విభేదాలు పెంచుకుంటున్నాడు. ప్రతీకార సుంకాలు పెంచుకుంటూపోతున్నాడు. రష్యాతో స్నేహం వద్దని భారత్‌ను హెచ్చరిస్తున్నాడు. అనేక రకాలుగా బెదిరిస్తున్నాడు. ఉగ్రవాద కార్యకలాపాలతో బెదిరించి, భారత్ చేతిలో చావు దెబ్బతిన్న పాక్ మాత్రం తన ధోరణి మార్చుకోకపోయినా, అమెరికా మాత్రం పాక్‌కు వంతపాడుతూ, ఆదేశానికి సహాయం అందించడానికే ప్రాధాన్యతనిస్తున్నది. ఇజ్రాయిల్ అరాచకత్వాన్ని అమెరికా ప్రోత్సహించింది. ఇరాన్ పై ప్రత్యక్ష దాడికి దిగింది. ఆ తర్వాత క్రమంలో ఇజ్రాయెల్ ఇరాక్‌ల మధ్య శాంతి ఒప్పందం కుదిరింది. ఉక్రెయిన్‌ను రెచ్చగొట్టి రష్యాపై ఇంతకాలం యుద్ధం కొనసాగించడానికి అమెరికా కారణమైనా, ప్రపంచ దేశాలు అమెరికాను నిందించడం లేదు. అమెరికాకు మిత్ర దేశంగా కొనసాగుతున్న భారత్‌ను ప్రస్తుతం ట్రంప్ శత్రువులా చూస్తున్నాడు. డోనాల్డ్ ట్రంప్ చేష్టలను భారత్ ఖండించడంలేదు కదా కనీసం స్పందించడం కూడాలేదు. ఇటీవల రష్యా అధ్యక్షుడు పుతిన్‌భారత్‌ను సందర్శించి ద్వైపాక్షిక సంబంధాలను మరింత మెరుగుపరచుకోవడమే కాకుండా, ఆయుధ ఒప్పందాలను కూడా కుదుర్చుకోవడం కూడా జరిగింది. యథాశక్తి అమెరికా తనఅక్కసు వెళ్ళగక్కుతూనే ఉంది. అయినా భారత్‌కు రష్యాతో గల చిరకాల స్నేహాన్ని భారత్ విడనాడలేదు. ట్రంప్ టారిఫ్ యుద్ధాన్ని తట్టుకుంటూనే, అమెరికాకు ఎదురు చెప్పకుండానే, భారత్ నొప్పించక తానొవ్వక... అనే రీతిలో తన వ్యూహాన్ని నిశ్శబ్ధంగా అమలు పరచుకుంటూపోతున్నది. భారత్ శాస్త్ర, సాంకేతిక రంగాల్లో దూసుకుపోతున్నా, అభివృద్ధి సాధిస్తున్నా, సాధించిన అభివృద్ధి ఫలాలు మధ్యతరగతికి అందడం లేదనే భావన వ్యాపించింది. కార్పొరేట్లు మరింత కుబేరులుగా మారుతున్నారన్నఅభిప్రాయం సర్వత్రా నెలకొన్నది. భారత్‌లో నేటికీ పేదరికం కొనసాగుతూనేఉంది. ప్రజలు ఆర్థికంగా బలోపేతమైతేనే నిజమైన అభివృద్ధిసాధించినట్టుగా భావించాలి. అభివృద్ధికి అర్థవంతమైన నిర్వచనం కావాలి. ప్రజలందరూ జీవించడానికి కనీసమౌలిక సదుపాయాలు కావాలి. పరిశుభ్రమైన త్రాగు నీరు, వ్యవసాయానికి సాగునీరు పుష్కలంగా అందుబాటులోఉండాలి. రైల్వే, రోడ్డు, సదుపాయాలు మరింతగా మెరుగుపడాలి. గ్రామీణ ప్రాంతాల్లో నేటికీ రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ప్రజలందరికీఉచిత విద్య అందించాలి. ఉపాధి అవకాశాలు కల్పించాలి. ఆకలితో తనువు చాలించే పరిస్థితులు మారాలి. ఉచిత పథకాల వలన ప్రజలపై మోయలేని పన్నుల భారంపడతుండడం సముచి తంకాదు. గతంలో పోల్చిచూస్తే భారత్‌లోఉపాధి అవకాశాలు పెరిగిన మాట వాస్తవం. సర్వీసు రంగం, తయారీ రంగం పుంజుకున్న మాటయథార్థం. అయితే నేటికీ భారత్‌ను అభివృద్ధి చెందుతున్న దేశంగానే పరిగణిస్తున్నారే తప్పఅభివృద్ధి చెందిన దేశంగా భావించడం లేదెందుకు? ఈ పరిస్థితులను బేరీజు వేసుకుని భారత్ తన ఆర్థికపంథాను నిర్ణయించుకోవాలి. దేశంలోని సహజ సంపదను, యువశక్తిని సద్వినియోగం చేసుకుని ప్రపంచ దేశాలకుధీటుగా ఎదగాలి. ●

# పెన్షనర్ల సమస్యలకు ఏదీ పరిష్కారం?

మేకిరి దామోదర్

ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య అనుసంధాన కర్తలుగా మూడు-నాలుగు దశాబ్దాల పాటు అంకితభావంతో పనిచేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు పదవీ విరమణ అనంతరం పొందే పెన్షన్ అనేది దానం కాదు చట్టబద్ధ హక్కు. వారి చెమట, శ్రమ, అనుభవం దేశ నిర్మాణానికి పునాది. ఇలాంటి వృద్ధ ఉద్యోగుల కోసం ప్రతి సంవత్సరం డిసెంబర్ 17న జాతీయ పెన్షనర్స్ డే జరుపుకుంటారు. ఇది కేవలం ఒక ఉత్సవం కాదు వారికి గౌరవం, కృతజ్ఞత చాటి చెప్పే రోజు. ఈ సందేశాన్ని గుర్తు చేసుకుంటున్న వేళ, తెలంగాణలో పెన్షనర్లు ఎదుర్కొంటున్న పరిస్థితులు మాత్రం హృదయ విదారకంగా ఉన్నాయి. చెల్లించాల్సిన బకాయిలు శూన్యం. 2024 మార్చి నుంచి ఇప్పటి వరకు సుమారు 16 వేలమంది ఉద్యోగ-ఉపాధ్యాయ పెన్షనర్లకు చట్టబద్ధంగా ఇవ్వాల్సిన రిటైర్మెంట్ బకాయిలు, గ్రాట్యుటీ, కమ్యూటేషన్, జీపీఎఫ్, టీఎస్‌జీఎల్ఐ, సరెండర్ లీవ్, లీవ్ ఎన్‌కాష్‌మెంట్ ఇవన్నీ ఒక్కరూపాయి కూడా విడుదల కాకపోవడం ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. జీవితాంతం క్రమశిక్షణతో సేవ చేసిన ఉద్యోగులకు రిటైర్మెంట్ రోజునే ఇవ్వాల్సిన మొత్తాన్ని ఎటూ తేల్చకుండా నెలల తరబడి నిలిపి వేయడం అమానవీయం కాదా? ఈ మొత్తాలు గృహం నిర్మించుకోవడానికి, వైద్యచికిత్సకు, అప్పుల చెల్లింపులకు ఉపయోగపడతాయని ఆశించిన వృద్ధులు నేడు అప్పుల దెబ్బకు, ఈఎంఐల ఒత్తిడిలో, అనారోగ్యంతో, మానసిక వేదనతో కుమిలిపోతున్నారు. వృద్ధాప్యంలో ఇలాంటి అవమానకర పరిస్థితి ఎవరికి రాకూడదు. ఆవేదనలో ఒత్తిడి గురైన కారణంగా ఇప్పటి వరకు సుమారు 28మంది పెన్షనర్లు మరణించడం ఈ సమస్య భయంకర తీవ్రతను చూపుతుంది. అయినప్పటికీ




ప్రభుత్వం స్పందించకపోవడం మరణాల కంటే భయంకరమైన విషయం. పెన్షనర్ల జీర్ణించుకోలేకపోతున్నా రు. సేవలో ఉన్నప్పుడు ఉద్యోగుల కోసం పోరాడిన సంఘా లు, నేడు అదే పెన్షనర్ల సమస్యలపై నోరు విప్పకపోవడం ఘోర అవమానం. వారి డిమాండ్లు అధికారిక జాబితాల్లో కూడా లేకపోవడం పెన్షనర్లలో తీవ్ర వేదన కలిగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉద్య మం ఈ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా 2024మార్చి తర్వాత పదవీ విరమణ చేసిన వృద్ధపెన్షనర్లు జిల్లాల వారీగా ఐక్యమై రిటైర్డ్ ఎంప్లాయీస్ అసోసియేషన్ -తెలంగాణ (2024-25) రూపంలో రాష్ట్రస్థాయిలో బకాయిల సాధన సమితిని ఏర్పాటు చేశారు. వైద్య సమస్యలతో, వయస్సుతో బాధపడుతున్నా ప్రజాస్వామ్య పద్ధతిలోఎమ్మెల్యేలు, మంత్రులు, సీఎంఓ వరకు వినతిపత్రాలు సమర్పించారు. వాగ్దానాలకే పరిమితమై, అమలు మాత్రం కనిపించకపోవడం నిరాశ కలిగిస్తోంది. డిసెంబర్ 17 నాడు మనం పెన్షనర్లకుకృతజ్ఞత తెలియజేసే వేళ తెలంగాణలో వేలాదిపెన్షనర్లు తమ హక్కుల కోసం రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఉండటం ఎంత దురదృష్టకరం? జాతీయ పెన్షనర్స్‌డే సందేశం స్పష్టం చేస్తుంది. పెన్షన్ భిక్షకాదు హక్కుదేశ నిర్మాణానికి సేవ చేసిన పెద్దలను తల్లిదండ్రుల్లా గౌరవించి వారికి రావాల్సిన బకాయిలను వెంటనే అందించడమే నిజమైన మానవీయ పాలనకు నిదర్శనం. ప్రజాప్రతినిధులు తమ వేతనాలు, అలవెన్సులు నిలిపివేస్తే? ఒకరోజు కూడా తట్టుకోవటం కష్టం. అయితే వేలాది వృద్ధుల రిటైర్మెంట్ బకాయిలను ఆర్థికలోటు పేరుతో నిలిపివేయడం ఎంత వరకు న్యాయం? రెండు మూడు పెన్షన్లు తీసుకునే వారు ఉన్న చోట, ఒక్క పెన్షన్‌కూ నోచుకోని వృద్ధులకు రిటైర్మెంట్ బకాయిలు ఆలస్యం కావడం మానవత్వానికి ప్రశ్న. ప్రజాస్వామ్యంలో చట్టబద్ధంగా ఇవ్వాల్సిన బకాయిలను ఇవ్వ కపో వడం వల్ల పెన్షనర్ల మరణాలకు ప్రభుత్వం బాధ్యత వహించాల్సిన పరిస్థితి నెలకొంటోంది. జాతీయ పెన్షనర్స్ డే సందేశాన్ని గౌరవించాలంటే రిటైర్మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలి. ప్రభుత్వం మాటలు కాదు? కార్యా చరణ చూపాలి. ●

# కనురెప్పలే కాటేస్తే కాపెవ్వరు కంటికి!

పూసాల సత్యనారాయణ

ప్రజా ప్రతినిధులే ప్రభుత్వ భూములు ఆక్రమించితే ప్రజలకు రక్షణ సంక్షేమం ఇంకెక్కడా? హైదరాబాద్ జిహెచ్ఎంసి పరిధిలోని చెరువులు పార్కులు, లేఅవుట్‌లోని ఖాళీస్థలాలు, ఆటస్థలాలు, నాలాలు, రహదారులు, ఫుట్‌పాత్‌లు, క్రమేణా ఆక్రమణలకు గురై ప్రజానీకానికి నష్టంజరుగుతూఉంటే పాలకులు బాహుబలి సినిమాలా చూస్తున్నారా? రాజకీయాలకు అతీతంగా చెప్పాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రాను ఏర్పాటు చేసి' డేర్‌అండ్ డైనమిక్ లీడర్'అనిపించుకున్నారు. నీతి నిజాయితీగా పనిచేసి రాష్ట్రపతి గ్యాలంటరీ అవార్డ్ తీసుకున్న రంగనాథ్ గారిని హైడ్రా కమిషనర్ నియమించడం హర్షించదగిన విషయం. హైదరాబాద్ ప్రభుత్వ భూములకు రక్షణ కవచంగా పనిచేస్తుందని ప్రసార మాధ్యమాలు చేసే రుజువు చాలదా! రాజకీయ ఒత్తిడిలకు లొంగకుండా 50,000 కోట్లు విలువైన ప్రభుత్వ భూములను ఆక్రమణ దారుల నుండి తిరిగి స్వాధీనం చేసుకోవడం అంటే చరిత్ర తిరిగి రాసినట్లే కదా! ఫిర్యాదులు రాగానేవెంటనే స్పందించి చర్యలు చేపట్టే ఉన్నతాధికారులు జల్లెడ పట్టినా కనబడ్డారా! ఒక్క రంగనాథ్ హైడ్రా కమిషనర్ తప్ప. ప్రభుత్వ ఖజానా ఖాళీ చేసే వారేకాని ఆదా చేసి ప్రజా సంక్షేమాలకు ఖర్చు పెట్టే పాలకులు ఉంటే ఒట్టు. అప్పులు చేసిగ్యారంటీ పథకాలు కూడా అమలు చేయని రాష్ట్ర ప్రభుత్వాలు ఎందుకు? నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటడానికేనా? తళుకు బెళుకు ఉన్నతాధికారులు ఎంత మంది ఉంటే ఏమి లాభం? కొరడా ఝుళిపించి ప్రభుత్వానికి ఆదాయం తెచ్చి పెట్టడం ఒక్కటే కాదు నీటి కొరత తీర్చుకుంటూ వరద ముప్పు నుండి కాపాడు దృశ్యాలు కొనియాడదగినవికాదా? ప్రకృతిని కొల్లగొట్టే వారే కాని దానికి పాలిచ్చి పెంచిపోషించే వారేరి? రక్షించే వారు ముక్కోటి దేవతలు కళ్ళముందు కదలాడే హైడ్రానే నండోయి ! అభివృద్ధి పేర కొండలు కోనలు, నదులు ధ్వంసం చేసేది ఎవరు? భూకంపాలు సునామీ సృష్టించే వారెవ్వరు? ప్రజోపకరమైన పనులు చేస్తుంటే రాజకీయాలకతీతంగా వెన్నుతట్టి ప్రోత్సహించే వారేరి? భారీ వర్షాల్లో వరదలు ముప్పు తప్పించిన ప్రభుత్వాలు ఉన్నాయా! హల్‌చల్ చేసి సైలెంట్‌గా ఉండే అధికారులే కదా ! అందుకే 'యాదర్థ వాది లోక విరోధి'



అన్నారు. బాల్ లింగంపల్లి, శ్రీనగర్ బస్తీ వాసులు ర్యాలీలుతీసి హైడ్రాకు అభినందనలు తెలుపుతూ ప్లకార్డులు ప్రదర్శించడం హైడ్రా విజయానికి సంకేతమే మరి ! వర్షంపడితే నడుం లోతు నీటిలో బస్తీని వరద ముంచెత్తేది. హైడ్రాకు ఫిర్యాదు చేయగానే వరద ముప్పు తప్పించి దశాబ్దాలుగా ఉన్న సమస్యను పరిష్కారం చేసినారని కాలని వాసులు హైడ్రా చర్యలను అభినందనలతో ముంచెత్తి దసరా దీపావళి సంబరాలు చేసుకున్నారే? స్థానిక ప్రజా ప్రతినిధులు వరద కాలువను ఆక్రమించి మళ్లించడం వలన వరదలు ఇంటిలోకి రావడంతో ఇబ్బంది పడ్డామని బాధితులు చెప్పడం స్థానిక నాయకులకు సిగ్గుచేటు కాదా ! హైదరాబాద్ శివారు ప్రాంతంలోని చెరువు కుంటలు, నాలాలు, కబ్జాల నుండి విముక్తి చేయడం ఎవరి తరం? వందల కోట్ల రూపాయల ప్రభుత్వ ఆక్రమణ భూములను విడిపించి తెలంగాణ కోటి రత్నాల వీణ మీటింది ఎవరు? ఆ ఘనత హైడ్రాకు కాక ఇంకెవ్వరికీ ? భాగ్యనగరానికి చెరువులు, కుంటలు అందమైన అలంకారం ఆకర్షణీయం కాదా ? గండిపేట మండలం మణికొండ మునిసిపాలిటీ పరిధిలోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో ఉన్న 1600 గజాల స్థలంలోని పార్కును ఆక్రమణ నుండి విముక్తి చేయిస్తే స్థానికుల కళ్లలో ఆనందం వెల్లివిరియలేదా ? ఆక్రమణ దారుల గుండెల్లో రైళ్ల పరుగులు తీయించింది హైడ్రానే కదా! ర్యాలీలు ప్రదర్శనలతో హైడ్రా పై దుష్ప్రచారాన్ని తిప్పి కొట్టింది ప్రజలే కదా ? చెరువులు, కుంటలు, కబ్జా చేసుకొని వ్యాపారం చేసే బడా బాబులు వరద ముంపునకు కారణం కాదా ?వారిని దేశద్రోహులు అనవచ్చా ! భారత శిక్షా స్మృతి ప్రకారం ఏ నేరం కింద పరిగణించవచ్చు? కఠిన శిక్షలకు దుబాయ్‌లోని రాజుల వద్దనేర్చుకోవాలి. పేదలు మాత్రం బఫర్ జోన్‌లోనే గుడిసెలు వేసుకొని చెరువులను ఏడిపించడం ఎందుకు? వారికి మద్దతుగా రాజకీయ నాటకాలుచేసే పార్టీలు మాత్రం అధికారంలో ఉన్నప్పుడు చేసిన నిర్వాకంఏమి? బతుకమ్మకుంట, తమ్మిడి కుంట, నల్లచెరువు, సున్నం చెరువులకు జీవంపోసి పూర్వవైభవానికి దారులు చూపింది 'హైదరాబాద్ డిసాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్స్ ప్రొటెక్షన్ ఏజెన్సీ'కాదా ? చెరువు ,కుంటలు నిండు కుండాలా ఉండాలి. బతుకమ్మ బోనాల పండుగలు మత్తడి దుంకాలి. దీపావళి దసరాలు గుస్సాడి నాట్యం చెయ్యాలి. రంజాన్, క్రిస్టమస్ ప్రార్థనలు ఆకాశంలో మార్మోగాలి. మూసినదీ మురుగు వాసన లేక మురిసి మురిసి పోవాలి. హైడ్రా అంటే అభయహస్తమే నండోయి! హై డ్రామా మాత్రం కాదండోయ్ ! ●

గుంటూరు వార్త






# సుపరిపాలన... సుస్థిరాభివృద్ధి...

## సంక్షేమం ఎజెండాగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ 18 నెలల పాలనపై సమీక్ష...

**గుంటూరు, డిసెంబర్ 16, ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షించుకుని.. లక్ష్యాలకు అనుగుణంగా పని చేసేలా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో బుధవారం ఉదయం 10 గంటలకు 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం కానుంది. తొలి రోజు సీసీఎల్ఏ స్వాగతోపన్యాసంతో మొదలు కానున్న కలెక్టర్ల కాన్ఫరెన్సులో పరిపాలనకు సంబంధించిన కీలకాంశాలపై సీఎం చంద్రబాబు జిల్లాల కలెక్టర్లకు, ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేయనున్నారు. సుపరిపాలనసుస్థిరాభివృద్ధిసంక్షేమం అజెండాగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, అభివృద్ధి లక్ష్యాలు వంటి వాటిపై తొలి రోజు సమావేశంలో కీలక చర్చ జరగనుంది. దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లు ఆయా రంగాల్లో ఎలా పని చేయాలనే విషయమై సీఎం సూచనలు చేయనున్నారు. అలాగే వివిధ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమల్లో ప్రజల సంతృప్త స్థాయి ఏ మేరకు ఉందనే అంశం పైనా తొలి రోజు సమావేశంలో సీఎం సమీక్షించనున్నారు. అలాగే ఇఆఫీస్, ఫైళ్ల పరిష్కారం, ప్రజా ఫిర్యాదులు, డేటా డ్రివెన్ గవర్నెన్స్ వంటి అంశాలపై ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఇక కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై ప్రభుత్వం పూర్తి స్థాయి ఫోకస్ పెట్టింది. ఈక్రమంలో పథకాల అమలు ఏ విధంగా జరుగుతోంది... కేంద్ర నిధులను ఏ మేరకు వినియోగించారు... వీటికి సంబంధించిన యూసీలు ఆయా శాఖలు ఎంత వరకు జారీ చేశారనే అంశంపై సీఎం సమీక్షించనున్నారు. దీంతోపాటు పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలు... వాటిని అమలు చేసే అంశంపై జిల్లా కలెక్టర్లు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. సంక్షేమం ద్వారా సాధికారత సూపర్ సిక్స్ అమలు వంటి అంశాలపై సమీక్షతో తొలి రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగియనుంది.సక్సెస్ స్టోరీస్... బెస్ట్ ప్రాక్టీసెస్... వివిధ జిల్లాల్లో ఉత్తమ పద్ధతులు అవలంభించిన జిల్లాల కలెక్టర్లు రెండో రోజైన గురువారం ఉదయం ప్రజెంటేషన్లు ఇవ్వనున్నారు. అలాగే స్వర్ణ ఆంధ్ర 2047 - పది సూత్రాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి వంటి అంశాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. దీంతో పాటు... రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో కీలకమైన రెవెన్యూ, ఆదాయార్జన శాఖలపై కీలక చర్చ జరగనుంది. మధ్యాహ్నం నుంచి శాంతి భద్రతలపై సీఎం సమీక్షించనున్నారు. ఈ సమావేశంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోం కార్యదర్శి విశ్వజిత్ సహా వివిధ జిల్లాల ఎస్పీలు పాల్గొననున్నారు. చివరిగా ముఖ్యమంత్రి ఉపన్యాసంతో రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగియనుంది.

**కలెక్టర్లకు దిశా నిర్దేశం చేయనున్న సీఎం చంద్రబాబు**
**5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ సమావేశానికి సర్వం సన్నద్ధం**
**నూతన లక్ష్యాలు, కార్యాచరణపై ముఖ్యమంత్రి మార్గదర్శనం**
**శాంతి భద్రతలపై రెండో రోజున ఎస్పీలతో**
**చర్చించనున్న సీఎం చంద్రబాబు**





కొత్తగా నియామకమైన కానిస్టేబుళ్లకు మంగళగిరి 6వ బెటాలియ్ పరేడ్ గ్రౌండులో నియామక పత్రాల అందజేత కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, హోంమంత్రి వంగలపూడి అనిత (గుంటూరు-ప్రభాతవార్త ప్రతినిధి)

# ఏఎన్‌యులో సోలార్ టెస్టింగ్ ల్యాబ్

## - త్వరలో ఏర్పాటుకు సన్నాహాలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు16, ప్రభాతవార్త: ఏఎన్‌యులో త్వరలో సోలార్, ఎలక్ట్రికల్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు కానుంది. ఈల్యాబ్ ఏర్పాటుకు నేషనల్ అక్రిడిటేషన్ బోర్డ్ ఫర్ టెస్టింగ్ అండ్ కలిబిరేషన్ లేబొరేటరీస్ (ఎన్‌ఏబిఎల్) అనుమతికి వర్సిటీ దరఖాస్తు చేయనుంది. ఈ టెస్టింగ్ ల్యాబ్ ద్వారా సోలార్, ఇన్వర్టర్, ఎయిర్ కండీషనర్ వంటి అన్ని రకాల ఎలక్ట్రికల్ మెషీన్‌ల టెస్టింగ్ చేసేందుకు వినియోగించనున్నారు. ల్యాబ్ ఏర్పాటు తరువాత ఆయా సంస్థలు ఏఎన్‌యులో



సర్టిఫై చేయించుకోవచ్చు. ల్యాబ్ ఏర్పాటులో ప్రభుత్వం కూడా భాగస్వామ్యం కానున్నట్లు సమాచారం. ఏఎన్‌యుతో ప్రభుత్వం ఎంఓయు కుదుర్చుకుని ల్యాబ్‌ను ఏర్పాటు చేస్తారు. టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభించిన తరువాత వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల ట్రిపుల్ ఈ విభాగంలోని ఫ్యాకల్టీ, టెక్నికల్ అసిస్టెంట్‌లకు సర్టిఫికేషన్ కోసం ప్రత్యేక తర్ఫీదు ఇచ్చి వారితో ల్యాబ్ నిర్వహణ చేయనున్నారు. దీనికోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక ఫండ్‌ను కేటాయించే అవకాశాలున్నాయి. ఇది ఏర్పాటైతే వర్సిటీకి ఒక మకుటంగా మారుతుందనడంలో సందేహం లేదు. ఇప్పటికే ఏఎన్‌యులో రూఫ్‌టాప్ సోలార్ ఏర్పాటుతో రికార్డు నెలకొల్పింది. రిన్యూవబుల్ ఎనర్జీకి ప్రత్యేక కేంద్రంగా నిలిచింది. రాష్ట్రస్థాయిలో అవార్డులతో పాటు రివార్డులను కూడా సొంతం చేసుకుంది. సోలార్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటైతే ఇంజనీరింగ్ కళాశాల పేరు మరింత ఇనుమడించనుంది. ఇటువంటి ప్రతిష్టాత్మక ల్యాబ్ ఏర్పాటు ద్వారా ఉపాధి కూడా దొరికే అవకాశం ఉండనుంది. త్వరలో సోలార్ టెస్టింగ్ ల్యాబ్ ఏర్పాటు చేస్తామని ఇన్‌చార్జ్ రిజిస్ట్రార్ ఆచార్య జి.సింహాచలం సోమవారం ఇంజనీరింగ్ కళాశాలలో ప్రకటించారు.

## ఏఎన్‌యు పీజీ పరీక్షల ఫీజు గడువు పెంపు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు16, ప్రభాతవార్త: ఏఎన్‌యు పరిధిలో పీజీ కోర్సుల మొదటి సెమిస్టర్ పరీక్షలకు ఫీజు చెల్లించే గడువు తేదీని పొడిగించినట్లు సిఇ ఆలపాటి శివప్రసాదరావు ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులైన విద్యార్థులు 2026 జనవరి 8వ తేదీలోగా నిర్ణయించిన ఫీజును చెలించాలన్నారు. ఫిబ్రవరి 10వ తేదీ నుంచి పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఎంఏ, ఎంఎస్‌సి, ఎంహెచ్‌ఆర్‌యం, ఎంకాం, ఎంబిఏ, ఎంసిఏ, ఎంఎల్‌ఐఎస్‌సి, ఎంయిడి, ఎంబిఏ(ఐబి) రెండేళ్ళ కోర్సు ఎంఎస్‌సి నానోటెక్నాలజీ రెండేళ్ళ కోర్సు, ఎంఏ పబ్లిక్ పాలసీ 1వ సెమిస్టర్, ఎంఎస్‌సి నానో టెక్నాలజీ 5ఏళ్ళ కోర్సు 1/5, 4/1 కోర్సులకు పరీక్షలు నిర్వహిస్తామని వెల్లడించారు. ఇంటర్నల్స్, ప్రాక్టికల్స్ మార్చి 10వ తేదీలోగా పంపాలన్నారు.

**ఎల్ఎల్‌బి పరీక్షల షెడ్యూల్:** ఏఎన్‌యు పరిధిలో 3ఏళ్ళ ఎల్ఎల్‌బి కోర్సు 3వ సెమిస్టర్, 5ఏళ్ళ ఎల్ఎల్‌బి 3,7 సెమిస్టర్ పరీక్షల షెడ్యూల్‌ను సిఇ విడుదల చేశారు. విద్యార్థులు ఈనెల 20లోగా ఫీజు చెల్లించాలని, రూ.100 అపరాధంతో 22వ తేదీలోగా చెల్లించవచ్చునని పేర్కొన్నారు. 2026 జనవరి 20 నుంచి పరీక్షలు జరుగుతాయని వెల్లడించారు.

## పల్లెటూరి ప్రజల జీవన విధానంపై క్షేత్రస్థాయి అధ్యయనంలో ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు

గుంటూరు విద్య డిసెంబర్ 16 ప్రభాతవార్త: గ్రామీణ ప్రజల మెరుగైన జీవన ప్రమాణాలకు శాస్త్రీయ ఆలోచనలు, ఆధునిక సాంకేతిక విధానాలు అత్యవసరమని, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలకు తోడుగా సాంకేతిక అవగాహన, నూతన ఆవిష్కరణలను గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లడంలో విద్యార్థులు కూడా తమ సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు పిలుపునిచ్చారు. కళాశాలలోని 8 ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల



ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక శిబిరంలో భాగంగా నాలుగవ రోజు మంగళవారం నాడు ఎన్.ఎస్.ఎస్ వాలంటీర్లు ఓబులనాయుడు పాలెం, పొత్తూరు, యనమదల, చౌడవరం, కొండెపాడు, కోయవారి పాలెం, బొర్రావారి పాలెం, తిక్కిరెడ్డి పాలెం, తదితర గ్రామీణ ప్రాంతాల ప్రజల జీవన విధానాన్ని సమగ్రంగా అధ్యయనం చేయాలనే లక్ష్యంతో క్షేత్రస్థాయిలో విస్తృత పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా రైతులు, పాడి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, ఆధునిక సాంకేతికత, డిజిటల్ సాధనాలు, స్మార్ట్ వ్యవసాయ విధానాల వినియోగం ద్వారా ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచుకునే మార్గాలపై అవగాహన కల్పించారు. అలాగే పాడి పరిశ్రమలో యాంత్రీకరణ, సాంకేతిక పరిష్కారాల ప్రాముఖ్యతను వివరించారు.గ్రామీణాభివృద్ధిలో యువత పాత్రతో పాటు సాంకేతికత ప్రాధాన్యత అత్యంత కీలకమని కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని తెలిపారు.
విద్యార్థులకు ఈ తరహా క్షేత్రస్థాయి అధ్యయనాలు సమాజ హితానికి దోహదపడటమే కాకుండా, వారి విజ్ఞానం, సామాజిక బాధ్యతను మరింత పెంపొందిస్తాయని కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్, అకడమిక్ ఆర్ డి డైరెక్టర్ డా. కె. రవీంద్ర, డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా. ఎన్.వి. శ్రీనివాస రావు, ఎన్.ఎస్.ఎస్ యూనిట్ల కోఆర్డినేటర్లు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## అడ్డంకులు అధిగమించి ఎస్పీబి విగ్రహావిష్కరణ...

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 16,ప్రభాతవార్త : హైదరాబాద్ రవీంద్రభారతి ఆవరణలో గానగంధర్వుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ పట్ల తెలంగాణా వాదుల నుండి ఎన్ని అభ్యంతరాలు ఎదురైనా ఆ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదంగా ముగించిన తెలంగాణా ప్రభుత్వాన్ని అవగాహన సంస్థ అభినందించింది.సంగీత ప్రపంచంలో రారాజుగా పాటల పల్లకీలో నెలరాజుగా అమరగాయకుడిగా ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం అందరి గుండెల్లో సుస్థిరస్థానం ఏర్పరచుకున్నారని ఈ సందర్భంగా అవగాహన సంస్థ నివాళులర్పిస్తుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అమరావతి రాజధాని ప్రాంతంలో ఘంటసాల,ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం విగ్రహాలను ఏర్పాటు చేయాలని అవగాహన సంస్థ విజ్ఞప్తి చేసింది.

## గుంటూరు నగర అభివృద్ధి పై అంబటి రాంబాబు అండ్ కో దుష్ప్రచారం మానాలి: ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు నగరంలో నిర్మాణంలో ఉన్న ఆర్ఓబి (రైల్వే ఓవర్ బ్రిడ్జ్) అంశం పై అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి వైసీపీ నేతలు కావాలనే దుష్ప్రచారం చేస్తూ ప్రజల్లో అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను ఉద్దేశించి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలను



ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్రంగా ఖండించారు. అంబటి రాంబాబును ప్రజలు మిమ్మల్ని సత్తెనపల్లిలో ఫుట్ బాల్ లాగా తంతే గుంటూరులో వచ్చి పడి, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ను విమర్శించటం చూసి అంబటి రాంబాబు రాజకీయ మనుగడ కోసం ఈ రకమైన వ్యాఖ్యలు చేస్తున్నారని ఎమ్మెల్యే గళ్ళా మాధవి మండిపడ్డారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ... గుంటూరు శంకర్ విలాస్ బ్రిడ్జి వద్ద మూడురోజుల క్రితం అంబటి రాంబాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి, డైమండ్ బాబు వంటి వైసిపి నేతలు మా మీద బురద జల్లి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తున్నారని విమర్శించారు. ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో ఏం చేశారో ప్రజలు చూసే వారిని 11 సీట్లకే పరిమితం చేసారని, కానీ తాము ఒకటిన్నర సంవత్సరంలోనే అభివృద్ధిలో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాం" అని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు.

**..అంబటి రాంబాబు వ్యాఖ్యలపై స్పందిస్తూ.....** గుంటూరు నగరంలో ఉన్న ఎమ్మెల్యేలు డమ్మీలు అని అంబటి విమర్శించారని, కానీ ..తాము అభివృద్ధి డైనమైట్‌లాగా మీ గుండెల్లో.., ..ప్రజల గుండెల్లో డైమండ్ లాగా.. నిలిచామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి స్పష్టం చేశారు. మేము మొదటి సారి ఎంపీ,ఎమ్మెల్యే,మేయర్ గా 18 నెలల్లో చేసిన అభివృద్ధి ఎంత, మీరు 5 ఏళ్లలో ఏమి చేశారో అంబటి రాంబాబు సూటిగా చెప్పాలని ఎమ్మెల్యే గళ్ళా మాధవి డిమాండ్ చేశారు.

## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ పై ప్రిన్సిపాల్స్, లెక్చరర్లకు అవగాహన సదస్సు

గుంటూరు విద్య, డిసెంబర్ 15 ప్రభాతవార్త : ఇంటర్మీడియట్ పరీక్షలు 2026 నిర్వహణపై ఇంటర్మీడియట్ బోర్డు గుంటూరు ఆర్ ఐ ఓ జి. సునీత అధ్యక్షతన గుంటూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల సమావేశ మందిరము నందు సోమవారం జిల్లాలోని వివిధ మేనేజ్మెంట్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్స్ కు లెక్చరర్లకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పరీక్షా కేంద్రాలకు



సంబంధించి డ్యూటీలు నిర్వహించబోయే వారికి వారి విధివిధానాలపై అవగాహన కల్పించారు. ఇటీవల ఇంటర్మీడియట్ పరీక్షల్లో వచ్చిన పలు నూతన అంశాలకు సంబంధించి కులంకుశంగా ఆర్ ఐ ఓ జి. సునీత వివరించారు. రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు నుంచి పి .రేఖ రాణి విచ్చేశారు. ముఖ్యఅతిథిగా గుంటూరు రీజనల్ జాయింట్ డైరెక్టర్ జె. పద్మ మాట్లాడుతూ నూతన విద్యా విధాన పాలసీ ల గురించి తెలియజేశారు. ఉత్తీర్ణత శాతాన్ని పెంచవలసిందిగా కోరారు. ఆర్ ఐ ఓ జి. సునీత మాట్లాడుతూ గుంటూరు జిల్లా నుండి ఈ ఏడాది ఇంటర్మీడియట్ పరీక్షలకు మొదటి సంవత్సరానికి సంబంధించి 35,480 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, ద్వితీయ సంవత్సరానికి సంబంధించి 33 వేల27 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ పరీక్షలకు సంబంధించి మొత్తం జిల్లా వ్యాప్తంగా 87 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఆయా పరీక్షా కేంద్రాల్లో ప్రాక్టికల్స్ ల్యాబ్స్ నందు పూర్తిస్థాయి మౌలిక వసతులు వనరులు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటు కూడా చేసినట్లు తెలిపారు. పరీక్షలు ఫిబ్రవరి 23 నుండి మార్చి 24వ తేదీ వరకు జరగనున్నట్లు ఆర్ ఐ ఓ జి. సునీత పేర్కొన్నారు.

## వివిఐటియు విద్యార్థులకు 'క్యూఎన్ఎక్స్' సాంకేతికతపై శిక్షణ



గుంటూరు విద్య, డిసెంబర్ 16, ప్రభాతవార్త: ప్రముఖ బహుళజాతీయ సంస్థ బాక్లె బెర్రీ విభాగం క్యూఎన్ఎక్స్ , పై స్వేర్ టెక్నాలజీపై వివిఐటియూ విద్యార్థులకు శిక్షణ అందించేందుకు అవగాహనా ఒప్పందం కుదుర్చుకున్నట్లు వివిఐటియూ ప్రొఛాన్సలర్ వాసిరెడ్డి మహదేవ్ తెలిపారు. ఈ ఒప్పందంలో భాగంగా క్యూఎన్ఎక్స్ డైరెక్టర్ వీర్ బీ.డి. సీనియర్ ఇంజనీర్ మేనేజర్ రామ్ సుధీర్, ప్రోగ్రాం డైరెక్టర్ దశరథ్ వివిఐటియూను సందర్శించి విద్యార్థులకు క్యూఎన్ఎక్స్ సాఫ్ట్వేర్ డెవలప్మెంట్ ప్లాట్ఫామ్లపై నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్యూఎన్ఎక్స్ డైరెక్టర్ వీర్ బి.డి , వివిఐటియూ రిజిస్ట్రార్ డా++ వై. మల్లికార్జునరెడ్డి. అకడమిక్ డీన్ డా++ కె.గిరిబాబు, ప్లేస్మెంట్ డైరెక్టర్ ఎ.వెంకటేష్, ఈసీఈ విభాగాధిపతి డా఼ ఎమ్.వై. భానుమూర్తి, ప్రోగ్రామ్ కోర్డినేటర్ కె.రవికుమార్ ,అధ్యాపకులు పాల్గొన్నారు.

## జాస్పర్ ఇండస్ట్రీస్ నూతన ప్రారంభం

గుంటూరు ఈస్ట్ క్రైమ్, డిసెంబర్ 16, ప్రభాతవార్త: ప్రముఖ వాహన ఉత్పత్తిదారులైన టాటా మోటార్స్ ఆథరైజ్డ్ డీలర్ జాస్పర్ ఇండస్ట్రీస్ నూతన కార్ షోరూమ్ జెకెసి రోడ్డు లోని ఆర్టీవో ఆఫీస్ వద్ద జయంతి నగర్ లో టాటా కార్ సేల్స్ షోరూమ్ మరియు సర్వీస్ సెంటర్ ను టాటా మోటార్స్ సేల్స్ రీజినల్ మేనేజర్ గోపికృష్ణ గోపు సోమవారం రోజున ప్రారంభించారు, జాస్పర్ మేనేజింగ్



డైరెక్టర్ బాడిగ సుమంత్ మాట్లాడుతూ జయంతి నగర్ మరియు తదితర చుట్టుపక్కల పరిసర ప్రాంతాల వినియోగదారులకు అందుబాటులో ఉండే విధంగా నూతన టాటా కార్ షోరూమ్ ను ప్రారంభించామన్నారు, ఈ సందర్భంగా కార్లపై ఆకర్షణీయమైన ఆఫర్లను అందించనున్నట్లు ఈ తెలిపారు, ఈ కార్యక్రమంలో టాటా మోటార్స్ ప్రతినిధులు సంస్థ డైరెక్టర్ పి.వీ.సత్యనారాయణ రావు, టీ.ఎస్.ఎం ఎన్.కార్తీక్,దీపక్, సీఈవో సంజీవరావు, బిజినెస్ అడ్వైజర్ ఉమా మహేష్, ఇన్ఫ్రా హెడ్ కృష్ణ, కుమార్ పంప్స్ ఎండి సుబ్రహ్మణ్యం, పారిశ్రామికవేత్తలు,వినియోగదారులు, ఫైనాన్సియర్స్ తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను కలిసిన యు.ఎస్. కాన్సుల్ జనరల్ లారా విలియమ్స్ ప్రతినిధుల బృందం

## 100 రోజుల ప్రణాళిక విషయంలో తేడా వస్తే సహించేది లేదు

### డిఇఓ డాక్టర్ షేక్ సలీం బాషా

గుంటూరు విద్య డిసెంబరు 16 ప్రభాతవార్త : గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం భాష గుంటూరు సిటీలోని డాక్టర్ పి పి డి మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ సంజీవనగర్, జలగం రామారావు మున్సిపల్ కార్పొరేషన్ హై స్కూల్ లలో మంగళవారం ఆకస్మిక సందర్శన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా



పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న స్లిప్ టెస్ట్ పేపర్లను తనిఖీ చేశారు .100 రోజుల ప్రణాళిక విషయంలో తేడా వస్తే సహించేది లేదని డిఇఓ ఆయా ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పక్క షెడ్యూల్ ప్రకారం అమలు కావాలని పదో తరగతి విద్యార్థులు అందరూ నూరు శాతం పరీక్షలు రాసే విధంగా చూడాలని మూల్యాంకనం చేసి రిసల్ట్ ఇచ్చి అత్యధిక మార్కులు పొందిన విద్యార్థులను అభినందించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ విషయంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులతో సఖ్యతగా ఉండి పక్కాగా 100 రోజుల ప్రణాళిక అమలయ్యే విధంగా చూసుకోవాలన్నారు. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో గుంటూరు జిల్లా రాష్ట్రంలోనే ముందంజలో ఉండే విధంగా ఉపాధ్యాయులందరూ సమాఖ్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు .ఈ సందర్భంగా విద్యార్థుల హాజరును పరిశీలించారు. కార్యక్రమంలో గుంటూరు మండల విద్యాశాఖ అధికారి ఎస్ ఎం ఎం అబ్దుల్ కుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో పొట్టి శ్రీరాములు వర్ధంతి




గుంటూరు విద్య, డిసెంబర్ 13, ప్రభాతవార్త : గుంటూరు స్థానిక ఆర్ అగ్రహారం శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద గల అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి సోమవారము అవోపా అధ్యక్షులు కేవీ బ్రహ్మం ఆధ్వర్యంలో అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి కార్యక్రమము జరిగినది. ముందుగా సభికులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పాలాభిషేకం నిర్వహించి, పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అవోప అధ్యక్షులు కేవీ బ్రహ్మం , ట్రెజరర్ మహంకాళి శ్రీనివాసరావు, మద్ది సాయి రమేష్, రవికుమార్, నారాయణ, రామకృష్ణ కోసుధాకర్,టిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## గంగాధరరావుకు ఎఫ్ఏసి హోదా..!

### - సిద్ధమవుతున్న దస్త్రం?!

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు16, ప్రభాతవార్త: ఏఎన్‌యుకు ఎఫ్ఏసి (ఫుల్ అడిషినల్ ఛార్జ్) వైస్ ఛాన్సలర్‌గా ఆచార్య కె.గంగాధరరావు పేరుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుందని సమాచారం. ఏఎన్‌యుకు జూలై 2024 నుంచి గంగాధరరావు ఇన్‌చార్జ్ వీసిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది అక్టోబరు 8వరకు ఆయన ఆ పదవిలో ఉన్నారు. ఇదే తేదీన యూపిలోని బిహెచ్‌యులో ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆచార్య ఎస్.వి.సత్యన్నారాయణ రాజును రెగ్యులర్



వీసిగా నియమించారు. ఇప్పటి వరకు ఆయన బాధ్యతలు చేపట్టలేదు. ఈక్రమంలో అక్టోబరు 24వ తేదీ నుంచి మళ్ళీ ఇన్‌చార్జ్ వీసిగా నియమిస్తు ఉన్నత విద్యాశాఖ లెటర్ ఇచ్చింది. నూతన వీసి బాధ్యతలు తీసుకునే వరకు ఇన్‌చార్జ్‌గా కొనసాగాలని లేఖలో పేర్కొన్నారు. అప్పటి నుంచి ఆయన విధులు నిర్వహిస్తున్నారు. నూతన వీసి రాక ఆలస్యం కానుండటంతో ఎఫ్ఏసి హోదా కోసం వర్సిటీ దస్త్రం సిద్ధం చేస్తున్నట్లు తెలిసింది. ఎఫ్ఏసి హోదా వస్తే వర్సిటీ అభివృద్ధికి సంబందించిన పలు కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంటుంది. అక్టోబరు 24వ తేదీనే ఎఫ్ఏసి హోదా వస్తుందని అందరు భావించారు. కానీ ఇన్‌చార్జ్ హోదా మాత్రమే ఇచ్చారు. ప్రస్తుతం వర్సిటీలో అభివృద్ధి, కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం లేకపోవడంతో చాలా వరకు పనులు పెండింగ్‌లో పడ్డట్లు తెలిసింది. దీంతో వర్సిటీ పాలనాధికారులు ఎఫ్ఏసి వీసిగా గంగాధరరావు పేరును ఖరారు చేయాలని కోరనున్నట్లు సమాచారం. 18నెలలుగా ఆయన విధులు నిర్వహిస్తుండటం కూడా కలిసొచ్చే అంశం. ఏఎన్‌యుకు ఎఫ్ఏసి వీసిగా వచ్చేందుకు ఉన్నత విద్యామండలిలోని ఓ అధికారి ప్రయత్నాలు చేస్తున్నట్లు వర్సిటీలో చర్చజరుగుతుంది. ఇప్పటికే ఉన్నత విద్యామండలి వైస్ ఛైర్మన్‌గా ఉన్న ఆచార్య ఎస్.విజయ భాస్కరరావును డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీకి ఇన్‌చార్జ్ వీసిగా నియమించారు. ఇదే ఉదాహరణగా తనకు కూడా ఇవ్వాలని కోరుతున్నట్లు సమాచారం. అలాగే ఏఎన్‌యులో గంగాధరరావుకు అవకాశం ఇవ్వాలని ఆయన అనుచరులు సంప్రదింపులు చేస్తున్నారు. వీరెవరు కాకుండా తెరమీదికి కొత్తపేర్లు కూడా వచ్చాయి. ఏడాదిలోగా ఉద్యోగ విరమణ చేయనున్న ఓ ప్రొఫెసర్ కూడా ఎఫ్ఏసి కోసం యత్నిస్తున్నారు. నూతన వీసి రాక ఏమోగానీ అధికారుల పదవులకు ఢోకా లేకుండా పోయిందని, వారిలో కొందరి విధుల నిర్వహణపై ప్రభుత్వానికి కూడా పిర్యాదులు అందాయని తెలిసింది. ఆయన కూడా ఎఫ్ఏసి కోసం సిద్ధమౌతున్నట్లు వినికిడి. ఇన్‌చార్జ్‌గా ఉన్న గంగాధరరావును ఎఫ్ఏసి హోదా ఇచ్చి కొనసాగించాలా? లేక మరొక ప్రొఫెసర్‌కు అవకాశం కల్పిస్తారా ! అనేది తెలియాల్సి ఉంది.

# అంతర్రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్

## రూ. 5.55 లక్షలు విలువైన సొత్తు స్వాధీనం

చిలకలూరిపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా పోలీసుసూపరింటెండెంట్ బి. కృష్ణారావు ఆదేశాల మేరకు, నరసరావుపేట డి.ఎస్.పి. శ్రీ ఎం. హనుమంతురావు పర్యవేక్షణలో చిలకలూరిపేట పట్టణ పోలీసులు ఒక అంతర్రాష్ట్ర దొంగల ముఠాను అరెస్టు చేశారు. ఈ ముఠా అరెస్టుకు సంబంధించిన వివరాలను డి.ఎస్.పి. హనుమంతురావు విలేకరుల సమావేశంలో తెలియజేశారు.



చిలకలూరిపేట టౌన్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 370/2025 కింద కేసు నమోదైన భైరా సుజాత ఇంటి దొంగతనంలో ఈ ముఠా నిందితులుగా ఉన్నారు. ఉత్తరాఖండ్, హర్యానా, ఉత్తరప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలకు చెందిన ఐదుగురు వ్యక్తులను చిలకలూరిపేటలోని గుర్రాల చావిడి, వేలూరు డొంకలో పాత బాలాజి సినిమా హాల్ దగ్గర డిసెంబర్ 15, 2025 మధ్యాహ్నం 2.15 గంటల సమయంలో అరెస్టు చేశారు. అరెస్ట్ అయిన వారిలో నూర్ హసన్ , నోసద్ మిన్నా యామిన్ , అబ్దుల్ గఫ్ఫార్ మరియు సాహుల్ సాహుల్ జబ్బార్ ) ఉన్నారు. సాహుల్ సాహుల్ జబ్బార్, అల్లుడు. ఇతను చిలకలూరిపేట టౌన్‌లో వెల్డింగ్ పనులు చేసుకుంటూ నివాసం ఉంటున్నాడు. పలాస కోర్టులో వాయిదాలు ఉండటం వల్ల 1 మరియు 4 లు చిలకలూరిపేటకు వచ్చి, 5 వద్ద బస చేసి, 2, 3 లను రప్పించుకుని ఈ దొంగతనానికి పాల్పడ్డారు. నవంబర్ 28, 2025 అర్థరాత్రి 11:30 గంటల సమయంలో పిర్యాది ఇంటి తాళాలు పగులగొట్టి, బీరువా తాళాలు పగులగొట్టి సుమారు 21 సవర్ల బంగారు వస్తువులు, 10 వాచీలు, రెండు వెండి చైన్లు, మరియు రూ. 1,00,000/ నగదుతో సహా మొత్తం రూ. 5,55,000/ విలువైన సొత్తును దొంగిలించారు. ఈ దొంగల ముఠాపై హర్యానా, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, బీహార్, ఒడిశా, ఆంధ్రప్రదేశ్‌తో సహా వివిధ రాష్ట్రాలలో కేసులు నమోదై ఉన్నాయని డి.ఎస్.పి. తెలిపారు. అరెస్టు చేసిన నిందితుల నుండి దొంగిలించబడిన వస్తువులు మరియు నేరానికి ఉపయోగించిన ఇనుప రాడ్, స్క్రూడ్రైవర్, హ్యాండ్ గ్లాస్ లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసు దర్యాప్తులో ముఖ్యపాత్ర వహించిన చిలకలూరిపేట అర్బన్ సీఐ పి. రమేష్ , ఎస్సై హజరత్తయ్య, సిబ్బందివై. శ్రీనివాస్,ఎస్. వణు కుమార్,వి. హరీష్,కె. శ్రీరాములు,వి. నారాయణ రావు, జి. జాన్ బాబు, కె. శివ కృష్ణ,షేక్ జాన్ బాషా,మరియు ఇతర సిబ్బందిని డి.ఎస్.పి. అభినందించారు.

## సీనియర్ నేత ఈదర బ్రహ్మానందంకు ఘననివాలి



చిలకలూరిపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త: చిలకలూరిపేట మండలం వేలూరు గ్రామ సీనియర్ నాయకులు ఈదర బ్రహ్మానందం సోమవారం రాత్రి మృతిచెందారు. ఈ విషయం తెలుసుకొని వారి స్వగృహం వద్ద ఉన్న పార్థీవ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేసిన శాసనమండలి సభ్యులు మర్రి రాజశేఖర్ .. ఈ కార్యక్రమంలో వారి వెంట నార్నె హనుమంతరావు , చింతల వెంకటేశ్వర్లు , కూనంనేని బసవయ్య, కూనంనేని రమేష్ , కట్ట బుల్లిస్వామి తదితరులున్నారు.

## తాతపూడి, బొప్పూడి గ్రామాల్లో 'పొలం పిలుస్తోంది'

చిలకలూరిపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త:తాతపూడి మరియు బొప్పూడి గ్రామాలలో వ్యవసాయ శాఖ వారు పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినారు. మండల వ్యవసాయ శాఖ అధికారి సిహెచ్ సరిత గారు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ, రైతులు ఎవరు కూడా బ్లాక్ బర్లి పొగాకు సాగు చేయరాదని, వైట్ బర్లీ కూడా అగ్రిమెంట్ ఉంటేనే సాగు చేసుకోవాలని తెలిపారు. క్షేత్రస్థాయిలో రైతులకు విత్తన శుద్ధి చేసుకునే విధానాన్ని వివరించారు.



అలాగే మొక్కజొన్న వేసుకున్న రైతులకు ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం కాండం తొలుచు పురుగు మరియు కత్తెర పురుగు ( గొంగళి పురుగు ), అవకాశం ఉంది అని కాండం తొలుచు పురుగు నివారణ మరియు సస్యరక్షణ చర్యలు వివరిస్తూ పురుగు తక్కువ మొక్కల్లో గమనించినట్లయితే ఆశించిన మొక్కలను పీకి వెంటనే నాశనం చేసుకోవాలని,ఎర్ర పంటగా జొన్న పైరుని మూడు నాలుగు వరుసల్లో మొక్కజొన్న చుట్టూ విత్తుకుంటే పురుగు జొన్నకు ఆకర్షింపబడుతుందని, కోలంత్రనిలిప్రోల్ 0.3 లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని అవసరమైతే పురుగు ఉధృత్తిని బట్టి 25 30 రోజుల మధ్య కార్బోఫిరా న్ 3జి గుళికలను ఎకరాకు మూడు కిలోలు చొప్పున ఆకుల సుడుల్లో వేసుకోవాలని తెలిపారు, అలాగే మరో నష్టపరిచే పురుగు కత్తెర పురుగు అని దీని నివారణకు గాను ఎకరానికి ఆరు లింగాకర్షణ బుట్టలు ఏర్పాటు చేసుకోవాలని గుడ్లను గమనించిన వెంటనే ఎకరానికి లిటర్ వేపనూనె ను పిచికారీ చేసుకోవాలని తొలి దశ గొంగళి పురుగులను నివారించడానికి ఎకరానికి 500 మిల్లీలీటర్ క్లోరోపైరిఫాస్ లేదా 400 మిల్లీలీటర్ కొనాల్ఫాస్ పిసికారి చేసుకోవాలి ప్రస్తుతం పైరు దశను బట్టి నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ ప్రవీణ్ గ్రామ వ్యవసాయ సహాయకులు నాగరాజు, వెంకటేశ్వర్లు, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ కే కే జూనియర్ కాలేజ్ వార్షికోత్సవం

చిలకలూరిపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త: చిలకలూరిపేట పట్టణంలోని ఎస్ కే కే జూనియర్ కాలేజ్ వార్షికోత్సవం జరిగింది ఈ వార్షికోత్సవ సభకు శ్రీ చిలకలూరిపేట విద్యా సంఘం అధ్యక్షులు తేళంల సుబ్బారావు అధ్యక్షులు వహించారు సెకరెటరీ అండ్ కస్పాండెంట్ మైలవరం శివానంద్ కుమార్ ఉపాధ్యక్షులు డాక్టర్ కందిమల్ల సాంబశివరావు జాయింట్ సెక్రటరీ బేతంచెర్ల రామ కోటేశ్వరావు



పాల్గొన్నారు ముఖ్య అతిథి చాలా సుబ్బారావు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ విద్య విద్యార్థి దశలో కీలకమైనదని ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్ స్థాయిలో స్థాయిలో తమ లక్ష్యం ఏర్పరుచుకొని తన లక్ష్యాన్ని సాధించేందుకు విద్యార్థి దశలో ఇంటర్మీడియట్ విద్య కీలకమైనదని ప్రతి విద్యార్థి ఇంటర్మీడియట్ స్థాయిలో తమ లక్ష్యం ఏర్పరుచుకొని తన లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని కోరారు.. సభా అనంతరం విద్యార్థులు వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మరియు అధ్యాపకర సిబ్బంది పాల్గొన్నారు అనంతరం విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి .

## 'ప్రత్తిపాటి'ని మర్యాదపూర్వకంగా కలిసిన వందనదేవి



చిలకలూరిపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త: గ్రంథాలయ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం పుల్లారావును మర్యాదపూర్వకంగా కలిసిన వందన దేవి ..ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ గా భీమనేని వందన దేవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావుని క్యాంపు కార్యాలయం నందు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా నూతనంగా గ్రంథాలయ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన వందన దేవిని పుల్లారావు అభినందించారు..

## ఉపాధి హామీ పథకం రద్దు చేయడం వ్యవస్థకు తీరని నష్టం

**- నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డి**

మాచర్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఉపాధి హామీ పథకం రద్దు చేయడం ఆర్థిక వ్యవస్థకు తీరని నష్టం కలిగిస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి రామచంద్రారెడ్డి అన్నారు. జీఎస్టీ లోటు పూడ్చుకోవడానికి పార్లమెంటులో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం రద్దు తీర్మానాన్ని ప్రవేశపెట్టారన్నారు. దీన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు.



పథకంలో మార్పులు చేర్పులు పూర్తిగా రాష్ట్రాల ఆర్థిక వ్యవస్థకు తీవ్రనష్టం వాటిల్లుతుందన్నారు. మాచర్ల నియోజకవర్గంలో ఉపాధి హామీ పథకాలకు దాదాపు రూ.250 కోట్ల నిధులు ఆగిపోయే ప్రమాదం ఉందన్నారు. రాష్ట్రానికి దీనివల్ల రూ.25 వేల నుంచి రూ.30 వేల కోట్ల నిధులు తగ్గే అవకాశం ఉందన్నారు. అసలే అప్పుల్లో ఉన్న రాష్ట్రానికి ఇదొక పెద్ద నష్టంగా మారుతుందన్నారు. 2005లో కాంగ్రెస్ పార్టీ ఈ పథకం అమలుతో కోట్ల మంది ప్రజలు పని కోసం వలసలు ఆగాయన్నారు. ఈ పథకాన్ని రద్దు చేయకుండా కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు చిమటా వెంకటేశ్వర్లు, గాదె పుల్లారెడ్డి, కొమ్ము కోటేశ్వరరావు, బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరం

విజయపురిసౌత్, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన బ్రహ్మానందపురం తండాలో నిర్వహించిన జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం విజయవతంగా ముగిసింది. ఈ శిబిరం డిసెంబరు 10 నుంచి 16 వరకు



కొనసాగింది. ఈ శిబిరంలో 50 మంది ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. గ్రామ పరిసరాలు, రహదారులు పరిశుభ్రత, సేవాలాల్ మహరాజ్ ఆలయ పరిసరాలను పరిశుభ్రం చేశారు. పిచ్చిచెట్లను తొలగించి క్రీడామైదానం ఏర్పాటు చేశారు. సామాజిక అవగాహనలో భాగంగా మద్యం నియంత్రణ, స్వచ్ఛత, ఆరోగ్యం, మహిళా సాధికారత అంశాలపై స్కిట్లు, ఉపన్యాసాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిరోజూ సాయంత్రం గ్రామస్థులతో కలిసి జరిగిన కార్యక్రమాలు శిబిరానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ దివ్యతేజమూర్తి మాట్లాడుతూ వలంటీర్లు గ్రామీణాభివృద్ధికి అంకితభావంతో పనిచేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి శిబిరాలు విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యతను పెంపొందిస్తాయన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామం ఆఫీసర్ డా॥ షేక్ మొహమ్మద్ బాషా మాట్లాడుతూ ఈ శిబిరం ద్వారా వలంటీర్లలో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల బాధ్యత మరింత పెరిగాయి. గ్రామస్థుల సంపూర్ణ సహకారం వల్ల శిబిరం విజయవంతమైందన్నారు. ముగింపు సభలో కళాశాల ప్రిన్సిపల్ డా॥ ఎస్.నయీమ్‌భాను మాట్లాడుతూ సమాజ సేవ ద్వారా విద్యార్థులు ఉత్తమ పౌరులుగా రూపుదిద్దుకుంటారని, ఎన్ఎస్ఎస్ శిబిరాలు ఆ లక్ష్యాన్ని సాధించడంలో కీలకపాత్ర పోషిస్తాయన్నారు. తండా ప్రజలు, పెద్దలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. గ్రామస్థులు ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవలను ప్రశంసించారు. ఈ ముగింపు కార్యక్రమానికి కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, గ్రామసఢులు పెద్ద సంఖ్యలో హాజరై శిబిరాన్ని విజయవంతం చేశారు. కళాశాల యాజమాన్యం, గ్రామస్థులు, వలంటీర్లు కలిసి బాషాకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువేముల పంచాయతీ సెక్రటరీ శివకోటేశ్వరరావు, బ్రహ్మానందపురం మాజీ సర్పంచ్ పాండునాయక్, మల్లినాయక్, ఏటీపీ విజయ్‌కుమార్, డిప్యూటీ వార్డెన్ సతీష్‌కుమార్, సీనియర్ అధ్యాపకులు, తండా వాసులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## కూటమి పాలనలోనే గిరిజన గ్రామాల అభివృద్ధి: టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు దారునాయక్

విజయపురిసౌత్, డిసెంబరు 16 ప్రభాతవార్త: కూటమి పాలనలో సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో గిరిజన గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయని టీడీపీ రాష్ట్ర ఎస్టీ సెల్ అధ్యక్షులు ఎం.దారునాయక్ అన్నారు. సోమవారం రాత్రి విజయపురిసౌత్‌లోని శ్రీమాతా జగదాం, సేవాలాల్ మహరాజ్, అభయాంజనేయస్వామి



ఆలయ 3వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. దారునాయక్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో గిరిజన గ్రామాల్లో మౌలిక సౌకర్యాలను కల్పిస్తూ అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. పండుగ సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంటులో విజేతగా నిలిచిన సేవాలాల్ మహరాజ్ జట్టుకు రూ.8 వేల నగదు బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయపురిసౌత్ టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఒప్పిచర్ల విద్యార్థులు

కారంపూడి, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఉమ్మడి గుంటూరు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఆధ్వర్యంలో గత ఆదివారం స్థానిక నకరికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జూనియర్ అండర్ 18 బాలబాలికల ఖోఖో జట్ల ఎంపికలు జరిగాయి. కారంపూడి మండలం ఒప్పిచర్ల జిలాన్ల పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన అయిదుగురు విద్యార్థులు మిద్దెపోగు రవికిరణ్, వీరదాసు మనోహర్



బాలుర జట్టుకు, పాశం శివమణి, పొన్నావుల కల్యాణి, శెట్టి గురవమ్మలు బాలికల జట్టుకు ఎంపికైనట్లు పాఠశాల హెచ్ఎం విలియం శౌరిబాబు తెలిపారు. వీరికి శిక్షణ అనంతరం ఉమ్మడి ప్రకాశం జిల్లా జె.పంగులూరులో జరిగే అంతర జిల్లాల రాష్ట్రస్థాయి ఖోఖో పోటీల్లో పాల్గొంటారని వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న రత్తయ్య తెలిపారు. ఎంపికైన క్రీడాకారులకు మంగళవారం పాఠశాలలో జరిగిన అభినందన సభలో ఉపాధ్యాయులు వాల్యానాయక్, నిర్మల, హనమంతురావు, సీతామహాలక్ష్మి, అబ్దుల్ రఫి, కిరణ్‌కుమారి, బలరామకృష్ణ, యశోదదేవి, నాసర్‌బీ, అంకయ్య, అపర్ణ, పెద్దబ్బాయి, అనుపమ, సంధ్యారాణి, గ్రామస్థులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

## పల్స్‌పోలియోపై టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం


కారంపూడి, డిసెంబరు 16 ప్రభాతవార్త: స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఈ నెల 21న జరగనున్న పల్స్ పోలియో కార్యక్రమంపై టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. కారంపూడి పీహెచ్‌సీ వైద్యాధికారి డా॥ రమ్య, డాక్టర్ కె.లక్ష్మిమౌనిక, గాదెవారిపల్లి పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎం.విజయ్‌నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా తహశీల్దారు వెంకటేశ్వర్లు నాయక్ మాట్లాడుతూ ఈ నెల 21న జరిగే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. వైద్యాధికారులు సమన్వయంతో అన్ని గ్రామాల్లో పోలియో కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు.



అయిదు సంవత్సరాల్లోపు పిల్లలకు తప్పనిసరిగా తల్లిదండ్రులు పోలియో చుక్కలు వేయించాలని తహశీల్దారు కోరారు. పిల్లలకు వేసే రెండు చుక్కలు చిన్నారుల నిండు జీవితానికి ఎంతగానో అవసరమన్నారు. మండలంలో అయిదు సంవత్సరాల్లోపు చిన్నారులు 5785 మంది ఉన్నారని, నూరుశాతం చుక్కలు వేసేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీఓ శ్రీనివాసరెడ్డి, ఎంఈఓ రవికుమార్, ఎలక్ట్రికల్ జేఈ సిద్ధేశ్వరరావు, ఐసీడీఎస్ అంగన్‌వాడీ కార్యకర్తలు కె.శకుంతల, కె.సైదమ్మ, హెల్త్ సూపర్‌వైజర్ కె.మల్లయ్య, రసూల్, మస్తాన్‌వలి, ఎం.లాలునాయక్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఆళ్ల రాఘవయ్య వర్ధంతి

పెదనందిపాడు, డిసెంబర్ 16(ప్రభాతవార్త) పెదనందిపాడు మండలం నాగులపాడు గ్రామ మాజీ సర్పంచ్, నల్లమడ రైతు సంఘం నాయకులు కీర్తిశేషులు ఆళ్ల రాఘవయ్య 11వ వర్ధంతి వేడుకలు వారి స్వగ్రామంలో ఘనంగా నిర్వహించారు. తొలుత పలు ప్రాంతాల నుంచి విచ్చేసిన పలువురు



ప్రముఖులు గ్రామ ప్రజలు తమ అభిమాన నాయకుడు ఆళ్ల రాఘవయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు 37 సంవత్సరాలు గ్రామ ప్రెసిడెంట్ ఉండి గ్రామాభివృద్ధికి పలు రకాల సేవలు అందించి గ్రామానికి గుర్తింపు తీసుకొచ్చారు. నల్లమడ అభివృద్ధి కోసం వారు కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యు లు విజయ్ కుమార్. వెంకటసుబ్బారావు. హరి ప్రసాద్ . లోకాదిత్య లతో పాటు పెదనందిపాడు ఆర్ట్స్ సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. వీర రాఘవయ్య, ఫిజికల్ డైరెక్టర్ పాతూరి శ్రీనివాస్.అశోక పబ్లిక్ స్కూల్ డైరెక్టర్ పోపూరి లక్ష్మీ మనారాయణ, హెచ్. పి గ్యాస్ డీలర్ ముద్దన రాఘవయ్య . సంఘం డైరీ డైరెక్టర్ గొల్లపూడి శ్రీనివాసరావు. విగ్రహ కమిటీ సభ్యులు కాపు సుబ్బారావు. కమ్మ సురేష్ .బండి నాగబాబు.ఆళ్ల ఫణి బాబు.గొల్లపూడి గోపి, సంధిరెడ్డి ఉమ, కొనిదెన అశోక్. నలజాల శ్రీనివాస్. పాటిబండ్లనాగబాబు. దొప్పలపూడి శివరామకృష్ణయ్య తదితరులుపాల్గొన్నారు.

## పివిఎస్ ఎన్.సి.సి. విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేత

పెదనందిపాడు డిసెంబర్ 16 (ప్రభాతవార్త) గుంటూరు జిల్లా పెదనపాడు మండలం పాలపర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వజ్రోత్సవ వేడుకల సందర్భంగా ఈ నెల 13.మరియు 14. తేదీలలో నిర్వహించిన 45వ ఆంధ్రప్రదేశ్ మాస్టర్స్ అదెలటిక్స్ ఛాంపియన్షిప్ పోటీల నిర్వాణకు వాలంటీర్స్ గా వ్యవహరించిన పెదనందిపాడు ఆర్ట్స్ అండ్



సైన్స్ కళాశాల లకు చెందిన పదిమంది ఎన్.సి.సి క్యాడెట్స్ కు కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమములో అదెలటిక్స్ కమిటీ జిల్లా సెక్రటరీ గణేశుని రాంబాబు ప్రశంసాపత్రాలను అందజేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. జి. వీర రాఘవయ్య, మాట్లాడుతూ సమాజ సేవలో తమ కళాశాల విద్యార్థులు ముందుంటారు అన్నారు. ఎన్.సి.సి ఇంచార్జి డాక్టర్. పాతూరి శ్రీనివాస్, అదెలటిక్స్ కమిటీ ఆర్గనైజర్లు బండారు రాంబాబు, నూతి పూర్ణయ్య పాల్గొన్నారు.

# ఎంపీపీ అధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

యడ్లపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పిడతల ఝాన్సీ సాగర్ అధ్వర్యంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫాదర్ రెవరెండ్ సుధీర్ సాగర్ బైబిల్ చదివి క్రీస్తు సందేశం వినిపించారు. బెలూన్లు, క్రిస్మస్ ట్రీతో అలంకరించి కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థన చేశారు. శాంతాక్లారా తాత అలరించారు. క్రీస్తు గీతాలు అలపించారు. క్రిస్మస్ కేకు కోసి



శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ విజయశ్రీ, ఎంపీడీవో హేమలతాదేవి, డిప్యూటి ఎంపీడీవో జాకీర్‌హుసేన్, మండల సచివాలయ అధికారి నాగిరెడ్డి, పంచాయితీ కార్యదర్శి బాపిరాజు, ఏవో హరిప్రసాద్, ఏపీవో సుందరరావు, ప్రాథమిక వైద్యాధికారి భరద్వాజ్, ఎన్‌ఆర్‌జిఎస్ టిఎ మాధవి తదితరులు పాల్గొన్నారు.

## ఏపీఐఐసీ భూముల్లో మట్టి అక్రమ తవ్వకాలు



యడ్లపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త : మండల పరిధిలోని బోయపాలెం గ్రామ సమీపంలో ఉన్న ఏపీఐఐసీ భూముల్లో గుర్తు తెలియని వ్యక్తులు అక్రమ మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్నారన్న సమాచారంతో ఏపీఐఐసీ అధికారులు తహశీల్దార్ విజయశ్రీ దృష్టికి తీసుకు వచ్చారు. ఈ నేపథ్యంలో తహశీల్దార్ విజయశ్రీ మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లారు. ఘటనా స్థలంలో ఎవరూ లేకపోవటంతో వెనుదిరిగి వచ్చారు. ఘటన స్థలంలో అక్రమ తవ్వకాలు నిర్వహించిన అనవాళ్లు గుర్తించినట్లు తహశీల్దార్ తెలిపారు. అక్రమ మట్టి తవ్వకాలను నిరోధించటానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## బహుళ పంటలతోనే రైతులకు వరం

యడ్లపాడు, డిసెంబర్ 16, ప్రభాతవార్త : రైతు సాధికార సంస్థ అధ్వర్యంలో నేషనల్ మిషన్ అన్ నేచరల్ ఫార్మింగ్ పథకంలో భాగంగా ఇంటర్నల్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్(ఐసీఆర్‌పీలు)ఫార్మర్ మాస్టర్ ట్రైనర్స్(ఎఫ్ఎంటి) డిస్ట్రిక్ మోడల్ మేకింగ్ ట్రైనర్స్(డియంయంటీ) బృంధాలు ఐదు రోజుల శిక్షణ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రకృతి వ్యవసాయం కార్యాలయంలో రెండవ రోజు క్షేత్రప్రదర్శనలో భాగంగా నరసరావుపేట, వినుకొండ, మాచర్ల, డివిజన్ల సిబ్బంది మంగళవారం మండల పరిధిలోని చెంఘీస్ఖాన్‌పేట గ్రామంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. ఇందులో స్టేట్ కార్యాలయం నుండి ముఖ్యఅతిథిగా జిల్లా యాంకర్ మధుమోహన్ బాబు విచ్చేసారు. ఈ సందర్భంగా మధుమోహన్‌బాబు మాట్లాడుతూ రసాయన లేకుండా ప్రకృతి వ్యవసాయ విధానంలో 3ఎకరాల 50సెంట్లు లో మునగ,



బొప్పాయి, గులాబి, కనకాంబరం, అకుకూరలు, చిక్కుడు, టమాటా, కాకర, సొర, 50సెంట్ల భూమిలో మామిడి, ఉసిరి, సపోట, నిమ్మ, అరటి పంటలు రైతు సాగు చేయటం వలన భూమి అరోగ్యం అదేవిధంగా రైతు చేసి చూపించాడన్నారు. నెలకు 45వేల రూపాలయ అదాయం వస్తుందని రైతు శ్రీనివాసరావు తెలిపారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్ కే అమల కుమారి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ప్రకృతి వ్యవసాయ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే విధంగా సిబ్బంది అందరూ కృషి చేయాలని అన్నారు. ప్రధానంగా జిల్లాలో వరి,ప్రత్తి, మిరప పంట పొలాలను సాగు చేస్తున్న రైతు సోదరులందరూ భూమి అరోగ్యాన్ని కాపాడేందుకు రసాయనిక ఎరువులను వాడకుండా సేంద్రియ పద్ధతుల్లో పంటలను సాగుచేస్తే భూమి అరోగ్యాన్ని కాపాడటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మండల ఎవో హరిప్రసాద్, విఏఏ జోష్ణ, అడిషనల్ డిపిఎం మేనేజర్, అడిషినల్ ప్రాజెక్టు మేనేజర్ ప్రేమ్‌రాజ్, ఎన్ఎఫ్ఏలు సైదయ్య, అప్పలరాజు, నందకుమార్, సౌజన్య, మేరి, మాస్టర్ ట్రైనర్స్, రైతులు పాల్గొన్నారు.

## ఎన్ఈసిలో ఘనంగా విజయ్ దివాస్

నరసరావుపేట,డిసెంబర్ 16 ప్రభాతవార్త::విజయ్ దివాస్ సందర్భంగా మంగళవారం స్థానిక నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్సీసీ ఆధ్వర్యంలో ఘనంగా విజయోత్సవ క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ చైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. 1971 భారతపాకిస్తాన్ యుద్ధంలో భారత సైన్యం సాధించిన చారిత్రాత్మక విజయాన్ని స్మరించుకునే రోజే విజయ్ దివస్ అని తెలిపారు. దేశ రక్షణ కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్ల త్యాగాలు ఎప్పటికీ స్మరణీయమని, యువతలో దేశభక్తిభావం మరింత బలపడాలని ఆకాంక్షి ంచారు. ఈ సందర్భంగా 150 మంది క్యాడెట్లు పెద్ద ఎత్తున దేశభక్తి నినాదాలు చేస్తూ, దేశంలోని ప్రతి ఒక్కరూ విజయ్ దివస్ ను గర్వంగా గుర్తుచేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్లు, ఎన్సీసీ అధికారి లెఫ్టినెంట్ మెడికొండ రాజేష్ బాబు, కళాశాల డీన్ డాక్టర్ పి. హరికృష్ణ ప్రసాద్, సీనియర్ క్యాడెట్లు సిహెచ్.. మణి కుమార్, పి. గీతా, ఎన్. సాహిత్య రెడ్డి, కే. గురుసాయి, బి. కిషోర్ బాబు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

## భావన కళాశాల విద్యార్థులకు ఉద్యోగాలు

నరసరావుపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త ::స్థానిక భావన డిగ్రీ కాలేజ్ (విక్టరి డిగ్రీ కాలేజి) లో మంగళవారం ప్రముఖ ఎం.ఎన్.సి. కంపెనీ ఈఎస్ఎల్ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. సంస్థ ప్రతినిధులు విద్యార్థినీ విద్యార్థులకు గ్రూప్ డిష్కర్షన్ మరియు ఫేస్‌టుఫేస్ ఇంటర్వ్యూస్ ద్వారా ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఈ క్యాంపస్ డ్రైవ్ లో 90 మంది విద్యార్థులు పాల్గొనగా, 14 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ పి. వేణుగోపాల్ తెలిపారు. వీరికి వార్షిక వేతనం కింద రూ. 2.3 3 లక్షలు ఇస్తారని చెప్పారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఒద్దుల సుబ్బారెడ్డి, డైరెక్టర్ మైనీది శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ పి. వేణుగోపాల్, ఉద్యోగ కల్పణాధికారి డి. శివగణేష్, కళాశాల అద్యాపక అద్యాపకేతర సిబ్బంది ఉద్యోగాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## ఉద్యోగాలు సాధించిన వాగ్దేవి విద్యార్థులు

నకరికల్లు, డిసెంబర్ 16 ప్రభాతవార్త ::స్థానిక రావిపాడు రోడ్డులోని వాగ్దేవి డిగ్రీ కాలేజీ (అటానమస్) లో మంగళవారం నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ లో 14 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించారు. కళాశాల ప్రిన్సిపల్ కపిలవాయి రాజేంద్రప్రసాద్ వివరాలు తెలిపారు. ఈ క్యాంపస్ డ్రైవ్ లో స్పార్క్ ఎడ్ఎక్స్ సంస్థ ప్రతినిధులు పి. హనుమంతు రావు, ఎం. అభిరామ్ గుప్తా మరియు కే. జాహ్నవిలు కళాశాలలో డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న 150 మంది విద్యార్థులకు గ్రూప్ డిస్కషన్, జాం మరియు హెచ్.ఆర్ రౌండ్స్ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి, 14 మంది ఇంగ్లీష్ కమ్యూనికేటివ్ ట్రైనర్ ఉద్యోగాలకు ఎంపికచేశారని అన్నారు. ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులకు ట్రైనింగ్ పూర్తి అయిన తరువాత రూ.2 లక్షల వార్షిక వేతనం ఉంటుందని, ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులు వెంటనే జాబ్స్ లో చేరతారని తెలిపారు. ఈ సంవత్సరం 100 ఉద్యోగాలు కల్పించాలనే సంకల్పంతో కళాశాల యాజమాన్యం పనిచేస్తున్నారని కళాశాల సెక్రటరీ కరెస్పాండంట్ రాయల శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉద్యోగాలకు ఎంపికైన విద్యార్థులను కళాశాల చైర్మన్ కాట్ల రామకోటేశ్వరరావు, డైరెక్టర్స్ ఒగూరి నాగేశ్వరరావు, మద్దుల కోటేశ్వరరావు, సూదా సురేష్ బాబు, పాశం కృష్ణారావు, ఇస్కేపల్లి క్రిష్ణకిషోర్, అధ్యాపకులు మరియు సిబ్బంది అభినందించారు.

## పల్నాడు కబడ్డీ జట్టు విజయంలో ప్రతిభ కనబర్చిన వశిష్ట విద్యార్థి

నరసరావుపేట టౌన్, డిసెంబర్ 16 ప్రభాతవార్త : : రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో పల్నాడు జిల్లా పురుషుల జట్టు ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది, ఈ విజయంలో స్థానిక వశిష్ట కళాశాల విద్యార్థి ఏ. జయప్రకాష్ కీలక పాత్ర పోషించాడని వశిష్ట కళాశాల డైరెక్టర్ మద్దుల నరేష్ కుమార్ మంగళవారం తెలిపారు. పెదకూరపాడులోని జిఆర్సిఆర్కే శ్రీ చైతన్య పాఠశాలలో మందడి శివరామ కాళీబాబు, రాయపూడి పాపయ్య వెంకట సుబ్బమ్మ, తుములూరి ఆదినారాయణ మెమోరియల్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల్లో జయప్రకాష్ అత్యుత్తమ ప్రదర్శన కనబరుచారన్నారు. ఈ నెల 26, 27, 28 తేదీలలో కర్నూలు జిల్లా పంచలింగాల గ్రామంలో జరగనున్న రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీల క్యాంపు నిర్వహణకు వశిష్ట కళాశాల మరోసారి వేదిక కానుందని నరేష్ కుమార్ ప్రకటించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్‌లు మద్దుల కోటేశ్వరరావు, నర్రా శేషగిరిరావులు, డైరెక్టర్ నరేష్ కుమార్, నల్లపాటి శ్రీకాంత్, భవిరిశెట్టి మదన రాజారావు, ప్రిన్సిపల్ శివ నాగేశ్వరరావు, కళాశాల పిడి వై. సురేష్, అధ్యాపక సిబ్బంది జయప్రకాష్ ను అభినందించారు.

## త్రికోటేశ్వర స్వామి దేవస్థాన ధర్మకర్తల మండలి సభ్యుల నియామకాలకు నోటిఫికేషన్

నరసరావుపేట, డిసెంబర్ 16 ప్రభాతవార్త :: మండలంలోని ప్రముఖ శైవ క్షేత్రమైన కోటప్పకొండ పై వేంచేసి ఉన్న త్రికోటేశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యుల నియామకాలకు నోటిఫికేషన్ విడుదల చేశారు. మంగళవారం వివరాలను ఆలయ ఈవో, సహాయ కమిషనర్ డి చంద్రశేఖర్ తెలియజేశారు. రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ విడుదల చేసిన నోటిఫికేషన్ ను అనుసరించి సభ్యుల నియామకం ఉంటుందన్నారు. సభ్యుల నియామకానికి సంబంధించి హిందూ అభ్యర్థులు దరఖాస్తులను పెట్టుకోవాలన్నారు. 20 రోజుల్లోగా దరఖాస్తు చేసుకోవాలని ఈ సందర్భంగా సహాయ కమిషనర్ డి చంద్రశేఖర్ కోరారు.

## లక్షలాది కార్మికులకు శాపంగా మారిన ఎంప్లాయిూస్ పెన్షన్ స్కీమ్

గుంటూరు కల్చరల్,డిసెంబర్ 16,ప్రభాతవార్త : దేశ ఆర్థికాభివృద్ధికి వెన్నెముకగా నిలచిన లక్షలాదిమంది కార్మికులకు,వృద్ధాప్యంలో భద్రత కల్పించాలనే లక్ష్యంతో ప్రారంభించిన ఈపిఎస్-1995గా పిలవబడే ఎంప్లాయిస్ పెన్షన్ సీ మ్ నేడు వారికే శాపంగా మారిందని అవగాహన సంస్థ ఆధ్వర్యంవలో జరిగిన కార్యక్రమంలోపాల్గొన్న ఈపిఎస్ పెన్షనర్స్ పలువురు మాట్లాడుతూ అన్నారు.అవగాహన సంస్థ కార్యాలయంలో "కనీస అవసరాలను తీర్చలేని పెన్షన్" అన్న అంశంపై పాల్గొన్న వారు మాట్లాడారు.ప్రభుత్వ వైఖరినీ నిరసించారు.కార్యక్రమంలో ఈపిఎస్-95పెన్షనర్స్ అసోసియేషన్ జాతీయ నాయకులు కె.జగదీశ్వరరావు అత్యున్నత స్థాయిలో ప్రభుత్వ వైఫల్యం.వ్యవస్థాగత లోపాలు దేశంలోని శ్రామికవర్గాన్ని వంచించాయన్నారు.

## పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందజేత

మాచర్ల, డిసెంబరు 16 ప్రభాతవార్త: రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ప్రేరణ ఫౌండేషన్ సంస్థ నిర్వాహకులు బుయ్యన్న ప్రగడ పార్థసారధి, కల్యాణ చక్రవర్తి ఆర్థిక సహాయంతో జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలల్లో చదువుతున్న సుమారు 400 మంది విద్యార్థులు రూ.40 వేలు విలువ చేసే స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో హెచ్‌ఎంలు వెంకటేశ్వరరావు, ఉషారాణి, డాక్టర్ కొండవీటి రామకోటయ్య, డాక్టర్ గోలి ప్రకాయని, రోటరీక్లబ్ అధ్యక్షుడు తుమ్మల సత్యప్రసాద్, ప్రేరణ ఫౌండేషన్ సభ్యులు జేవీకేఎస్ ప్రసాద్ మాస్టర్,



జాగృతి మహిళా మండలి సభ్యులు కల్పనాదేవి, నిమ్మగడ్డ సురేఖలు మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యకరమైన విషయాలపై జాగ్రత్త తీసుకుంటూ, పోషక విలువలు గల ఆహారాన్ని తీసుకోవాలన్నారు. మంచి ఆహ్లాదకర వాతావరణంలో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకోవాలని అభిలషించారు. అహర్నిశలు కష్టపడుతున్న తల్లిదండ్రులకు, గురువులకు సమాజంలో మంచి స్థాయిని కల్పించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాఠశాలల టీచర్లు, రోటరీక్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో ధనుర్మాసోత్సవాల ప్రారంభం

పొన్నూరు, డిసెంబర్ 16,ప్రభాతవార్త: పట్టణంలో కొలువై ఉన్న సాక్షి శ్రీ భావనారాయణస్వామి వారి దేవాలయంలో మంగళవారం అత్యంత భక్తిశ్రద్ధలతో ధనుర్మాసోత్సవాలు ప్రారంభమయ్యాయి. గోదాదేవిని ప్రత్యేంగా అలకంరించారు. ప్రారంభ పూజా కార్యక్రమాన్ని అర్చకస్వామి గోవర్ధనం రామకృష్ణ నేతృత్వంలో అర్చకస్వాములు ప్రారంభించారు. ఈ సందర్భంగా పుణ్యాహవాచనం, సహస్రనామార్చన, అష్టోతర శతనామావళి తదితర పూజాధికార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాజ్ఞికస్వామి వేదాంతం అనంత శ్రీనివాస భట్టాచార్యులు మాట్లాడుతూ ధనుర్మాసం అంటే విష్ణుమూర్తికి అత్యంత ప్రీతికరమైన మాసమన్నారు. ఈ మాసం గోదాదేవి(ఆండాళ్) కథతో ముడిపడి ఉంటుందన్నారు.ఈ మాసంలో తెల్లవారు జామున విష్ణు ఆలయాల్లో తిరుప్పావై పఠనం, గోదాకళ్యాణం వంటివి చేస్తారని చెప్పారు. ఇంటి ముందు ముగ్గులు వేసి, భక్తితో పూజలు చేసి, శ్రీవ్రతం ఆచరించడం శాస్త్ర ప్రమాణమన్నారు. దీని వల్ల ఆధ్యాత్మిక, భౌతిక ఫలాలు లభిస్తాయని భక్తుల విశ్వాసమన్నారు.సూర్యుడు ధనురాశిలోకి ప్రవేశించే ఈ మాసం విష్ణుమూర్తికి చాలా ప్రీతికరమైనదన్నారు. ఈ సమయంలో ఆయనను ఆరాధించడం ఉత్తమన్నారు.గోదాదేవి రంగనాథుడిని(విష్ణువు) వివాహంచేసుకున్న మాసం ఇదే. ఆమె పాశురాల పఠనం ఈ నెలలో ముఖ్యమైనదన్నారు.ఈ మాసంలో చేసే పూజలు, వ్రతాలు, పారాయణలు ఆధ్యాత్మిక ఫలాలను, కోరిన కోరికలను తీరుస్తాయని చెప్పారు. అర్చకస్వామి గోవర్ధనం రామకృష్ణ మాట్లాడుతూ ధనుర్మాసం వచ్చిందంటే ఇంట్లో, ఆలయాల్లో పండుగ వాతావరణం నెలకొంటుందన్నారు. విష్ణుమూర్తికి మహా ప్రీతికరమైన మాసం కావడంతో వైష్ణవులు ధనుర్మాస వ్రతం అత్యంత నియమ నిష్టలతో ఆచరిస్తారని చెప్పారు. ఈ ధనుర్మాసంలో పూజలు చేయడం వల్ల వెయ్యేళ్ళ పూజా ఫలితం కలుగుతుందని భక్తుల విశ్వాసమన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా దేవాలయం ధర్మకర్తల మండలి సభ్యులు శిఖాకొల్లి గురునాధరావు, ధరణికోట పద్మావతి, ఆకురాతి అనూరాధ, గుడివాడ పవన్, సింహాద్రి వెంకటలక్ష్మి, పరాశరం రంగవల్లి, కాట్రగడ్డ రామచంద్రరావు, కూరాకుల సత్యనారాయణ,ఊటుకూరి బాజి శిరీషా, ఎక్స్ అఫిషియో సభ్యులు పొన్నూరు బాలగంగాధర తిలక్ పర్యవేక్షించారు.



## అభివృద్ధి కార్యక్రమాలపై దృష్టి సారించాలి
### -జీడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు

పొన్నూరు, డిసెంబర్ 16,ప్రభాతవార్త: ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలపై అధికారులు దృష్టి సారించాలని జీడీసీఎమ్మెస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, మునిసిపల్ కమిషనర్ పులి శ్రీనివాసరావు, కార్పోరేటర్ ఎర్రంశెట్టి పద్మావతి ఆదేశించారు. పట్టణంలోని 47వ డివిజన్లో రోడ్ల విస్తరణ, అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సీసీరోడ్లు, డ్రెయిన్ల పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం రాకపోకల భద్రతను దృష్టిలో పెట్టుకొని నాణ్యతతో పనులు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. డివిజన్ అభివృద్ధికి ఈ రోడ్లు ఎంతో ఉపయోగడపతాయన్నారు. భవిష్యత్తులో మరిన్ని మౌళిక సదుపాయాల పనులు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి రాజేష్, గోరంట్ల సొసైటీ ప్రెసిడెంట్ గంటసాల సోమశేఖర్, యక్కిట్ల శ్రీను, చలువాది రాంబాబు, చిల్లర రాంబాబు, ఇతర నాయకులు పాల్గొన్నారు.



## జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు డాక్టర్ నాగయ్య ఎంపిక

పొన్నూరు, డిసెంబర్ 16,ప్రభాతవార్త: ఉత్తర అమెరికా తెలుగు సంఘం(నాట్స్) వారు ప్రతి ఏటా అందజేస్తున్న పురస్కారానికి సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ పయర్థ నాగయ్య ఎంపికైనట్లు నిర్వాహకులు సంస్థ ఛైర్మన్ ప్రశాంత్ చిన్నపనేని, ప్రెసిడెంట్ శ్రీహరి మందాడి, మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తెలిపారు. డాక్టర్ పయర్థ నాగయ్య బాపట్ల జిల్లా పిట్టలవానిపాలెం మండలం, పిట్టలవానిపాలెం గ్రామంలో పయర్త ప్రేమయ్య, నాగరత్నంకు జన్మించారన్నారు.ఈయన ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పీహెచ్‌డీ పూర్తి చేశారన్నారు. గత 34సంవత్సరాల నుంచి గుంటూరులో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడిగా పనిచేశారన్నారు. విద్య, రాజకీయ, సాంస్కృతిక, ఆర్థిక అంశాలపై మంచి అవగాహన ఉన్న వ్యక్తిగా గుర్తింపు పొందారు. స్పెల్టో జాతీయ అధ్యక్షుడిగా ప్రతిభావంతులైన ఆచార్యులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులకు, ప్రైవేట్ స్కూల్స్, కళాశాల డైరెక్టర్లకు, కరస్పాండెంట్లకు సుమారు వెయ్యికిపైగా జాతీయ ప్రతిభా పురస్కారాలను అందజేశారు.సావిత్రీబాయిపూలే సందర్భంగా ఒకే వేదికపై 180మంది మహిళలకు ప్రతిభా పురస్కారాలను అందజేసి వండర్ బుక్ ఆఫ్ వరల్డ్‌రికార్డ్స్‌లో స్థానం సంపాదించుకున్నారు.



## ఉల్లాసంగా..ఉత్సాహంగా ఆరోగ్యంగా ఎదగాలి
### -విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్ పి.నాగభూషణ్

పొన్నూరు, డిసెంబర్ 16,ప్రభాతవార్త: విద్యార్థులు ఎల్లప్పుడూ ఉల్లాసంగా, ఉత్సాహంగా, ఆరోగ్యంగా ఉండాలని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్ అన్నారు. గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో చిన్నారుల కోసం సత్తెపల్లి పట్టణం సుగాలి కాలనీలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో విజ్ఞాన్ బాల మహోత్సవ్ కార్యక్రమాన్ని మంగళవారం అట్టహాసంగా ప్రారంభించారు. సత్తెనపల్లి, పెదకూరపాడు నియోజకవర్గాల నుంచి విచ్చేసిన విద్యార్థులు ముందుగా ఉత్సాహభరితంగా మార్చ్ ఫాస్ట్ నిర్వహించారు. అనంతరం ముఖ్య అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని అధికారికంగా ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వైస్ చాన్సలర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రతి రోజూ కొంత సమయం క్రీడలకు కేటాయించాలని సూచించారు. శారీరక ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ చదువుపై దృష్టి పెట్టినప్పుడే సంపూర్ణ అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. ఫిజికల్‌గా ఫిట్‌గా ఉంటే మెంటల్‌గా కూడా బలంగా ఉంటారని, ఆత్మవిశ్వాసం పెరుగుతుందని తెలిపారు. ఇలాంటి బాల మహోత్సవాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బృందస్ఫూర్తి, క్రమశిక్షణ, సహకారం వంటి విలువలు పెంపొందుతాయన్నారు. చిన్ననాటి నుంచే ఇటువంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనే విద్యార్థులే భవిష్యత్తులో జీవితంలో ఉన్నతంగా స్థిరపడతారని పేర్కొన్నారు. మీ కలలను నిజంచేసుకునే శక్తి మీలోనే ఉందన్నారు. అంకితభావంతో కృషి చేస్తే ఏ లక్ష్యమైనా సాధించవచ్చన్నారు. క్రీడలు కేవలం శారీరక ఉల్లాసానికే కాకుండా మానసిక ఉల్లాసానికి, స్నేహబంధాల బలోపేతానికి కూడా దోహదపడతాయన్నారు.చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, సృజనాత్మకత అంశాల్లో ప్రతిభ చూపినప్పుడే ఒక విద్యార్థి సంపూర్ణంగా ఎదుగుతాడన్నారు.









**పోటాపోటీగా సాగుతున్న క్రీడా పోటీలు:**

విజ్ఞాన్ బాల మహోత్సవ్‌లో భాగంగా నిర్వహిస్తున్న వివిధ క్రీడా పోటీల్లో విద్యార్థులు నువ్వానేనా అన్నట్లుగా ఉత్సాహంగా పోటీపడుతున్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఈ బాల మహోత్సవ్‌లో మొత్తం 43పాఠశాలల నుంచి రెండు వేల మందికి పైగా బాలబాలికలు పాల్గొన్నారు. జూనియర్స్(అండర్-14), సీనియర్స్(అండర్-17విభాగాల్లో వాలీబాల్, కబడ్డీ, ఖోఖో, ఫుట్‌బాల్, చెస్, 100,800,400మీటర్ల రిలే లాంగ్‌జంప్, షాట్‌ఫుట్ వంటి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీలు ప్రస్తుతం సెమీఫైనల్స్ దశకు చేరుకున్నాయని, బుధవారం ఫైనల్స్ మ్యాచ్‌లు జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమంలో జడ్పీ పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.కోటేశ్వరరావు, సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ షేక్ రియాజ్, విజ్ఞాన్స్ వర్సిటీ ఫిజికల్ డైరెక్టర్లు, ఆయా విభాగాల డీన్లు, విభాధిపతులు, ఉపాధ్యాయులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## దళితులపై దాడి చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలి

క్రోసూరు , డిసెంబర్ 16 ప్రభాతవార్త: దళితులపై దాడి చేసి అసభ్యకరంగా దూషించిన నిందితులపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానరబుల్ చైర్మన్ సేవారత్న గార్లపాటి దాసు డిమాండ్ చేశారు.మంగళవారం పల్నాడు జిల్లా పెదకూరపాడు నియోజకవర్గం క్రోసూరు మండలం క్రోసూరులో జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు గృహంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలక భాస్కరరావు, పెదకూరపాడు నియోజకవర్గ కన్వీనర్ కంచర్ల అచ్యుతరావు, ఊటుకూరి క్రీస్తు రాజు, జవ్వాది బాబు పాల్గొన్నారు.కృష్ణా జిల్లా పామర్రు మండలం శ్యామలాపురం గ్రామంలో దాసరి అజయ్, ఆయన తల్లి దాసరి వరదానం పై రావూరి సురేష్, రావూరి సారధి దాడి చేసి అసభ్యకరంగా మాట్లాడారని పేర్కొన్నారు. తక్షణమే కేసు నమోదు చేసి నిందితులను అరెస్టు చేయాలని కోరారు.



# బాపట్ల జిల్లా వార్త



## వైద్య కళాశాలల వ్యవహారంలో వైసీపీ అవాస్తవ ప్రచారం: మంత్రి అనగాని

రేపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:వైద్య కళాశాలల నిర్మాణంలో పిపిపి విధానంపై వైసీపీ అవాస్తవ ప్రచారం కొనసాగిస్తున్నదని జగన్‌రెడ్డి ఐదేళ్ళ పాలనలో రూ.500 కోట్లు ఖర్చుపెట్టి ఐదు మెడికల్ కళాశాలలు కూడా నిర్మించలేకపోయారని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ విమర్శించారు.పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన





సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం సైతం పిపిపి విధానం పట్ల హర్షం వ్యక్తం చేస్తుంటే వైసీపీ పనిగట్టుకుని విమర్శలకు పూనుకోవడం విడ్డూరంగా ఉందన్నారు.రెండు సంవత్సరాల వ్యవధిలోనే పిపిపి విధానంతో మెడికల్ కళాశాలల నిర్మాణం పూర్తి చేయడానికి కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఆయన వెల్లడించారు. అదనంగా ఉచిత,ఎన్‌ఆర్ఐ సీట్లు పెరుగుతాయని అనగాని సత్యప్రసాద్ తెలిపారు.జగన్ విధానంలో ముందుకు సాగితే వైద్య కళాశాలల నిర్మాణానికి 25 ఏళ్ళు సమయం పడుతుందని ఆయన స్పష్టం చేశారు.జగన్మోహనరెడ్డికి రుషికొండపైన ఉన్న శ్రద్ధ మెడికల్ కళాశాలల నిర్మాణంపై లేకపోయిందని ఆయన ఆరోపించారు.పులివెందులలో కూడా మెడికల్ కళాశాల నిర్మించలేని అసమర్ధునిగా జగన్ నిలిచిపోయాడని అనగాని సత్యప్రసాద్ విమర్శించారు.రాష్ట్రంలో పేద,మధ్య తరగతి ప్రజలు వైద్య ఖర్చుల కోసం అప్పులపాలవకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక ప్రయోజనం చేకూరుస్తున్న ఘనత సిఎం చంద్రబాబుదేనని ఆయన వివరించారు.రేపల్లె నియోజకవర్గంలోని 41 మంది లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మంజూరైన రూ.86 లక్షలు విలువైన సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు,ఎల్‌ఓసీలను మంత్రి అనగాని సత్యప్రసాద్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పంతాని మురళీధరరావు,మేకా రామకృష్ణ,జి.వి.నాగేశ్వరరావు,పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'బాల్య వివాహాలు చేయొద్దు'

రేపల్లె, డిసెంబరు 16, ప్రభాతవార్త:బాల్య వివాహాల వలన అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయని మండల న్యాయ సేవ అధికార సంస్థ పిఎల్‌వి చెన్ను నాగమల్లేశ్వరరావు చెప్పారు.మంగళవారం మండలంలోని బేతపూడి పంచాయతీ శివారు తురకపాలెంలో నిర్వహించిన ఉచిత న్యాయ విజ్ఞాన సదస్సులో ఆయన మాట్లాడుతూ బాల్య వివాహాల నిర్వహణ ప్రాథమిక ఉల్లంఘనకు దారిదీస్తుందన్నారు. మైనర్ బాలికలకు వివాహం చేస్తే విద్య కుంటుపడుతుందని గర్భం దాల్చడం వంటి పలు సమస్యలు తలెత్తుతాయని ఆయన పేర్కొన్నారు.21 సంవత్సరాలు దాటిన తర్వాతనే వివాహం చేయాలని ఆయన అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరూ చట్ట ప్రకారం వ్యవహరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వాకా వెంకటేశ్వరరావు,పెద్దరాయుడు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## కూలీల వేతనాలకు రూ.988 కోట్లు విడుదల

భట్టిప్రోలు(రేపల్లె), డిసెంబరు 16, ప్రభాతవార్త:ప్రధాన మంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర మంత్రి చవాన్ మార్గదర్శకత్వంలో ఎంజిఎన్‌ఆర్ఇజిఎ కూలీల వేతనాల కోసం రాష్ట్రానికి రూ.988 కోట్లు విడుదలయ్యాయని జనసేన పార్టీ గుంటూరు జిల్లా కార్యదర్శి సోమరవుతు అనూరాధ చెప్పారు.మంగళవారం భట్టి ప్రోలులో ఆమె మాట్లాడుతూ జాతీయ ఉపాధి హామీ పథకం పనులకు సంబంధించి నిధులు విడుదలవడం హర్షణీయమన్నారు.2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఇప్పటి వరకు రూ.7669 కోట్లు పంపిణీ చేయటం శుభపరిణామమన్నారు.కూలీల వేతనాల కోసమే రూ.5660 కోట్లు,పనుల సామగ్రి,పరిపాలనా ఖర్చులకు రూ.2009 కోట్లు కేటాయించారని అనూరాధ వివరించారు.సిఎం నారా చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ నాయకత్వంలో ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని ఆమె పేర్కొన్నారు.కూటమి ప్రభుత్వ పాలనలో ప్రజలు సంక్షేమ పథకాలను పొందుతూ సంతృప్తిగా ఉన్నారని అనూరాధ వెల్లడించారు.



## కృషి..పట్టుదల ఉంటే అన్ని రంగాల్లో విజయం - మాజీ మంత్రి అంబటి

కొల్లిపర,డిసెంబరు 16 ప్రభాతవార్త: కృషి..పట్టుదల ఉంటే అన్ని రంగాల్లో విజయం సాధించటంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు.మంగళవారం తెనాలి నియోజకవర్గ బిసి సంక్షేమ సంఘం అద్యక్షుడు మోర్ల శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన నూతన





యంత్ర పరికరాలను అంబటి రాంబాబు మాజీ ఎమ్మెల్యే శివకుమార్‌తో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ ఏ వ్యాపారమైనప్పటికీ ఓర్పు..నేర్పుతో..సమయస్ఫూర్తితో ముందుకెళ్ళాలని అప్పుడే వ్యాపారం త్వరితగతిన అధభివృద్ధి చెందుతుందన్నారు.అనంతరం మోర్ల శ్రీనివాసరావు ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమానికి దాదాపు 1000 మందికి పైగా నాయకులు,కార్యకర్తలు,గ్రామస్తులు హాజరయ్యారు.ఈ అన్నదానం కార్యక్రమాన్ని మాజీ మంత్రి అంబటి రాంబాబు,ఎమ్మెల్యే శివకుమార్‌ల చేతుల మీదగా నిర్వహించారు.కార్యక్రమంలో ఎంపీపీ భీమవరపు పద్మావతి సంజీవరెడ్డి,వైసీపీ జిల్లా కార్యదర్శి జొన్నల శివారెడ్డి,మండల ఉపాద్యక్షుడు బొల్లిముంత పోతురాజు,వైసీపీ మండల పార్టీ అద్యక్షుడు కళ్ళం వెంకటప్పారెడ్డి,నాయకులు మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,ఈమని హరికోటిరెడ్డి,చెంచల రామిరెడ్డి,బొమ్ము శ్రీనివాసరెడ్డి,కళ్ళం వీరారెడ్డి,నెర్ల కుటుంబరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన

పెదకూరపాడు,డిసెంబర్16 ప్రభాతవార్త: 18వ రోజు ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాల పర్యటన కార్యక్రమంలో భాగంగా పెదకూరపాడు మండలం అబ్బురాజుపాలెంలో పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పర్యటించారు. గ్రామంలోని ప్రజల సమస్యలను స్వయంగా విని వాటిని పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అమరావతి వి మైనర్ కాలువ చివరి భూములకు సాగునీరు అందడంలేదని స్థానిక రైతులు ఎమ్మెల్యేకు వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే నీటిపారుదల అధికారులతో మాట్లాడి చివరి భూములకు నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దీంతో రైతులు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం స్థానిక నాయకులతో కలిసి భోజనం చేశారు. గ్రామ సమస్యలపై సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అడిగి తెలుసుకుని పరిష్కరించాలని సూచించారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనకు అధికారులు కృషి చేయాలని తెలిపారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన వారికి చేరేలా పనిచేయాలన్నారు. గ్రామంలోని ముఖ్య నాయకులతో మాట్లాడి కలిసికట్టుగా పనిచేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. కార్యకర్తలకు నాయకులకు ఎలాంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబాలతో ఆప్యాయంగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ మిర్చి మార్కెట్ యార్డ్ చైర్మన్ వెన్న సాంబశివారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు బ్రహ్మయ్య,ముంతాజ్, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండవీటి ప్రసాద్,మండల అధికారులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

తెనాలి మున్సిపాలిటీ, డిసెంబర్16(ప్రభాతవార్త): అనారోగ్యంతో బాధపడుతున్న పట్టణానికి చెందిన షేక్ సమ్రిన్ వైద్య చికిత్స కోసం,తెనాలి నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ , మాజీ మంత్రి,ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ చొరవ మరియు ప్రత్యేక సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంఆర్‌ఎఫ్ ) నుంచి రూ. 50,000/ (యాభై వేల రూపాయలు) మంజూరైంది.ఈ ఆర్థిక సహాయానికి సంబంధించిన ఎల్‌ఓసి (లెటర్ అఫ్ క్రెడిట్)ను మంగళవారం షేక్ షమ్రిన్ కుటుంబ సభ్యులకు అందజేసిన ఎంఎల్సి ఆలపాటి రాజేంద్రప్రసాద్.ఈసందర్భంగా షేక్ సమ్రిన్ కుటుంబసభ్యులు మాట్లాడుతూ,ఆపద సమయంలో ఆదుకున్నందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి,అలాగే ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపుకుంటున్నామన్నారు.



## నేడు పెన్షనర్ల సమావేశం

చెరుకుపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త : చెరుకుపల్లి యూనిట్ పరిధిలోని ప్రభుత్వ పెన్షనర్లు అందరూ కూడా బుధవారం చిరుగుపల్లి తాసిల్దార్ కార్యాలయం వెనుక పెన్షనర్స్ హోమ్ లో నిర్వహించే కార్యక్రమానికి తప్పనిసరిగా హాజరుకావాలని అసోసియేషన్ సభ్యులు ఆర్ సుబ్బారావు మంగళవారం తెలిపారు. పెన్షనర్స్ డే సందర్భంగా నిర్వహించే ఈ కార్యక్రమం లో పలువురు పెన్షనర్ సభ్యులను సన్మానించనున్నట్లు తెలిపారు.

## అనధికారిక కట్టడాలను క్రమబద్ధీకరించుకోవాలి

వేమూరు, డిసెంబర్ 16 (ప్రభాతవార్త) : సిఆర్‌డిఏ నిబంధనలకు విరుద్దంగా నిర్మించిన కట్టడాలను సిఆర్‌డి నిబంధనలకు అనుగుణంగా క్రమబద్దీకరించుకోవాలని సిఆర్‌డిఏ ఇంజనీర్ ఎస్.ఎల్.సుబ్బారావు తెలియజేశారు. మంగళవారం మండలంలోని చావలి, జంపని, వేమూరు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1985నుండి 31ఎనిమిది 2025లోపు నిర్మించిన అనధికార కట్టడాలను క్రమబద్దంచుకునే అవకాశం సిఆర్‌డిఏ కల్పించిందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని, అందు కోసం 23జనవరి 26లోపు దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. అందుకు సంబంధించి వివరాలను గ్రామసభలో వివరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు సుభాష్‌చంద్రబోస్, కోటేశ్వరరావు, చావలి పంచాయితీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, వివిధ గ్రామాల పంచాయితీల కార్యదర్శులు ఉన్నారు.



## మెడికల్ కాలేజీలపై వైకాపా అసత్య ప్రచారం: తెదేపా

తెనాలి మున్సిపాలిటీ, డిసెంబర్16(ప్రభాతవార్త): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల పై తీసుకున్న నిర్ణయాన్ని అర్థం చేసుకోకుండా అసత్యాలు ప్రచారం చేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు ఛీ కొడుతున్నారని, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్ పేర్కొన్నారు.మంగళవారం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం పేద విద్యార్థులకు వైద్య విద్య ను సులభతరం చేసే విధానంలో పిపిపి పబ్లిక్ ప్రైవేట్ పార్ట్నర్‌షిప్ విధానాన్ని తీసుకువచ్చి రాష్ట్రవ్యాప్తంగా పలు మెడికల్ కాలేజీల నిర్మాణానికి పూనుకున్నదని, ఈ అభివృద్ధిని చూడలేక స్థానిక వైసీపీ నేతలు గాని జిల్లా నేతలు గాని అసత్యాలు ప్రచారం చేయటం ఎంత మాత్రం సమర్థం కాదని, ప్రజలపై వారి యొక్క ఆలోచన విధానాన్ని,అధికార పార్టీపై అక్కసు తెలియజేస్తుందని ఆయన విమర్శించారు. మెడికల్ కాలేజీలు నిర్మించటమంటే దానికి 3 పడకల వైద్య కళాశాలలు నిర్మించాలని దీనిపై ఎటువంటి అవగాహన లేకుండా వైసిపి స్థానిక నాయకులు, జిల్లా పార్టీ అధ్యక్షులు అంబటి రాంబాబు అధికార ప్రతినిధి మోదుగుల వేణుగోపాల రెడ్డి మాట్లాడుతున్న తీరు చూస్తుంటే వారి హయాంలో జరగని అభివృద్ధి నేడు కూటమి ప్రభుత్వం అమలు చేస్తుంటే చూడలేకపోతున్నారని అంతే కాకుండా గుంటూరులోని శంకరవిలాస్ ఓవర్ బ్రిడ్జి గురించి మాట్లాడుతూ, అంబటి రాంబాబు మాట్లాడిన తీరును గమనిస్తే,ఆయనను ఆంబోతు రాంబాబు, సంబరాల రాంబాబు, సుకన్య రాంబాబు అనటంలో ఎంత మాత్రం అతిశయోక్తి లేదని, శంకర విలాస్ బ్రిడ్జిని 1958 సంవత్సరంలో 430 మీటర్లతో నిర్మాణం జరుపుకొని నేటికీ 67 సంవత్సరాలు అవుతుంటే, నేడు పెరిగిన నగర విస్తీర్ణం గాని వాహనాలు గాని ప్రజలకు మరింత సౌకర్యంగా నిర్మించేందుకు పూనుకున్న కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ ని విమర్శించడం వారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. గతంలో ఎన్నో సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ వారు గాని నాయకులు గాని ఎవరు చేయలేని పనిని, నేడు కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తన సమర్థతతో అభివృద్ధి చేస్తుంటే, విమర్శలు చేయటం అంబటి రాంబాబుకి తగదని,వారి పాలనలో ఏ ఒక్కరైనా అభివృద్ధికి తోడ్పడిన శాసనసభ్యులుగాని పార్లమెంటు సభ్యులు గానీ ఉన్నారా అని ఖుద్దూస్ తీవ్రంగా విమర్శించారు.ఈ కార్యక్రమంలో, రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్, తెదేపా పట్టణ ప్రధాన కార్యదర్శి వసంతం అశోక్ వర్ధన్,కౌన్సిలర్ అన్నం పిన్నారావు,పార్టీ సీనియర్ నాయకులు అక్కిశెట్టి వెంకటేశ్వరరావు,వట్టికూటి సుబ్బారావు,జాస్తి బుజ్జి, గుమ్మడి ప్రసాద్ మల్లవరపు విజయ్,దొప్పలపూడి శ్యామ్, కన్నయ్య,సయ్యద్ షావుల్, సురేష్, కటేవరం గిరి తదితరులు పాల్గొన్నారు.



## స్క్రబ్ టైఫస్ట్ వ్యాధిపై నిరక్ష్యం వద్దు: ఉపవైద్య ఆరోగ్యశాఖాధికారిణి అన్నపూర్ణ

తెనాలి టౌన్, డిసెంబర్16, (ప్రభాతవార్త): స్క్రబ్ టైఫస్ట్ వ్యాధిని నిరక్ష్యం చేయవద్దని,తగు జాగ్రత్తలతో వ్యవహరించాలని,జిల్లా ఉపవైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ ఈరుగుల అన్నపూర్ణ సూచించారు.మంగళవారం పట్టణంలోని పాత ప్రభుత్వ వైద్యశాల ఆవరణలోని తన కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ,స్క్రబ్ టైఫస్ట్ వ్యాధి ఒక జూనోటిక్ వ్యాధి అని ఇది ఓరియాన్షియా, సుసుగముషి అనే పేడ పురుగు బ్యాక్టీరియా వల్ల వ్యాపిస్తుందని,దీనివలన శరీరంపై నల్ల మచ్చలతో కూడిన దద్దుర్లు,జ్వరం, తలనొప్పి,వణుకు,కండరాల నొప్పులు లాంటి లక్షణాలకు దారితీస్తుందని,సకాలంలో గుర్తించకపోతే శ్వాస సంబంధిత వ్యాధులకు దారితీస్తుందని,ఇలాంటి లక్షణాలు కనపడిన వెంటనే దగ్గరలోని ఆరోగ్య సిబ్బందిని గాని లేదా ఆరోగ్య కేంద్రాన్ని గాని సందర్శించి చికిత్స తీసుకోవాలని,అలాగే ఆరోగ్య కేంద్రాల్లో దీనికి సంబంధించిన చికిత్స అందుబాటులో ఉందని,సంబంధిత వ్యాధి నిర్ధారణ రక్తపరీక్ష గుంటూరులోని ప్రభుత్వ వైద్యశాలలో మాత్రమే అందుబాటులో ఉందని,ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని,సకాలంలో గుర్తించి చికిత్స చేస్తే ఈ వ్యాధిని పూర్తిగా నయం చేయవచ్చని ఆమె తెలిపారు.




## ఇళ్లనిర్మాణం అనుమతులపై అవగాహన



తెనాలి మున్సిపాలిటీ, డిసెంబర్16(ప్రభాతవార్త): పట్టణ పరిధిలో నూతన ఇళ్ల నిర్మాణానికి అనుమతులపై అవగాహన కార్యక్రమాన్ని మంగళవారం మధ్యాహ్నం పురపాలక సంఘంలోని వి.సి. హాల్ నందు నిర్వహించారు. యల్.ఆర్.యస్. బి.పి.యస్.స్కీముపై అవగాహన కల్పించుటకు మరియు బి.పి.యస్ మరియు యల్.ఆర్.యస్ అప్లికేషన్ల యొక్క మొబిలైజేషన్ చేయుట విషయముపై సమీక్షా సమావేశము నిర్వహించియున్నారు. సమీక్షా సమావేశము నందు మధు కుమార్, ఆర్.డి.డి.టి.పి,గుంటూరు మున్సిపల్ కమీషనరు జె.రామఅప్పలనాయుడు,అసిస్టెంట్ సిటి ప్లానర్ శ్రీమతి వి.వాణి,యల్. టి.పి లు మరియు వార్డు ప్లానింగ్ రెగ్యులేషన్ సెక్రెటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## హెల్మెట్ ధరించు..క్షేమంగా గమ్యం చేరు -ఎస్ఐ ప్రసాద్

కొల్లిపర,డిసెంబరు 16 ప్రభాతవార్త: వాహనదారులు హెల్మెట్ ధరించి క్షేమంగా గమ్యం చేరాలని కొల్లిపర ఎస్ఐ ఎన్‌సి ప్రసాద్ వాహనదారులకు విజ్ఞప్తి చేసారు.కరకట్ట వద్ద వాహనదారులు హెల్మెట్ ధరించాలని ప్రత్యేక హెల్మెట్ డ్రైవ్ నిర్వహించారు.వాహనదారులకు హెల్మెట్ ధరించాలని ..మద్యం సేవించి వాహనం నడపరాదని..ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్ చేయరాదని విజ్ఞప్తి చేసారు.ఈ సందర్భంగా ఎస్ ఐ ప్రసాద్ మాట్లాడుతూ వాహనదారులు హెల్మెట్ తప్పక ధరించాలని..హెల్మెట్ ధరించకపోవటం వలన రోడ్డు ప్రమాదాలకు గురైనప్పుడు తలకు బలమైన గాయం తగలటం వలన చాలా మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన అన్నారు.వాహనం నడిపేటప్పుడు హెల్మెట్ ఉంటే తలకు ఒక రక్షణ కవచంలా ఉపయోగ పడుతుందని ఆయన తెలియజేశారు.రోడ్డు ప్రమాదాల వలన మరణించే వారిలో ఎక్కువగా తలకు గాయాలై మరణించటం జరుగుతుందని ఆయన అన్నారు.దానిని నివారించాలంటే తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ వాహనం నడిపేటప్పుడు విధిగా హెల్మెట్ ధరించాలని వారు తెలిపారు.మద్యం సేవించి వాహనాలు నడపరాదని, త్రిబుల్‌రౌడింగ్,డ్రైవింగ్ లెసెన్స్ లేకుండా వాహనాలు నడిపినా..మైనర్లు వాహనాలు నడిపినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



## దుప్పట్లు పంపిణీ

పెదకూరపాడు,డిసెంబర్ 16 ప్రభాతవార్త.: మనకోసం చేసేది మనతో పోతుంది ఇతరుల కోసం చేసేది శాశ్వతంగా ఉంటుందని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉద్ధిబోయిన శ్రీనివాసులు అన్నారు.జన చైతన్య సమితి ఆధ్వర్యంలో పెదకూరపాడు మాజీ ఎంపీపీ,జి డి సి సి బ్యాంక్ మాజీ డైరెక్టర్ ఎన్ వి వి ఎస్ వరప్రసాద్ (బుజ్జి) జన్మదిన సందర్భంగా పెదకూరపాడు మండలంలోని 75 తాళ్లురు శాంతి కాలనీలో వృద్ధులు, వితంతువులు,దివ్యాంగులకు దుప్పట్లను మంగళవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఐ శ్రీనివాసులు మాట్లాడుతూ చలి నుండి ఉపశమనం కలిగించేందుకు దుప్పట్ల పంపిణీ చేయడం అభినందనీయమని, వరప్రసాద్ మంచి మనసుతో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ కార్యాలయానికి 10 సెంట్ల భూమిని పెదకూరపాడులో దానంగా ఇచ్చారన్నారు.బుచ్చయ్య పాలెం మాజీ సర్పంచ్ పరుచూరి పూర్ణచంద్రరావుజన చైతన్య సమితి నిర్వాహకులు అన్నవరపు స్టాలిన్ బాబుజన చైతన్య సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసరి విజయ్ బెన్నిబాబు, కోఆర్డినేటర్ వెలితోటి అనిల్ కుమార్,కిన్నెర అంజయ్య, ఆలేటి వెంకటేశ్వర్లు,ఊర చిన ఐలోను,ఊర సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు అనువైన మంచి ఆటస్థలం కేటాయిస్తాం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త: ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల ఆత్మీయ సదస్సులో భాగంగా స్థానిక శారదా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల కోరిక మేరకు వారికి అవసరమైన ఆటస్థలాన్ని కేటాయించేందుకు సమీపంలోని శ్రీ కాసు వెంగళరెడ్డి ఉమెన్స్ కాలేజ్ స్థలాన్ని



మాజీమంత్రి ప్రత్తిపాటి మంగళవారం కూటమినాయకులతో కలిసి పరిశీలించారు. ఉపాధ్యాయులతో మాట్లాడిన ఆయన స్థలం అనువుగా ఉంటుందో లేదో చూడాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులకు నచ్చితే స్థలాన్ని బాగుచేయించి వెంటనే అందుబాటులోకి తీసుకురావాలని విద్యా శాఖ, మున్సిపల్ సిబ్బందికి ప్రత్తిపాటి సూచించారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమక్షంలో విద్యార్థులు తెలియచేసిన ప్రతి సమస్యను పరిష్కరిస్తామన్నారు. వారికి నచ్చిన అనువైన ఆటస్థలాన్ని వీలైనంత త్వరగా వారికి అందుబాటులోకి తెస్తామని ఈ సందర్భంగా ప్రత్తిపాటి చెప్పారు. ఆటస్థలం భూమిని పరిశీలించిన ప్రత్తిపాటి వెంట జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, టీడీపీ సీనియర్ నేత జమాల్ భాషా, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, టీడీపీ నాయకులు తోట శ్రీను, బేరింగ్ మౌలాలి, పిల్లి లెనిన్, గెరా రాము, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మార్చి నాటికి సకల హంగులతో 'టిడ్కో' గృహసముదాయాన్ని సిద్ధం చేస్తాం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త: చిలకలూరిపేట పేదలకు సొంతిల్లు లేదనే బాధ ఉండకూడదనే 201419 మధ్య టీడీపీ ప్రభుత్వంలో టిడ్కో గృహాల నిర్మాణం చేపట్టామని, మా సొంతింటి నిర్మాణం కంటే ఎక్కువగా టిడ్కో గృహాలపై శ్రద్ధ పెట్టి, యుద్ధప్రాతిపదికన పూర్తిచేయాలనే లక్ష్యంతో ఎన్నోసార్లు పనుల్ని పరిశీలించామని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం స్థానిక ఎన్టీఆర్ నగర్ లోని టిడ్కో గృహ సముదాయంలో జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించిన ఆయన,



మున్సిపల్, గృహనిర్మాణ విభాగాలు ఏర్పాటుచేసిన లబ్ధిదారుల అవగాహన సదస్సులో మాట్లాడారు. ముందుగా టిడ్కో గృహ సముదాయంలో నిర్మిస్తున్న వైద్యభవనం, పాఠశాల, ప్రార్థనా మందిరాల నిర్మాణాన్ని కూటమినాయకులతో కలిసి ప్రత్తిపాటి పరిశీలించారు. పనులు త్వరగా పూర్తిచేయాలని అధికారుల్ని ఆదేశించారు. రెండుదశల్లో 5,520 ఇళ్ల నిర్మాణం చేపట్టి, 4,512 లబ్ధిదారులకు కేటాయించాం 5,520 ఇళ్లలో 4,512 పూర్తిచేసి, ఎలక్షన్ విధానంలో 2019 ఎన్నికల ముందే లబ్ధిదారులకు కేటాయించడం జరిగిందన్నారు. రాజకీయాలకు అతీతంగా పేదలకు అప్పగించిన ఇళ్లలో చిన్నచిన్న సౌకర్యాలు కల్పించడంలో విఫలమైన గత పాలకులు, వాటిని పూర్తిగా



పాడుపెట్టారని, లబ్ధిదారుల ఆశల్ని నీరుగార్చారని ప్రత్తిపాటి తెలిపారు. కూటమిప్రభుత్వం వచ్చాక రెండో దశలో 1008 ఇళ్ల నిర్మాణం ప్రారంభించామని అవి కూడా కలిపితే, గతంలో టీడీపీప్రభుత్వంలో నిర్మితమైన వాటితో కలిపి మొత్తం 5,520 ఇళ్లను త్వరలోనే పేదలకు అందించనున్నామన్నారు. రెండోదశలో ప్రారంభించిన ఇళ్ల నిర్మాణం మార్చి నాటికి పూర్తవుతుందన్నారు. పీర్ వాల్ టెక్నాలజీతో నిర్మించిన గృహ సముదాయంలో ప్రార్థనా మందిరాలు, కులవృత్తులకు దుకాణ సముదాయం, కమ్యూనిటీ హాల్, అంగన్ వాడీ భవనం, వైద్య శాల, పాఠశాల భవనం, శ్మశానాల ఏర్పాటు వంటివి 2026 డిసెంబర్ నాటికి పూర్తి చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. 2,510 ఇళ్లలో లబ్ధిదారుల నివాసంతో రాష్ట్రంలోనే హయ్యెస్ట్ ఆక్యుపెన్సీ నమోదు 5,520 ఇళ్లలో 2,510 మంది ఇప్పటికే నివాసముంటున్నారని, రాష్ట్రంలోనే ఎక్కువ మంది నివాసముంటున్న (హయ్యెస్ట్ ఆక్యుపెన్సీ) గృహ సముదాయంగా నెల్లూరు తర్వాత చిలకలూరిపేట టిడ్కో నిర్మాణాలు నిలిచాయన్నారు. ఇళ్లలో నివాసముండని వారు తప్పనిసరిగా ఉండాల్సిందేనని స్పష్టమైన ఆదేశాలిచ్చామని, వారు నివాసం ఉండని పక్షంలో అర్హులైన ఇతరులు ఉండేలా చూస్తామన్నారు. ఎట్టిపరిస్థితుల్లో మార్చి నాటికి రెండు దశల ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. అన్ని ఇళ్లల్లో నివాసముండేలా చిలకలూరిపేట పట్టణం సమీపంలో మరో ప్రధాన నివాస కేంద్రం ఏర్పడుతుందన్నారు. పేదలకు రూ.13 - 14 లక్షల విలువైన ఆస్తిని అందిస్తున్నాం. ఇళ్ల రిజిస్ట్రేషన్ చేయించుకున్న వారంతా తప్పనిసరిగా నివాసముండాల్సిందేనని స్పష్టంచేశారు. 5,550 ఇళ్లలో 529 ఇళ్లు మాత్రమే ఇంకా అసంపూర్తిగా ఉన్నాయన్న ప్రత్తిపాటి. వసతులు పూర్తిచేసి వాటిని కూడా త్వరగా లబ్ధిదారులకు కేటాయించాలన్నారు. రూ.365 కోట్ల గృహాల నిర్మాణానికి కేటాయిస్తే.. రూ.338 కోట్ల ఖర్చు చేయడం జరిగిందన్నారు. గృహాల్లో మౌలిక వసతుల కల్పన అంచనా వ్యయం రూ.7.18 కోట్లు కాగా, దానిలో రూ.1.78 లక్షల మేర పనులు జరిగాయన్నారు. మార్చిలోపు రెండోదశ ఇళ్ల నిర్మాణం మౌలికవసతుల కల్పన పూర్తవుతుందన్నారు. విద్యుత్, తాగునీటి సౌకర్యానికి ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, టీడీపీ నాయకులు మద్దినేని శివ, జంగా సుజాత, బేరింగ్ మౌలాలి మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, మెప్మా పీడీ మురళి కృష్ణ, టిడ్కో పీడీ శర్మ, రాకేష్, మున్సిపల్ కౌన్సిలర్లు, టీడీపీ, కూటమి ముఖ్య నాయకులు, మున్సిపల్ అధికారులు తదితరులున్నారు.

## ప్రభువు కరుణ.. చంద్రబాబు సంకల్పంతో పేదరికం తొలగిపోవాలి

చిలకలూరిపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త: సెమీ క్రిస్మస్ సందర్భంగా పేద సంతోషానికి ప్రాధాన్యత ఇవ్వడం నిజంగా అభినందించాల్సిన విషయమని, సహృదయత, సత్ప్రవర్తనతో ఆభాగ్యుల్ని ఆదుకోవాలన్న క్రీస్తు సందేశం ఆదరణీయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. మంగళవారం ఆయన చిలకలూరిపేట మండలం గొట్టిపాడు గ్రామంలో సర్వేయర్



ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని, ముందుగా కేక్ కట్ చేసి వేడుకల్ని ప్రారంభించిన ప్రత్తిపాటి, పేదలకు వస్త్రాలు పంపిణీ చేశారు. అనంతరం నిర్వాహకులు.. గ్రామస్తుల్ని ఉద్దేశించి మాట్లాడారు. క్రిస్మస్ పండుగ ప్రజలందరూ సంతోషంగా జరుపుకునే పండుగని, ఏసుక్రీస్తు ఆశీస్సులతో రాష్ట్రానికి, ప్రజలకు మంచి జరగాలని, ఆ ప్రభువు కరుణతో, చంద్రబాబు సంకల్పంతో రాష్ట్రంలో పేదరికం సమసిపోవాలని కోరుకుంటున్నట్లు ప్రత్తిపాటి చెప్పారు. ప్రజానీకే లక్ష్యంగా, వారి సంతోషమే తన సంతోషంగా జీవిస్తున్న ప్రసాద్ ను చూసి నిజంగా లోకరక్షకుడైన ఏసు సంతోషిస్తాడన్నారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, మండల అధ్యక్షులు జవ్వాజి మదన్ మోహన్, బండారుపల్లి సత్యనారాయణ, కామినేని సాయిబాబు, టీడీపీ నాయకులు పిల్లి కోటేశ్వరరావు, ఈవూరి ఆంజనేయులు, ధూళిపాళ్ల శ్రీనివాసరావు, తాళ్లూరి సాంబయ్య, గోరంట్లపరిపాలెం శివారావు, దండా శ్రీను, శివయ్య, పాస్టర్లు యద్దనపూడి రాజు, యద్దనపూడి రత్నజ్యోతి, యద్దనపూడి మేరీ కుమారి, గ్రామ నాయకులు, తదితరులున్నారు.

## చంద్రబాబు సుపరిపాలనతో వైసీపీ దుకాణం మూతపడటం ఖాయం

నాదెండ్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త: రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమిప్రభుత్వం సాగిస్తున్న సుపరిపాలనను చూస్తున్న వైసీపీలో కొనసాగాలనుకునే ఆ పార్టీ సానుభూతిపరులు ఇష్టపడటం లేదని, జగన్ పార్టీ , క్రమక్రమంగా ప్రజాదరణ కోల్పోయి దుకాణం మూసేయడం ఖాయమని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. చిరుమామిళ్ల గ్రామానికి చెందిన 20 ఎస్సీ కుటుంబాలకు చెందిన 75 మంది వైసీపీ సానుభూతిపరులు



మాజీ ఉపసర్పంచ్ భవనం భవనం శ్రీనివాసరెడ్డి, గ్రామ నాయకులు ఘంటా వెంకట హరికృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షుడు గాదె శివారెడ్డి, ఆధ్వర్యంలో ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. మంగళవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో వారికి టీడీపీ కండువాలు వేసిన ప్రత్తిపాటి.. సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. కూటమి పార్టీల శ్రేణులతో కలివిడిగా ఉంటూ పార్టీ పటిష్టతకు కృషి చేయాలని వారికి సూచించారు. నిజమైన సుపరిపాలన ఎలా ఉంటుందో కూటమిప్రభుత్వంలో చూస్తున్నామన్న ప్రత్తిపాటి.. వైసీపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు సొంత పార్టీ వారికే నచ్చడం లేదన్నారు. టీడీపీ ఎప్పుడూ ప్రజాక్షేమం, సంతోషమే కోరుతుందని, ఈ విషయాన్ని వైసీపీ కార్యకర్తలు గ్రహించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, నాదెండ్ల మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, జిల్లా రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, నల్లమోతు హరిబాబు, వలేటి హిమవంతరావు, మార్కెట్ వైస్ చైర్మన్ పిల్లి కోటేశ్వరరావు టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



## కోటి సంతకాల సేకరణతో 'కూటమి' పతనం ప్రారంభం: డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి

నరసరావుపేట, డిసెంబర్ 16 తర్వాత వార్త : : మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ రాష్ట్రంలో వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణతో ఈ కూటమి ప్రభుత్వ పతనం ప్రారంభమైందని పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. స్థానిక గుంటూరు రోడ్ లోని వైసీపీ కార్యాలయంలో మంగళవారం పల్నాడు జిల్లా వైసీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో నిర్వహించారు.




మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసీపీ నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా విశేష స్పందన లభించిందన్నారు. కోటి సంతకాల సేకరణ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వంపై ఉన్న ప్రజా వ్యతిరేకతను స్పష్టంగా తెలియజేసిందన్నారు. జిల్లా వ్యాప్తంగా 4,31,000 వేల సంతకాల సేకరణ జరిగిందన్నారు. ఈ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించిన ఏడు నియోజకవర్గాల ఇన్చార్జీలకు ధన్యవాదాలు తెలిపారు. కోటి సంతకాల సేకరణ ఉద్యమ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన వైసీపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శ్రేయోభిలాషులకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల తర్వాత పల్నాడు జిల్లాలో నిర్వహించిన ఈ అతిపెద్ద కార్యక్రమం వైసీపీ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని తెచ్చిందని, భవిష్యత్తులో మరింత ఉత్సాహంగా ప్రజల తరఫున నిలబడి పోరాటాలు చేస్తామమి తెలిపారు. రాష్ట్రంలో రెండున్నర కోట్ల మంది ఓటర్లు ఉంటే కోటి సంతకాలు సేకరించడం సామాన్యమైన విషయం కాదన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు పిపిపి మోడ్ లో ఈ మెడికల్ కళాశాలను ఇస్తానని, దీనికి పార్లమెంటరీ ఉప సంఘం కూడా సిఫార్సు చేస్తుందని అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఎక్కడైనా ఈ దేశంలో మెడికల్ కాలేజీలు పిపిపి మోడ్ నిర్వహించటం జరుగుతుందా అన్నారు. ఈ ప్రైవేటీకరణ వలన వైద్య విద్యార్థులు 50 శాతం సీట్లు కోల్పోతున్నారని చెప్పారు. రాష్ట్రంలో విద్యార్థులందరికీ ఉచిత వైద్య విద్యను, పేదలందరికీ ఉచిత వైద్యం అందించాలని సంకల్పించిన జగన్ మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీలను తీసుకొస్తే, కనీసం వీటన్నిటికీ కేవలం 5000 కోట్లు ఖర్చు చేయలేక ఈ ప్రభుత్వం ఈ కళాశాలలను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయటం అన్యాయమన్నారు. డిసెంబర్ 21న వైసీపీ అధ్యక్షులు వైయస్. జగన్మోహన్ రెడ్డి జన్మదిన సందర్భంగా నరసరావుపేటలో వైసీపీ తరఫున అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నామని తెలిపారు.

## గోగులపాడులో బాల్య వివాహాలపై వ్యతిరేక ప్రతిజ్ఞ

రొంపిచర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త :: మండలంలోని గోగులపాడు గ్రామంలో మంగళవారం బాల్య వివాహాలకు వ్యతిరేకంగా జిల్లా చైల్డ్ ప్రొటక్షన్ యూనిట్ అధికారులు ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఐ సి పి ఎస్ అధికారులు నంద్యాల శైలజ, రామకృష్ణ, సూపర్వైజర్ మరియు కుమారి లు పాల్గొని మాట్లాడారు. బాల్యవివాహాల వల్ల జరిగే



నష్టాలను వివరించారు. సరైన వయస్సు రాకుండా వివాహాలు చేయటం వల్ల కలిగే నష్టాలను వివరించారు. బాలికల్లో చిన్న వయసులోనే తల్లి కావడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయని తెలిపారు. అదేవిధంగా చదువులు మధ్యలో ఆపి వివాహం చేయడం వలన జీవితం పట్ల సరైన అవగాహన కూడా వారిలో ఉండదన్నారు. దీంతో బాల్య వివాహాలు జరిగిన కుటుంబాలలో సమాజం పట్ల పూర్తిస్థాయిలో పరిజ్ఞానం లేకపోవడంతో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. మైనార్టీల వివాహంతో పుట్టే పిల్లలు కూడా ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటారని అన్నారు. బాల్యవివాహాలు చేసిన వారితో పాటు సహకరించిన వారికి చట్టప్రకారం శిక్షలు పడతాయని జిల్లా ఐ.సి.పి. ఎస్ అధికారులు అధికారులు తెలియజేశారు. తొలుత బాల్యవివాహాల వ్యతిరేక ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## వాలీబాల్ పోటీల్లో ఢిల్లీ స్కూల్ బాలికల విజయం

రొంపిచర్ల డిసెంబర్ 16 ప్రభాతవార్త ::ఈనెల 12, 13, తేదీలలో నరసరావుపేట పట్టణం సత్తెనపల్లి రోడ్డు లో ఉన్న జిల్లా క్రీడా ప్రాంగణంలో యూనివర్సిటీ బాలోత్సవం పోటీలు నిర్వహించారు. ఆటల పోటీలలో కేసనపల్లిలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాలికలు మంచి ప్రతిభ చూపారు. వాలీబాల్ అండర్



17 విభాగంలో మొదటి స్థానాన్ని సాధించారని స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం స్కూల్ లో ఏర్పాటు చేసిన విద్యార్థుల అభినందన కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ నాగోతు ప్రకాష్ రావు,డైరెక్టర్ నాగోతు సబిత లు మాట్లాడారు. గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## అంతర్రాష్ట్ర దొంగల అరెస్టు


నరసరావుపేట క్రైమ్, డిసెంబర్ 16, ప్రభాత వార్త::ఏడు రాష్ట్రాల్లో చోరీలకు పాల్పడిన అంతర్రాష్ట్ర చోరీ ముఠాను చిలకలూరిపేట పట్టణ పోలీసులు ఈనెల 15వ తేదీ మధ్యాహ్నం అరెస్టు చేసినట్లు నరసరావుపేట డిఎస్పి ఎం హనుమంతరావు మంగళవారం తెలిపారు. డిఎస్పి కార్యాలయంలో ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత నెల 28వ తేదీన చిలకలూరిపేటలోని గాంధీ పేటలో నివసిస్తున్న బైరా సుజాత గృహంలో గుర్తు తెలియని వ్యక్తులు సుమారు రూ 5,55,000విలువైన బంగారపు, వెండి వస్తువులు నగదు వాచీలు ,చోరీ చేసినట్లు



ఫిర్యాదు నమోదయింది. ఈ ఘటనను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పోలీసులు ప్రత్యేక బృందం ఏర్పాటు చేసి సాంకేతిక సహాయంతో నిందితులను గుర్తించారు. నిందితులు ఏడు రాష్ట్రాల్లో చోరీ లకు పాల్పడిన అంతరాష్ట్ర దొంగలుగా గుర్తించారు. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ జిల్లా పటేల్ నగర్ కు చెందిన నూర్ హసన్, హర్యానాకు చెందిన నోసద్, యామిన్, అబ్దుల్ గఫార్, సాహుల్ లను అరెస్టు చేసినట్లు ఆయన తెలిపారు. నిందితుల వద్దనుండి సుమారు నిందితుల వద్ద నుండి సుమారు రూ ఒక లక్ష 25 వేల ఎనిమిది వందలు విలువైన సొత్తును రికవరీ చేసినట్లు తెలిపారు.నిందితులు దుప్పట్లుఅమ్మేవారిగా పట్టణంలో పగటిపూటసంచరించేవారన్నారు. తాళం వేసిన ఇళ్లను గమనించి రాత్రి సమయంలో చోరీకి పాల్పడతారన్నారు. సాంకేతిక సహాయంతో నిందితులను అరెస్టు చేసిన చిలకలూరిపేట పట్టణ సి ఐ పి రమేష్ బాబు, సిబ్బందిని ఆయన అభినందించారు రివార్డు నిమిత్తం ఎస్పీకి సిఫారసు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## సహకార సంఘ ఉద్యోగులకు డీఎల్ఎస్ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలి

వరసరావుపేట టౌన్, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఉద్యోగులందరికి ప్రొసిడింగ్స్ ఇచ్చి డీఎల్ఎస్ఎఫ్ ఏర్పాటుతో జీతభత్యాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ల ఐక్యవేదిక డిమాండ్ చేసింది. మంగళవారం నరసరావుపేటలో పల్నాడు జిల్లా సహకార శాఖ అధికారి ఎం నాగరాజుకు నాయకులు వినతి పత్రం అం దజేశారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న వేతన సవరణలు చేయాలన్నారు. అప్పటివరకు మధ్యంతర గ్రాట్యూటీ చట్టాన్ని అమలుపరిచి చట్టప్రకారం గ్రాట్యూటీ చెల్లించాలన్నారు. 62 సం వత్సరాల రిటైర్మెంట్ వయస్సు అమలు పరచాలని కోరారు. ఉద్యోగులకు రూ 5 లక్షలకు తక్కువ కాకుండా ఆరోగ్య భీమా. రూ. 20 లక్షలు టర్మ్ ఇన్సూరెన్స్ పాలసీ చేయించి కుటుంబాలకు భరసా కల్పించాలన్నారు. ఉద్యోగలు



డ్యూటు పద్దులను రద్దు చేయాలన్నారు. తాత్కాలిక ఉద్యోగలు క్రమబద్ధీకరించాలన్నారు. అన్ని సేవలు సహకార సంఘాల ద్వారా రైతులకు అందే విదంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.2011 సంవత్సరం నుంచి చెల్లించవలసన డివిడెంట్ లేదా వడ్డీ చెల్లించి. రైతులకు న్యాయం చేయాలన్నారు. డిఎల్ఎస్ఎఫ్ను ఆప్కాబ్ డిసీసీబీలు పీఏసీఎస్లతో ఏర్పాటు చేసి 3 సంవత్సరాల నిబంధన ద్వారా నిరవదికంగా కొనసాగించి బదిలీలు చెయ్యాలని కోరారు. ఉద్యోగలు జీతభత్యాలను డీఎల్ఎస్ఎస్ ద్వారా నిరవధికంగా చెల్లించాలన్నారు. అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్స్ లేదా క్లర్క్స్ ను కంప్యూటర్ ఆపరేటర్ సినియార్టి ప్రాతిపదికిన జిల్లాలో ఖాళీగా ఉన్న సీతువో పదవులను వీరిని భర్తీ చేయాలని అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్స్ డిఎల్ సీ వ్వారా రిక్రూట్మెంట్ జరగాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పీ-4 విధానంతో పేదరిక నిర్మూలనకు కృషి: చీఫ్‌విప్ జీ.వీ

### కుటుంబాలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు పంపిణీ

నూజెండ్ల, డిసెంబర్16, ప్రభాతవార్త: రాష్ట్రంలోని పేదరిక నిర్మూలనకు సీఎం చంద్రబాబునాయుడు పీ-4 విధానంతో శ్రీకారం చుట్టారని చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. పీ4 పథకం కింద జీ.వీ దత్తత తీసుకున్న మండలంలోని కమ్మవారిపాలెం ఎస్టీ కాలనీ కుటుంబాలకు ఉచిత గా్యస్ కనెక్షన్లు



పంపిణీ కార్యక్రమం జీ.వీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి కూటమి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందన్నారు. ప్రతి కుటుంబానికి ప్రాథమిక అవసరాలు తీర్చడమే లక్ష్యంగా పీ4 విధానం తీసుకువచ్చామని పేర్కొన్నారు. దత్తత గ్రామాలు, కుటుంబాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం జరుగుతుందని చెప్పారు. సంక్షేమ పథకాల అమలులో ఏపీ దేశంలోని ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ప్రతి రంగంపై ప్రత్యేక దృష్టి సారించిన సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల ఉన్నతికి కృషి చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలు నిర్ధేశించుకోవాలి



నూజెండ్ల, డిసెంబర్16, ప్రభాతవార్త: ప్రతి విద్యార్థి ఉన్నత లక్షా ్యలు నిర్ధేశించుకొని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. మండలకేంద్రమైన నూజెండ్ల జెడ్పి సూ ్కల్ నందు పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉచిత స్టడీ మెటీరియల్స్ పంపిణీ కార్యక్రమం మంగళవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న జీ.వీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల కలిగి ఉంటే జీవితంలో ఏదైనా సాధించవచ్చు అని చెప్పారు. ప్రణాళికాబద్ధంగా పరీక్షలకు సన్నద్ధమై మంచి మార్కులతో సాధించి పాఠశాలకు వినుకొండ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అభిలషించారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ వర్కర్ల సంక్షేమానికి,అభివృద్ధికి ప్రభుత్వం కృషి: జీ.వీ

వినుకొండ, డిసెంబర్16, ప్రభాతవార్త: అంగన్‌వాడీ వర్కర్ల సంక్షేమానికి, అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు తెలిపారు. పట్టణంలోని జాషువా కళాప్రాంగణం నందు నియోజకవర్గంలోని అంగన్‌వాడీ వర్కర్లకు 5జీ మొబైల్స్ పంపిణీ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా



పాల్గొన్న జీ.వీ అంగన్‌వాడీలకు 5జీ మొబైల్స్ అందజేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో అంగన్‌వాడీలు అనేక ఇబ్బందులు పడ్డారని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచా్చక వారి సమస్యలు పరిష్కరించడం జరిగిందన్నారు. 5జీ మొబైల్స్ ద్వారా అంగన్‌వాడీ సేవలు మరింత వేగవంతం చేయడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నాగశ్రీనురాయల్, కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ధనలక్ష్మి వ్యాయామ కాలేజి విద్యార్థికి రెజ్లింగ్‌లో స్వర్ణం



ఈపూరు, డిసెంబర్16, ప్రభాతవార్త: గుంటూరు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఆధ్వర ్యంలో ఈ నెల 15న డి.ఎస్.ఏ స్టేడియం నందు జరిగిన అంతర్ కళాశాలల రెజ్లింగ్ పోటీల్లో మండలంలోని ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కాలేజి విద్యార్థి నందిగం విజయ్ కుమార్‌పాల్గొని 72 కేజీల విభాగంలో బంగారు పతకం సాధించినట్లు కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ చందు వెంకటరావు మంగళవారం తెలిపారు. పతకం సాధించిన విద్యార్థి విజయ్‌ను కాలేజి ఛైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, డైరెక్టర్ దరువూరి శ్రావ్య, అధ్యాపకులు ఆర్ బలరాంనాయక్, అరవింద్, ఎం.దాసు, సాయి ప్రసాద్ తదితరులు అభినందించారు.

## వినుకొండ పట్టణాన్ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేయడమే లక్ష్యం: జీ.వీ

వినుకొండ, డిసెంబర్16, ప్రభాతవార్త: వినుకొండ పట్టణాన్ని అభివృద్ధి పదంలో నడిపించి రాష్ట్రంలోనే ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యం అని చీఫ్‌విప్, ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. స్థానిక నర్సరావుపేట రోడ్డు నందు గల 22 ఎకరాల ఎన్నెస్పీ స్థలంలో చేపట్టబోయే అభివృద్ధి పనులు, నిర్మాణాల ఆకృతి, మాస్టర్‌ప్లాన్‌పై డీఆర్‌డిఏ మున్సిపల్ ప్లానింగ్ అధికారులతో జీ.వీ సమీక్ష, సమావేశం సోమవారం నిర్వహించారు. షాపింగ్‌కాంప్లెక్స్, పార్క్, కళ్యాణ మండపాలు, ప్రభుత్వ కా ర్యా ల య ా ల ు , బ్యా ం కి ం గ్ సెక్టార్‌తోపాటు ప్రజలకు ఉపయోగ పడేలా భవన నిర్మాణ సముదాయలు ఉండేలా రూపొందించిన మాస్టర్‌ప్లాన్‌పై



సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జీ.వీ మాట్లాడుతూ గత వైకాపా పాలనలో వినుకొండలో అభివృద్ధి ఏ మాత్రం జరగలేదన్నారు. తెదేపా హయాంలో ప్రతిపాదించిన అనేక ప్రాజెక్టులు పూర్తి చేయలేదన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చేందుకు అన్ని విధాలుగా కృషి చేస్తుందని, వినుకొండ పట్టణాన్ని అన్ని హంగులతో సుందరంగా తీరి ్చదిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నామని జీ.వీ పేర్కొన్నారు. కార్యక్రమంలో కూటమి నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.


## 13వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఏపీగా ప్రసాద్

నరసరావుపేట , డిసెంబర్ 16 ప్రభాతవార్త :: స్థానిక 13వ అదనపు జిల్లా సెషన్స్ కోర్టు ఏపీపీగా పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది జీవీఎస్ ప్రసాద్ ను నియమిస్తూ మంగళవారం ఉత్తర్వులు



జారీ అయ్యాయి. ఈ మేరకు ప్రిన్సిపల్ సెక్రటరీ ఉత్తర్వులు జారీ చేశారు. పట్టణానికి చెందిన ప్రసాద్ 1993 96 సంవత్సరంలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో న్యాయ శాస్త్రం అభ్యసించారు .1997 న్యాయవాదిగా నమోదయి పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాదులు సిహెచ్ఎల్ కాంతారావు, సిజే ప్రతాప్ ల వద్ద జూనియర్ గా సేవలందించారు. గతంలో ప్రసాద్ నరసరావుపేట న్యాయవాద సంఘ అధ్యక్షునిగా సేవలందించారు, జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శిగా కూడా సేవలందించారు. ఈ సందర్భంగా ప్రసాదును న్యాయవాదులు సీజే ప్రతాప్, ఎన్.వి నాగరాజు, బిరాన్ సలీం, కొండ సాంబశివరావు, మోర ప్రతాప్ రెడ్డి, బి పిచ్చేశ్వరరావు, మేదరమెట్ల నాగేశ్వరరావు, జీవి సుబ్బారావు, గుండాల సురేష్ బాబు, కే సీతారామాంజనేయులు తదితరులు అభినందించారు.

## సెంట్రల్ ఆఫీస్ సభ్యునిగా బంగారయ్య ఎంపిక



నకరికల్లు, డిసెంబర్ 16 ప్రభాతవార్త : : విద్యుత్ రంగ సంస్థలో గల కార్మిక సంఘం ఏపీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ హెచ్ 64 ఏఐటీయూసీ అనుబంధ సంస్థ సెంట్రల్ ఆఫీస్ సభ్యునిగా ఆర్. బంగారయ్యను ఎంపికయ్యారు. విద్యుత్ రంగ సంస్థలో నిరంతరం కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసే అతిపెద్ద కార్మిక సంఘం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ హెచ్ 64 ఏఐటీయూసీ అనుబంధ సంస్థ సెంట్రల్ ఆఫీస్ ప్రకటించిన సభ్యులలో సిపిడిసిఎల్ లో పనిచేస్తున్న ఆర్. బంగారయ్య కి సెంట్రల్ కమిటీ సభ్యునిగా అవకాశం దక్కింది. ఏఐటీయూసీ సభ్యులు నిరంతరము కార్మికుల హక్కుల కోసం యాజమాన్యంపై ఒత్తిడి చేస్తూ న్యాయపరమైన డిమాండ్లను సాధించడంలో ముందు ఉంటుందని, ఈ సంఘానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అయిన పొన్నం శివయ్య ప్రోత్సాహంతో నిరంతరం కార్మికుల పక్షాన నిలబడి సమస్యలను పరిష్కరించడానికి ముందుండి పోరాడుతామని బంగారయ్య తెలిపారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం



నకరికల్లు, డిసెంబర్ 16 ప్రభాతవార్త :::రోటరీ క్లబ్ ఆఫ్ నరసరావుపేట ఆద్వర్యంలో డాక్టర్ రామలింగారెడ్డి మ్యాక్స్ విజన్ కంటి వైద్యశాలచే కట్టుబడివారిపాలెం గ్రామంలోని ఎంపిపిఎస్ మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ హైస్కూల్స్ లో మంగళవారం ఉచిత కంటి వైద్య శిభిరం నిర్వహించారు. వైద్య శిబిరానికి ముఖ్య అతిధులుగా గ్రామ సర్పంచ్ చెన్నం శెట్టి సాంబశివరావు, గ్రామ స్కూల్ హెడ్ మాస్టర్ కనపర్తి హనుమయ్య, ప్రముఖ కంటి వైద్య నిపుణులు డాక్టర్ ఎం. చెంచిరెడ్డి, డాక్టర్ ఏ. శాంతిశ్రీ పాల్గొన్నారని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షేక్. కరీం మోహిద్దీన్ తెలిపారు. ఈ క్యాంపులో వైద్యులు సుమారు 234 చిన్నపిల్లలు మరియు 56 మంది గ్రామ ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారన్నారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ షేక్. కరీం మోహిద్దీన్, సెక్రెటరీ బి. మునీందర్ రెడ్డి, డైరెక్టర్ లింగా ఆంజనేయులు, కాకుమాను శ్రీనివాసరావు, జే. రాధాకృష్ణ, తాళ్ల రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

17-12Pg5 9_17-12Pg5.qxd 16/Dec/25 9:14 PM Page 1



# కోల్‌కతా మెస్సీ ఘటన: క్రీడామంత్రి రాజీనామా



**కోల్‌కతా, డిసెంబర్ 16:** అర్జెంటీని ఫుట్‌బాల్ దిగ్గజం లియోనెల్ మెస్సి పర్యటన వేళ కోల్‌కతా స్టేడియంలో ఉద్రిక్తతలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనపై బెంగాల్ ప్రభుత్వం దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. రాష్ట్ర క్రీడల మంత్రి అరూప్ బిశ్వాస్ తన పదవికి రాజీనామా చేశారు. స్టేడియంలో గందరగోళం విషయంలో ఆయనపై తీవ్ర విమర్శలు వస్తుండడంతో ఈ ఘటనపై న్యాయబద్ధంగా దర్యాప్తు జరిగేందుకు వీలుగా తాను రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీకి తన రాజీనామా లేఖను పంపినట్లు తెలిపారు. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్న విచారణ కమిటీ సూచనల మేరకు బెంగాల్ ప్రభుత్వం డిజిపి రాజీవ్‌కుమార్, బిధాన్‌నగర్ పోలీస్ కమిషనర్ ముఖేశ్‌కుమార్, యువజన వ్యవహారాలు క్రీడాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రాజేశ్ కుమార్ సిన్హాలకు షోకాజ్ నోటీసులు జారీ చేసింది. ఘటనలో లోపాలపై 24 గంటల్లోగా వివరణ ఇవ్వాలని ఆదేశించింది. బిధాన్‌నగర్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ అనీష్ సర్కార్‌ను విధుల నుంచి సస్పెండ్ చేసి, శాఖాపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు వెల్లడించారు. భారత పర్యటనలో భాగంగా కోల్‌కతా స్టేడియానికి వచ్చిన మెస్సి కొన్ని నిమిషాల్లోనే అక్కడి నుంచి వెళ్లిపోవడంతో ప్రేక్షకులు ఆగ్రహానికి గురయ్యారు. కొంత మంది బారికేడ్లను దాటి మైదానంలోకి దూసుకెళ్లారు. క్రీడాశాఖమంత్రి అరూప్ బిశ్వాస్, ఈవెంట్ నిర్వాహకుడు శతద్రు దత్తాను అరెస్టు చేయాలని నినాదాలు చేశారు. దీంతో ఈ ఘటనపై దర్యాప్తుకు రాష్ట్ర ప్రభుత్వం విచారణ కమిటీని ఏర్పాటు చేసింది.

# ఐదేళ్లూ సిఎం నేనే..

## అసెంబ్లీలో సిద్దరామయ్య ప్రకటన

**బెంగళూరు, డిసెంబరు 16:** కర్ణాటక రాజకీయాల్లో ముఖ్యమంత్రి పదవి మార్పుపై జరుగుతున్న ప్రచారానికి ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అసెంబ్లీ వేదికగా ముగింపు పలికారు. ప్రజలు తనను ఐదేళ్ల కాలానికి ఎన్నుకున్నారని, పూర్తికాలం తానే ముఖ్యమంత్రిగా కొనసాగుతానని మంగళవారం శాసనసభలో ఆయన తెగేసి చెప్పారు. ఉప ముఖ్యమంత్రి, పీసీసీ అధ్యక్షుడు డీకే శివకుమార్ సీఎం రేసులో ఉన్న నేపథ్యంలో సిద్ధరామయ్య చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గతంలో సీఎం పదవి మార్పుపై అధిష్ఠానం ఏ నిర్ణయం తీసుకున్నా కట్టుబడి ఉంటానని చెప్పిన సిద్ధరామయ్య, ఇప్పుడు అందుకు భిన్నంగా మాట్లాడటం గమనార్హం. అసెంబ్లీ సమావేశాల్లో డీసీసీ బ్యాంకుల ద్వారా రైతులకు రుణాల పంపిణీలో వివక్ష జరుగుతోందన్న అంశంపై చర్చ జరిగింది. ముఖ్యంగా సిద్ధరామయ్య సన్నిహితుడు కేఎన్ రాజన్న ప్రాతినిధ్యం వహిస్తున్న మధుగిరి, డీకే శివకుమార్ మద్దతుదారుడైన హెచ్‌డీ రంగనాథ్ ప్రాతినిధ్యం వహిస్తున్న కుణిగల్ నియోజక వర్గాల ప్రస్తావన వచ్చింది. ఈ సమయంలో జోక్యం చేసుకున్న ప్రతిపక్ష నేత ఆర్. అశోక్, ఇది కాంగ్రెస్‌లోని అంతర్గత కలహాల ఫలితమేమోనని వ్యాఖ్యానించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ అగ్నికి ఆజ్యం పోసే పనులు చేయవద్దని హితవు పలికారు. అయితే, పార్టీలో అగ్గి ఉందని ముఖ్యమంత్రే ఒప్పుకున్నారని అశోక్ ఎద్దేవా చేశారు. తాను కేవలం సామెత మాత్రమే చెప్పానని సిద్ధరామయ్య స్పష్టం చేసినప్పటికీ, బీజేపీ ఎమ్మెల్యేలు ఈ అంశాన్ని వదల్లేదు. కాంగ్రెస్‌లో కొందరు నేతలు సీఎం అయ్యేందుకు ప్రత్యేక పూజలు, యాగాలు చేస్తున్నారని అశోక్ విమర్శించారు. దీనిపై సిద్ధరామయ్య తీవ్రంగా స్పందిస్తూ, తమ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదని, 140 మంది ఎమ్మెల్యేలు తనతోనే ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు ఎన్ని ప్రయత్నాలు చేసినా తమ నేతలు రెచ్చిపోరని అన్నారు. ఈ క్రమంలో అశోక్ సూటిగా మీరు నిజంగా పూర్తికాలం సీఎంగా ఉంటారా అని ప్రశ్నించారు. దీనికి సిద్ధరామయ్య బదులిస్తూ, వినండి ప్రజలు మమ్మల్ని ఐదేళ్లపాటు ఆశీర్వదించారు. పూర్తికాలం నేనే ముఖ్యమంత్రిగా ఉంటానని నిక్కచ్చిగా తేల్చిచెప్పారు.

# ఇమ్రాన్‌ను జైల్లో పెట్టి.. మునీర్‌కు సర్వాధికారాలా?

## ఐక్యరాజ్యసమితిలో పాక్‌ను ఎండగట్టిన భారత్



**న్యూయార్క్, డిసెంబరు 16:** ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో దాయాది పాకిస్థాన్‌ను భారత్ మరోసారి ఎండగట్టింది. శాంతి గురించి బహిరంగంగా చర్చ సందర్భంగా జమ్మూ కాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించిన పాక్‌కు భారత్ గట్టిగా బదులిచ్చింది. పాకిస్థాన్ మాజీ ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను జైలుకు పంపి.. అతడికి విరోధి అయిన ఆసిమ్‌మునీర్‌కు సర్వాధికారాలు ఇచ్చిన ఘనత ఆ దేశానికే దక్కుతుందంటూ చురకలంటించింది. 'లీడర్‌షిప్ ఫర్ పీస్' అనే అంశంపై ఐక్యరాజ్య సమితి భద్రతా మండలిలో బహిరంగ చర్చ జరిగింది. ఈ చర్చ సందర్భంగా పాక్ ప్రతినిధి ఆసిమ్ ఇఫ్తికార్ అహ్మద్ మాట్లాడుతూ.. జమ్మూకాశ్మీర్ అంశాన్ని ప్రస్తావించారు. అంతేకాదు సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఏకపక్షంగా నిలిపివేసిందంటూ ఆరోపణలు చేశారు. పాక్ వ్యాఖ్యలపై భారత్ ధీటుగా బదులిచ్చింది. ఈ మేరకు ఐరాస భారత్ శాశ్వత ప్రతినిధి హరీశ్ పర్వతనేని మాట్లాడుతూ.. జమ్మూ కాశ్మీర్, లద్దాఖ్‌లు భారత్‌లో అంతర్భాగమని, వాటిని విడదీయలేమని పునరుద్ఘాటించారు. భారత్‌కు, దేశంలోని ప్రజలకు హానికలిగించడంపైనే పాక్ దృష్టి ఉంటుందని విమర్శించారు. ఇక సింధూ జలాల ఒప్పందాన్ని భారత్ ఎందుకు ముగించిందో కూడా ఈ సందర్భంగా హరీశ్ పర్వతనేని వివరించారు. భారత్ 65 యేళ్ల కిందట విశ్వాసం, సంకల్పం, స్నేహ స్ఫూర్తితో సింధూ జలాల ఒప్పందం కుదుర్చుకుందని గుర్తు చేశారు. ఈ ఆరున్నర దశాబ్దాలుగా భారత్‌పై పాక్ మూడు యుద్ధాలు, వేలాది ఉగ్రదాడులకు పాల్పడి ఒప్పందాన్ని ఉల్లంఘించిందని మండిపడ్డారు. గత నాలుగు దశాబ్దాల్లో పాక్ జరిపిన ఉగ్రదాడుల్లో పదివేల మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయినట్లు చెప్పారు. ఈ యేడాది ఏప్రిల్‌లో జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడిని కూడా పర్వతనేని హరీశ్ ప్రస్తావించారు. ఈ దాడిలో ఓ విదేశీయుడు సహా 26 మంది పౌరులు మరణించినట్లు గుర్తు చేశారు. అందుకే ప్రపంచ ఉగ్రవాదానికి కేంద్రంగా ఉన్న పాకిస్థాన్.. ఉగ్రవాదానికి మద్దతు ముగించే వరకూ ఈ ఒప్పందాన్ని నిలుపుదల చేస్తామని ప్రకటించినట్లు వివరించారు. పాక్ ఉగ్రవాదం ఏ రూపంలో వచ్చిన భారత్ దాన్ని శక్తిమంతంగా ఎదుర్కొంటుందన్నారు.

# ఎంజిఎన్‌రేగా పేరు మార్పుపై ప్రియాంక తీవ్ర నిరసన

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కొత్త చట్టాన్ని తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించడంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ లోక్‌సభలో వికసిత్ భారత్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్లు2025ను ప్రవేశపెట్టారు. ఈ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. కాంగ్రెస్ అగ్ర నాయకురాలు, వయనాడ్ ఎంపీ ప్రియాంక గాంధీ వాద్రా ఈ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. లోక్‌సభలో రూల్ 72(1) కింద ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నట్లు ప్రియాంక తెలిపారు. గత 20 ఏళ్లుగా గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పిస్తూ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన చట్టాన్ని బలహీనపరిచే కొత్త బిల్లును మేం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని ఆమె స్పష్టం చేశారు. కొత్త చట్టం ప్రకారం డిమాండ్ ఆధారిత నిధుల కేటాయింపు విధానాన్ని రద్దు చేసి, కేంద్రమే ముందుగా నిధులు నిర్ణయించేలా మార్పులు చేస్తున్నారని ఆమె ఆరోపించారు. దీనివల్ల గ్రామ సభల పాత్ర కూడా బలహీనపడుతుందని, ఇది రాజ్యాంగ విరుద్ధమని అన్నారు.

చాలా రాష్ట్రాలకు కేంద్రం వాటాను 60 శాతానికి తగ్గించడం వల్ల ఇప్పటికే జీఎస్టీ బకాయిల కోసం ఎదురుచూస్తున్న రాష్ట్రాలపై మరింత భారం పడుతుందని ప్రియాంక ఆందోళన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ట్రెజరీ బెంచీల నుంచి కుటుంబం గురించి ఒకరు వ్యాఖ్యానించగా మహాత్మా గాంధీ నా కుటుంబ సభ్యుడు కాదు, కానీ నా కుటుంబ సభ్యుడి లాంటి వారు. దేశం మొత్తం అలాగే భావిస్తుందని ఆమె గట్టిగా బదులిచ్చారు. మరోవైపు, ఈ విమర్శలపై ప్రభుత్వ వర్గాలు స్పందిస్తూవికసిత్ భారత్ 2047 లక్ష్యానికి అనుగుణంగానే ఈ బిల్లును రూపొందించినట్లు తెలిపాయి.

# గాంధీ ఉపాధి పథకానికి చెల్లుచీటీ!



## ఆ స్థానంలో కొత్త పథకం తెస్తున్న ఎన్డీయే సర్కారు

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** దేశ గ్రామీణ ఉపాధి వ్యవస్థలో భారీ మార్పులకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రెండు దశాబ్దాలుగా అమల్లో ఉన్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో సరికొత్త చట్టాన్ని తీసుకురానుంది. "వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ్)" బిల్లు, 2025 పేరుతో రూపొందించిన ఈ బిల్లును కేంద్రం లోక్‌సభలో ప్రవేశపెట్టేందుకు సిద్ధమైంది. వికసిత భారత్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా గ్రామీణ ఉపాధి, అభివృద్ధి కార్యక్రమాలను తీర్చిదిద్దడమే ఈ కొత్త చట్టం ముఖ్య ఉద్దేశం. ఉపాధి హామీ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగుపడినప్పటికీ, దాని అమలులో అనేక నిర్మాణాత్మక లోపాలు ఉన్నాయని కేంద్రం భావిస్తోంది. నిధుల దుర్వినియోగం, డిజిటల్ హాజరును పక్కదారి పట్టించడం, చేపట్టిన పనులకు, పెట్టిన ఖర్చుకు పొంతన లేకపోవడం వంటి సమస్యలు వ్యవస్థను బలహీనపరిచాయని పేర్కొంది. ఈ నేపథ్యంలోనే పాత చట్టాన్ని రద్దు చేసి, మరింత ఆధునిక, పారదర్శక విధానాలతో కూడిన కొత్త చట్టాన్ని తీసుకురావాల్సిన అవసరం ఏర్పడిందని వివరించింది. ప్రస్తుత ఉపాధి హామీ పథకం కింద ప్రతి గ్రామీణ కుటుంబానికి ఏడాదికి 100 రోజుల పని దినాలు కల్పిస్తుండగా, కొత్త బిల్లులో దీనిని 125 రోజులకు పెంచారు. నైపుణ్యం అవసరం లేని పనులు చేయడానికి ముందుకొచ్చే వయోజన సభ్యులకు ఈ గ్యారెంటీ వర్తిస్తుంది. నిధుల కేటాయింపులో మార్పు: ప్రస్తుతం అమల్లో ఉన్న ఉపాధి హామీ చట్టం ప్రకారం, నైపుణ్యం లేని కార్మికుల వేతనాల ఖర్చును పూర్తిగా కేంద్ర ప్రభుత్వమే భరిస్తోంది. పనులకు అవసరమైన సామగ్రి ఖర్చులో నాలుగింట మూడు వంతులు (75 శాతం), నైపుణ్యం కలిగిన, పాక్షిక నైపుణ్యం ఉన్న కార్మికుల వేతనాల్లో నాలుగింట మూడు వంతుల వాటాను కూడా కేంద్రమే అందిస్తోంది. సాధారణ రాష్ట్రాల్లో కూలీల వేతనాల చెల్లింపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వాటా 60:40 నిష్పత్తిలో ఉంటుంది. ప్రత్యేక కేటగిరీ ప్రాంతాలకు ఇది 90:10గా ఉంటుంది. నిరుద్యోగ భృతిని మాత్రం రాష్ట్రాలే చెల్లించాల్సి ఉంటుంది. వ్యవసాయ పనులు ఎక్కువగా ఉండే కాలంలో కూలీల కొరతను నివారించేందుకు రాష్ట్రాలకు కొత్త అధికారాన్ని కల్పించారు. ఒక ఆర్థిక సంవత్సరంలో గరిష్ఠంగా 60 రోజుల పాటు పనులను నిలిపివేయవచ్చు. ఈ 60 రోజులు నిరంతరాయంగా ఉండాల్సిన అవసరం లేదు. మిగిలిన రోజుల్లో కార్మికులకు పూర్తి 125 రోజుల పని కల్పించాల్సి ఉంటుంది. కూలీలకు ప్రతి వారం వేతనాలు చెల్లించాలని, గరిష్ఠంగా పదిహేను రోజులకు మించి ఆలస్యం చేయరాదని బిల్లులో స్పష్టంగా పేర్కొన్నారు. కొత్త వ్యవస్థలో పారదర్శకత, జవాబుదారీతనం పెంచేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగించనున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత మోసాల గుర్తింపు, జీపీఎస్, మొబైల్ ఆధారిత పర్యవేక్షణ, రియల్‌టైమ్ డాష్‌బోర్డులు, మెరుగైన సోషల్ ఆడిట్‌లు వంటివి అమలు చేయనున్నారు. కేంద్ర, రాష్ట్ర స్థాయిల్లో పర్యవేక్షణ కమిటీలు కూడా ఏర్పాటు కానున్నాయి. ఈ చట్టం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉత్పాదక ఆస్తుల కల్పన, నీటి భద్రత, మౌలిక వసతుల కల్పన పెరుగుతుంది. తద్వారా గ్రామీణుల ఆదాయాలు పెరిగి, ఆర్థిక స్థితి మెరుగుపడుతుంది. వలసలు తగ్గుముఖం పడతాయి. విత్తనాలు వేసే, పంట కోతల సమయంలో 60 రోజుల పాటు పనులకు విరామం ఇవ్వడం వల్ల వ్యవసాయ పనులకు కూలీల కొరత ఉండదు. నీటిపారుదల పనులకు అధిక ప్రాధాన్యత ఇవ్వడం వల్ల భూగర్భ జలాలు పెరిగి, ఎక్కువ కాలం పంటలు పండించే అవకాశం కలుగుతుంది. 125కి పెరగడంతో కూలీల వార్షిక ఆదాయం పెరుగుతుంది. ప్రతి వారం వేతనాలు చెల్లించడం, గరిష్ఠంగా పదిహేను రోజుల్లోపు చెల్లింపులు పూర్తిచేయాలనే నిబంధన వారికి ఆర్థిక భరోసా ఇస్తుంది.

# నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్‌కు ఊరట

**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ అగ్రనేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు తాత్కాలిక ఊరట లభించింది. ఈ కేసుకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దాఖలు చేసిన ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు నిరాకరించింది. ఈ సందర్భంగా దర్యాప్తు తీరుపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఈడీ అధికారులు ఏ ఎఫ్ఐఆర్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారని కోర్టు ప్రశ్నించింది. కేవలం బీజేపీ నేత సుబ్రమణియన్ స్వామి ఇచ్చిన ప్రైవేట్ ఫిర్యాదు ఆధారంగా నమోదైన కేసులో ఛార్జ్‌షీట్‌ను పరిగణనలోకి తీసుకోలేమని స్పష్టం చేసింది. మేజిస్ట్రేట్ ఇచ్చిన సమన్ల ఆదేశాల మేరకు కాకుండా, ఎఫ్ఐఆర్ ఆధారంగానే కేసు విచారణ జరగాలని పేర్కొంది. అయితే, ఈ కేసులో తదుపరి దర్యాప్తు కొనసాగించడానికి ఈడీకి న్యాయస్థానం అనుమతి ఇచ్చింది. దర్యాప్తును నిలిపివేయలేదని స్పష్టం చేసింది.

అదే సమయంలో, ఈ దశలో నిందితులుగా ఉన్న సోనియా, రాహుల్ గాంధీలకు ఎఫ్ఐఆర్ కాపీని పొందే అర్హత లేదని కూడా కోర్టు పేర్కొనడం గమనార్హం. తాజా పరిణామంతో గాంధీ కుటుంబానికి ఈ కేసులో కొంత ఉపశమనం లభించినట్లయింది.

# అత్యవసర లాండింగ్‌లో కుప్పకూలిన విమానం

## ఏడుగురు సజీవదహనం



**మెక్సికోసిటీ, డిసెంబరు 16:** మెక్సికోలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. అత్యవసర ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తూ ఓ ప్రైవేట్ విమానం కుప్పకూలిన ఘటనలో ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఈ విషయాన్ని మెక్సికో స్టేట్ సివిల్ ప్రొటెక్షన్ కోఆర్డినేటర్ అడ్రిన్ హెర్నాండెజ్ అధికారికంగా ధ్రువీకరించారు. మెక్సికో సిటీకి పశ్చిమాన సుమారు 50 కిలోమీటర్ల దూరంలో ఉన్న టొలుకా ఎయిర్‌పోర్ట్‌కు సమీపంలోని శాన్ మాటియో అటెంకో అనే పారిశ్రామిక ప్రాంతంలో ఈ దుర్ఘటన జరిగింది. పసిఫిక్ తీరంలోని అకాపుల్కో నుంచి బయల్దేరిన ఈ విమానంలో ఇద్దరు సిబ్బంది, ఎనిమిది మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన చాలా గంటల తర్వాత కూడా ఏడు మృతదేహాలను మాత్రమే గుర్తించినట్లు అధికారులు తెలిపారు. సమీపంలోని సాకర్ మైదానంలో విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేసేందుకు పైలట్ ప్రయత్నించినట్లు తెలుస్తోంది. అయితే, అదుపుతప్పిన విమానం ఓ వాణిజ్య భవనం పైకప్పును బలంగా ఢీకొట్టింది. దీంతో ఒక్కసారిగా భారీగా మంటలు చెలరేగాయి. ముందుజాగ్రత్త చర్యగా ప్రమాద స్థలం నుంచి సుమారు 130 మందిని ఖాళీ చేయించినట్లు శాన్ మాటియో అటెంకో మేయర్ అనా మునిజ్ వెల్లడించారు. ప్రమాదానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు.

## బ్రెజిల్‌లో ఈదురుగాలులకు కూలిపోయిన

# 'స్టాట్యూ ఆఫ్ లిబర్టీ'

**బ్రాసిలియా, డిసెంబరు 16:** బ్రెజిల్‌లో భారీ ఈదురు గాలుల కారణంగా ఓ షాపింగ్ స్టోర్ వెలుపల ఏర్పాటు చేసిన స్టాట్యూ ఆఫ్ లిబర్టీ నమూనా విగ్రహం కుప్పకూలింది. గ్వాబా నగరంలో నిన్న ఈ ఘటన చోటుచేసుకుంది. అదృష్టవశాత్తు ఈ ప్రమాదంలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదు. ఈ ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. పోర్టో అలెగ్రే మెట్రోపాలిటన్ ప్రాంతంలోని "హవన్" రిటైల్ స్టోర్ కార్ పార్కింగ్ ఏరియాలో ఈ 24 మీటర్ల ఎత్తైన విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆ ప్రాంతంలో గంటకు 90 కిలోమీటర్లకు పైగా వేగంతో బలమైన గాలులు వీచాయి. ఈ గాలుల ధాటికి తట్టుకోలేక విగ్రహం నెమ్మదిగా పక్కకు ఒరిగి, పార్కింగ్‌లో ఉన్న వాహనాల సమీపంలో కూలిపోయింది. ఈ ఘటనపై హవన్ స్టోర్ యాజమాన్యం ఒక ప్రకటన విడుదల చేసింది. దేశంలో నిర్దేశించిన సాంకేతిక ప్రమాణాలకు అనుగుణంగానే విగ్రహాన్ని నిర్మించామని, అయినప్పటికీ అంతర్గత విచారణ జరుపుతున్నామని తెలిపింది. ప్రమాదాన్ని ముందే పసిగట్టి ఆ ప్రాంతాన్ని ఖాళీ చేయించడం వల్ల ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని పేర్కొంది. బ్రెజిల్ అధికారులు కూడా ఈ ఘటనపై విచారణ చేపట్టారు. స్థానిక అధికారులు వేగంగా స్పందించారని గ్వాబా మేయర్ మార్సెలో మరానటా ప్రశంసించారు. వాతావరణ శాఖ ముందుగానే ఈ ప్రాంతంలో తుపాను హెచ్చరికలు జారీ చేసింది. శీతల గాలుల ప్రభావంతో ఈ పరిస్థితి ఏర్పడిందని, ఇవాళ్టి నుంచి వాతావరణం మెరుగుపడే అవకాశం ఉందని అధికారులు తెలిపారు.

# మంటల్లో కాలి బస్సులు బుగ్గి.. 13 మంది మృత్యువాత

**లక్నో, డిసెంబరు 16:** ఉత్తరప్రదేశ్‌లోని మథుర వద్ద ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్ హైవేపై ఘోర ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. మంగళవారం తెల్లవారుజామున పొగమంచు కారణంగా బస్సులు, కార్లు ఒకదానికొకటి ఢీ కొన్నాయి. ఆ తర్వాత భారీగా మంటలు చెలరేగి.. వాహనాలు దగ్ధమయ్యాయి. ఈ దుర్ఘటనలో మృతుల సంఖ్య 13కు పెరిగినట్లు అధికారులు తాజాగా తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు 80 మంది గాయపడినట్లు వెల్లడించారు. మంగళవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో ఢిల్లీ-ఆగ్రా ఎక్స్‌ప్రెస్ హైవేపై పది బస్సులు, పలు కార్లు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో బస్సులకు మంటలు అంటుకున్నాయి. పెద్ద ఎత్తున అగ్నికీలలు ఎగసిపడటంతో ఏడు బస్సులు, కార్లు కాలి బూడిదయ్యాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని 11 అగ్నిమాపక శకటాలతో మంటలను అదుపు చేశారు.


# బిబిసిపై ట్రంప్ రూ.90వేల కోట్లకు దావా




**మియామి, డిసెంబరు 16:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ప్రఖ్యాత మీడియా సంస్థ బీబీసీ మధ్య వివాదంమరింతగారాజుకుంది. 2021 జనవరి 6వ తేదీన ఆయన చేసిన ప్రసంగాన్ని బీబీసీ ఛానల్ తప్పుడు అర్థం వచ్చేలా మార్చేసి ప్రసారం చేయడం వల్లే క్యాపిటల్ హిల్‌లో అల్లర్లు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో బీబీసీకి ట్రంప్ తాజాగా గట్టి షాకిచ్చారు. సంస్థపై పరువు నష్టం దావా వేశారు. 10 బిలియన్ డాలర్ల నష్టపరిహారం డిమాండ్ చేశారు. మియామిలోని ఫెడరల్ కోర్టులో ట్రంప్ దావా వేశారు. భారత కరెన్సీలో ఈ పది బిలియన్ డాలర్లు అంటే సుమారు 90 వేల కోట్ల రూపాయలు అన్న మాట. భారీ మొత్తం డిమాండ్‌చేస్తూ ట్రంప్ బిబిసి పనిపడతామన్నట్లుగా ఈ దావా దాఖలుచేసినట్లు తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే, 2020లో జరిగిన దేశాధ్యక్ష ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత 2021 జనవరి 6న వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్‌పై ఆయన మద్దతుదారులు దాడి చేశారు. ఆ సందర్భంగా ట్రంప్ దాదాపు గంటసేపు ప్రసంగించారు. దీనిపై బీబీసీ ప్రసారం చేసిన డాక్యుమెంటరీలో తన ప్రసంగాన్ని వక్రీకరించారని ట్రంప్ ఆరోపిస్తున్నారు. ఇక ఈ వివాదం నేపథ్యంలో ట్రంప్‌కు బీబీసీ క్షమాపణలు కూడా చెప్పింది. బీబీసీ ఛైర్మన్ సమీర్ షా వైట్‌హౌజ్‌కు ప్రత్యేకంగా లేఖ రాశారు. ట్రంప్ ప్రసంగాన్ని ఎడిట్ చేసిన అంశంలో తనతో పాటు సంస్థ క్షమాపణలు చెబుతున్నట్లు పేర్కొన్నారు. తాము ప్రసారం చేసిన ఆ వివాదాస్పద డాక్యుమెంటరీని మళ్లీ ప్రసారం చేసే ప్రణాళిక లేదని బీబీసీ వెల్లడించింది. తాము ఎడిట్ చేసిన ట్రంప్ ప్రసంగం తప్పుదోవ పట్టించే రీతిలో ఉన్నట్లు అంగీకరిస్తున్నామని బీబీసీ చెప్పింది. దీన్ని ఫేక్ న్యూస్‌గా అభివర్ణించారు. వార్తల తయారీలో ఏఐ వినియోగంపై అమెరికా, ఐరోపా దేశాల్లో ఆందోళనలు పెరుగుతున్న నేపథ్యంలో ట్రంప్ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఇదే సమయంలో చైనా, మానవ హక్కుల అంశంపై స్పందిస్తూ హాంకాంగ్ మీడియా వ్యాపారి జిమ్మీ లై కేసును తాను నేరుగా అధ్యక్షుడు జిన్‌పింగ్ ప్రస్తావించారు.

# సంక్షిప్తంగా..

## భర్తపై సెలీనా జైట్లీ రూ.100 కోట్ల పరిహారం కోరుతూ కేసు



ముంబయి, డిసెంబరు 16: బాలీవుడ్ నటి సెలినా జైట్లీ తన భర్త, ఆస్ట్రియాకు చెందిన హోటల్ వ్యాపారి పీటర్ హాగ్‌పై ముంబై కోర్టులో గృహ హింస కేసు దాఖలు చేశారు. 15 ఏళ్ల తమ వైవాహిక జీవితంలో భర్త నుంచి శారీరక, మానసిక, లైంగిక వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె ఆరోపించారు. పరిహారంగా రూ.100 కోట్లతో పాటు, నెలకు రూ.10 లక్షల భరణం ఇప్పించాలని ఆమె కోర్టును అభ్యర్థించారు. సెలినా జైట్లీ నవంబర్ 25న అంధేరి మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో ఈ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయస్థానం, ఇరుపక్షాలనూ తమ ఆదాయ వివరాలతో కూడిన అఫిడవిట్లను జనవరి 27లోగా సమర్పించాలని ఆదేశించింది. గృహ హింస చట్టం కింద దాఖలైన ఈ ఫిర్యాదుపై సమాధానం ఇవ్వాలని పీటర్ హాగ్‌ను కోర్టు ఆదేశించింది. తన పిటిషన్‌లో సెలినా పలు తీవ్ర ఆరోపణలు చేశారు.

## గ్రీన్‌కార్డు ఇంటర్వ్యూకు వెళ్లిన భారత సంతతి మహిళ అరెస్ట్



**వాషింగ్టన్, డిసెంబర్ 16:** అమెరికాలో 30 ఏళ్లుగా నివసిస్తున్న 60 ఏళ్ల భారత సంతతి మహిళ, తన గ్రీన్ కార్డ్ ఇంటర్వ్యూ చివరి దశలో ఉండగా ఇమ్మిగ్రేషన్ అధికారుల చేతిలో అరెస్టయ్యారు. బబ్లీజీత్ కౌర్ అలియాస్ బబ్లీ అనే ఈ మహిళ, గ్రీన్ కార్డ్ దరఖాస్తుకు సంబంధించిన బయోమెట్రిక్ స్కాన్ అపాయింట్‌మెంట్‌కు వెళ్లినప్పుడు ఈ సంఘటన జరిగింది. 1994 నుంచి అమెరికాలో ఉంటున్న బబ్లీజీత్ కౌర్ ఈనెల 1న యూఎస్ ఇమ్మిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ కార్యాలయానికి వెళ్లారు. ఆమె ఫ్రంట్ డెస్క్ వద్ద ఉండగా, పలువురు ఫెడరల్ ఏజెంట్లు భవనంలోకి ప్రవేశించి, ఆమెను గదిలోకి పిలిచి అరెస్ట్ చేస్తున్నట్లు చెప్పారని కుమార్తె జ్యోతి తెలిపారు. అటార్నీతో ఫోన్‌లో మాట్లాడేందుకు అనుమతి ఇచ్చినప్పటికీ, ఆమెను అదుపులోకి తీసుకున్నారు.

## ఇదే మెషిన్‌పై నాలుగుసార్లు గెలిచా .. ఇవిఎంలపై సుప్రియాసూలె

**మహారాష్ట్ర , డిసెంబర్ 16:** ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరుపై ఎన్నికల సమయాల్లో ప్రతిపక్షాలు విమర్శలు చేయడాన్ని ఎన్సీపి ఎంపి సుప్రియా సూలె తప్పుబట్టారు. మహారాష్ట్ర ఎన్నికల్లో బిజెపి విజయానికి ఇవిఎంలు, వివిప్యాట్‌లను అనుమానించలేనని అన్నారు. మహారాష్ట్రలోని బారామతి నుంచి తాను అదే మెషిన్‌పై నాలుగుసార్లు గెలిచానన్నారు. ఎన్నికల సంస్కరణలపై జరిగిన చర్చలో సుప్రియా సూలె ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సంస్కరణల చర్చలో కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు బిజెపి ఎన్నికల కమిషన్‌ను వాడుకుంటోందని ఆరోపించారు. మహారాష్ట్ర ఎన్నికల్లో ఇవిఎం రిగ్గింగ్ జరిగిందంటూ ఆరోపించారు. ఎన్నికల కమిషనర్లను నియమించే ఎంపిక ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారని ప్రశ్నించారు.

## బెంగాల్‌లో 58 లక్షల ఓట్లు తొలగింపు!

**కోల్‌కతా, డిసెంబరు 16:** పశ్చిమబెంగాల్‌లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) చేపట్టిన విషయం తెలిసిందే. ప్రత్యేక ఓటరు సర్వే తర్వాత ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు మంగళవారం విడుదల చేశారు. అయితే అ జాబితా నుంచి 58 లక్షలకుపైగా ఓట్లను అధికారులు తొలగించారు. అందులో 24 లక్షల మంది మరణించారని, మరో 19 లక్షల మంది ఇతర ప్రాంతాల్లో స్థిరపడ్డారని అధికారులు గుర్తించారు. మరో 12 లక్షల మంది తప్పిపోయారని, 1.3 లక్షల పేర్లు నకిలీవిగా గుర్తించారు. ఈ మేరకు జాబితా నుంచి ఆ పేర్లను తొలగించారు. ఈ వ్యవహారం ప్రస్తుతం రాజకీయంగా తీవ్ర దుమారం రేపుతోంది,

## ఆకును ఉమ్మినందుకు రూ.30 వేల జరిమానా

**లండన్, డిసెంబరు 16:** వైద్యుడి సలహా మేరకు వాకింగ్ కు వెళ్లిన ఓ వృద్ధుడికి చేదు అనుభవం ఎదురైంది. పార్క్ లో నడుస్తుండగా గాలికి ఎగిరొచ్చిన ఓ ఆకు వృద్ధుడి నోట్లో పడింది. వెంటనే ఆయన ఉమ్మేయడం ద్వారా దానిని బయట పారేశారు. ఇది గమనించిన ఇద్దరు ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు ఆ వృద్ధుడికి ఏకంగా రూ.30 వేల జరిమానా విధించారు. ఇంగ్లాండ్ లోని లింకన్ షైర్ లో 86 ఏళ్ల వృద్ధుడికి ఈ జరిమానా విధించారు. వాకింగ్ చేయాలన్న వైద్యుడి సలహా మేరకు సౌత్ పరేడ్ కార్ పార్క్ లో నిత్యం నడకకు వెళుతుండేవాడు. ఒకరోజు వాకింగ్ పూర్తి చేసుకుని అక్కడున్న బెంచీపైన కూర్చున్నపుడు బాగా గాలి వీయడంతో ఓ ఆకు ఎగిరి వచ్చి మార్ష్ నోట్లో పడటంతో వెంటనే దానిని బయటకు ఉమ్మేశారు. ఇది గమనించిన ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు మార్ష్ కు 250 పౌండ్ల జరిమానా విధించారు.

17-12Pg6exHMNWJQE 10_17-12Pg6exHMNWJQE.qxd 16/Dec/25 10:45 PM Page 1





# గౌరమ్మ దర్శనం

## మహిళా భక్తుల సంబరం

శ్రీకాళహస్తి, డిసెంబరు 16 ప్రభాతవార్త: దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి గాంచిన శ్రీకాళహస్తీశ్వరాలయంలో నెల నెలా ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో ధనుర్మాసం నెల రోజుల పాటు గొబ్బెమ్మను గ్రామోత్సవం నిర్వహించటం ఆనవాయితీ. ధనుర్మాసం సందర్భంగా అమ్మవారిని గొబ్బెమ్మగా ఊరేగించటం ఆనవాయితీ. ఈ నేపథ్యంలో మంగళవారం ధనుర్మాసం సందర్భంగా అమ్మవారు గొబ్బెమ్మగా అలంకరించి గ్రామోత్సవం నిర్వహించారు. అలంకార మండపంలో దేవేరిని కన్నుల పండువగా అలంకరించి బోయిలు మోసుకుంటూ శివయ్య మండపం నుంచి రాజగోపురం గుండా వాహనాల మండపం వద్దకు చేర్చారు. అక్కడ నుంచి వాహనంపై అమ్మవారిని గ్రామోత్సవం నిర్వహించారు. గొబ్బెమ్మ పట్టణంలో గ్రామోత్సవం రావటంతో ఇంటింటా నాలుగు మాడ వీధుల్లో అమ్మవారికి హారతులందించి మొక్కులు తీర్చుకున్నారు. నాలుగు మాడావీధుల్లోని ఇంటింటి ముందు మహిళలు చక్కగా సంప్రదాయం ఉట్టిపడేటట్లు ముగ్గులు వేసి మధ్యలో గొబ్బెమ్మను ఏర్పాటు చేసి పూజలు నిర్వహించారు. ఉత్సవంతోపాటు ఆలయానికి చెందిన ఇన్‌స్పెక్టర్లు హాజరయ్యారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో ధనుర్మాసం సందర్భంగా దర్శన వేళలు మార్పు చేసినట్లు ఇఓ ఇఓ డి.బాపిరెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 16 నుంచి జనవరి 15 వరకు దర్శన వేళలను ఉత్సవాల వివరాల్ని ఆయన ప్రకటించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే అభిషేకాల్లో శివయ్య జన్మదిన నక్షత్రం సందర్భంగా నిర్వహించే అభిషేకాన్ని అరుద్రాభిషేకం అంటారు. ఈ అభిషేకం జనవరి 3న నిర్వహించనున్నట్లు వివరించారు.



# గుడిమల్లం ఆలయం మరమ్మతులు

## ఫిబ్రవరి 22న బాలాలయం

శ్రీకాళహస్తిరూరల్, డిసెంబరు 16 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని చారిత్రాత్మక ప్రసిద్ధి చెందిన పురావస్తుశాఖ పర్యవేక్షణలోని ఆనందవల్లి సమేత పరశురామేశ్వరాలయంలో జీర్ణోద్ధారణ కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. మంగళవారం పురావస్తు శాఖ అధికారులు ఆలయ చైర్మన్ బత్తల గిరినాయుడు, ఆలయ ఇఓ రామచంద్రారెడ్డి సారథ్యంలో మరమ్మత్తులు చేపట్టారు. ప్రధానార్చకులు వంశీకృష్ణ, పురావస్తుశాఖకు చెందిన సిఎ బాలకృష్ణారెడ్డిలు పూజలు జరిపి పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ బత్తలగిరి నాయుడు, ఇఓ రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆలయ మరమ్మత్తులు చేపట్టామని ఫిబ్రవరి 22న బాలాలయం చేయటానికి నిర్ణయించినట్లు వివరించారు. ప్రస్తుతం ఆలయ ఉపరితల భాగంలో పురాతన కాలం నాటి శ్లాబ్‌ను తొలగించి కొత్తగా శ్లాబ్ వేయబడుతుందన్నారు. అంతా సంప్రదాయ పద్ధతిలో సున్నం, బెల్లం, కరక్కాయలుతో కలసిన చూర్ణంతో పనులు చేపట్టారన్నారు. ఏప్రిల్ మొదటి వారంలో కుంభాభిషేకం చేయటానికి నిర్ణయించినట్లు చైర్మన్ బత్తలగిరి నాయుడు వివరించారు.

# 22ఎ కేసుల పరిష్కారంపై ఏలూరులో ప్రత్యేక వేదిక

- జిల్లాలోని 22ఎ భూ సమస్యలలో 90శాతం పరిష్కరిస్తాం
- దేవాదాయ భూములపై అధికారులు చర్యలు తీసుకుంటారు
- ప్రజల నుండి వినతులు స్వీకరించి వాటిని అక్కడికక్కడే పరిష్కరించిన జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్

ఏలూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త: రాష్ట్రంలోనే మొదటి సారిగా ఏలూరు జిల్లాలో 22ఎ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక పరిష్కార కార్యక్రమాన్ని చేపట్టిందని, ఈ కార్యక్రమం ద్వారా ఏలూరు జిల్లా మార్గదర్శకం అవుతుందని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ చెప్పారు. స్థానిక కలెక్టరేట్‌లో మంగళవారం మెగా 22ఎ భూ సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజలు, రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించి, వాటి పరిష్కారానికి అక్కడికక్కడే చర్యలు తీసుకున్నారు. జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, జెసి అభిషేక్ గౌడ, శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్, డా. కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, ప్రభృతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన రాజకీయ కక్షల కారణంగా రాష్ట్రంలో 22ఎ భూ సమస్యలు అతి పెద్ద సమస్యగా రూపొందాయని, ప్రైవేట్ భూములను కూడా ఉద్దేశ్యపూర్వకంగా 22ఎ జాబితాలో చేర్చారని, గత ప్రభుత్వ నేతలకు అనుకూలంగా లేని వారి భూములను 22ఎ, చుక్కలు భూములు వంటి వివాదాస్పద భూముల జాబితాలో చేర్చారన్నారు. దీని కారణంగా సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఈ విషయాన్నీ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ రాష్ట్రంలో అతి పెద్ద సమస్యగా గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం రెవిన్యూ శాఖ ప్రక్షాళనకు చర్యలు తీసుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అందిన ప్రతీ అర్జీని



పరిశీలించి 90శాతం వరకు అదేరోజు పరిష్కరించడం జరుగుతుందన్నారు. దేవాదాయ భూములు, వంటి సమస్యలు ఉన్న భూములను సంబంధిత శాఖల అధికారుల సమన్వయంతో 1 లేదా 2 వారాలలో తప్పనిసరిగా పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బొల్లిపల్లి వినూత్న, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, జిల్లా సర్వే అధికారి అన్సారీ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ దేవకీదేవి, కలెక్టరేట్ ఏఓ నాంచారయ్య, జిల్లాలోని 27 మండలాల తహసీల్దార్లు, రెవిన్యూ సిబ్బంది, ప్రభృతులు పాల్గొన్నారు.

# అమెరికాకు ప్రత్యామ్నాయంగా యూరప్, రష్యా మార్కెట్

- భారతీయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావాన్ని అంచనా వేయండి
- ఆక్వా ఎగుమతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలి
- ఇతర మార్కెట్లకు ఎగుమతులు పెంచేందుకు పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి
- లోక్ సభలో ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్

ఏలూరు, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఇటీవల అమెరికా విధిస్తున్న భారీ సుంకాల ప్రభావంపై అంచనా వేసేందుకు పారిశ్రామికవేత్తలు, వివిధ ఆర్థిక సంస్థలతో చర్చిస్తున్నట్లు కేంద్ర వాణిజ్య పరిశ్రమల శాఖ సహాయ మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. భారతీయ ఎగుమతులపై అమెరికా సుంకాల ప్రభావంపై ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు లోక్ సభలో కేంద్ర మంత్రి సమాధానం ఇచ్చారు. కేంద్ర మంత్రి ఇచ్చిన వివరాల ప్రకారం, భారతదేశం నుంచి అమెరికాకు ఎగుమతుల పరిమాణం 2023 ఏప్రిల్ నవంబర్‌లో 278.80 బిలియన్ డాలర్లు ఉండగా ఇదే కాలానికి 2024లో 284.60 బిలియన్ డాలర్లుగా, 2025 ఏప్రిల్ - నవంబర్‌లో 292.07 బిలియన్ డాలర్లుగా నమోదైంది. అంటే స్వల్పంగా వృద్ధి నమోదైనట్టు తెలుస్తోంది. ఆక్వా ఉత్పత్తులకు సంబంధించి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ప్రత్యేకంగా ప్రశ్నించగా..



భారతదేశం నుంచి గత ఏడాది ఏప్రిల్ నవంబర్లో 4.95 బిలియన్ డాలర్ల విలువైన ఆక్వా ఉత్పత్తిల ఎగుమతి జరగగా 2025 ఏప్రిల్ నవంబర్ మధ్య 5.75 బిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగినట్లు మంత్రి తెలిపారు. ఆక్వా ఎగుమతుల పరంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ స్వల్పంగా వృద్ధి నమోదవ్వటం విశేషం. పదేళ్ల కిందటితో పోల్చితే భారతీయ ఆక్వా ఎగుమతులు రెట్టింపు అయ్యాయి. 2013 14 ఏడాదిలో 30,213 కోట్ల విలువైన ఎగుమతులు జరగగా, 2024 25లో 62,408 కోట్ల విలువైన ఎగుమతులు జరిగాయని కేంద్ర మంత్రి వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ నుంచి 2023-24 ఏడాదిలో మొత్తంగా 19,759.86 మిలియన్ డాలర్ల ఎగుమతులు జరగగా 2024-25 ఏడాదికి 20,782.81 మిలియన్ డాలర్ల ఎగుమతులు జరిగాయి. ఎగుమతి దారులను ప్రోత్సహించేందుకు క్రెడిట్ గ్యారెంటీ పథకం, నేషనల్ క్రెడిట్ గ్యారెంటీ ట్రస్ట్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌సిజిటిసి) ద్వారా 100శాతం క్రెడిట్ గ్యారెంటీ సౌకర్యం కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం భారతీయ ఎగుమతిదారు ల ప్రపంచ పోటీ తత్వాన్ని పెంచుతుందని, కొత్తగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలోకి ప్రవేశించేందుకు ప్రోత్సహిస్తుందని మంత్రి తెలిపారు. భారతీయ ఎగుమతులను 1 ట్రిలియన్ డాలర్ల స్థాయికి పెంచాలనే లక్ష్యం దిశగా వివిధ దేశాలతో, వాణిజ్య కూటములతో 15 స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలు మరియు 6 ప్రాధాన్యత వాణిజ్య ఒప్పందాలపై భారత్ సంతకం చేసినట్టు మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. అమెరికా సుంకాల పెంపు చర్యల యొక్క పరిమాణ ప్రభావాన్ని అంచనా వేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి జితిన్ ప్రసాద తెలిపారు. అమెరికా సుంకాల ప్రభావం ముఖ్యంగా ఆక్వా పరిశ్రమపై ఏ విధంగా ఉందంటూ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి సమాధానమిస్తూ గతంలో మత్స్య సంపద ఎగుమతులు అమెరికాకు అధిక స్థాయిలో ఉండగా సుంకాల ప్రభావంతో యూరోపియన్ దేశాలు, రష్యాకు ఎగుమతులు పెంచేందుకు ప్రయత్నిస్తున్నట్టు కేంద్ర మంత్రి తెలిపారు.

# జనాభా దామాషాలో బిసిలకు రిజర్వేషన్లు ఇవ్వాలి

## హోంమంత్రి అమిత్ షాకు శంకరరావు వినతి

విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త: రాష్ట్ర శాసనసభ, స్థానిక సంస్థలు, పార్లమెంటుల్లో ఓబీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కేటాయించాలని, అందుకు రాజ్యాంగ సవరణ చేసి పెంచిన రిజర్వేషన్లను షెడ్యూల్ తొమ్మిదిలో చేర్పించడం ద్వారా సంపూర్ణ రాజ్యాంగ రక్షణ కల్పించి, ఓబీసీల అన్ని ప్రధాన డిమాండ్ల పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు కేంద్ర ప్రభుత్వాన్ని పార్లమెంటును డిమాండ్ చేశారు. మంగళవారం దేశవ్యాప్త ఓబీసీ సంఘ నాయకులందరితో కలిసి ఢిల్లీ లో ఆ మేరకు వారు ప్రధాని, హోంమంత్రి తో పాటు పార్లమెంటు సభ్యులందరికీ మెమోరాండం లు సమర్పించారు. ఈ సందర్భంగా కేసన మీడియాతో మాట్లాడుతూ, ఆనాడు బీపీ మండల్ నివేదిక మేరకున్న ఓబీసీల 52 శాతం జనాభా, ఈనాటికి 60 శాతం మించిపోయినా రాజ్యాంగ పీఠికలోనే వారికి సామాజిక న్యాయం అందించాలని అంబేద్కర్ తో సహా రాజ్యాంగ కర్తలందరూ కోరినప్పటికీ,ఏ రంగంలోనూ సామాజిక న్యాయం వారికి అందడం లేదన్నారు.73,74 రాజ్యాంగ సవరణల ద్వారా ఓబీసీలకు పంచాయతీలు మునిసిపాలిటీలలో రిజర్వేషన్లు ఎంతని తేల్చకుండానే ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయించుకోవచ్చన్నాయన్నారు. తీరా ఆయా రాష్ట్రాలు స్థానిక సంస్థలకు ఓబీసీల రిజర్వేషన్లు కేటాయించుకోగానే, బీసీ ఎస్సీ ఎస్టీ మొత్తం రిజర్వేషన్లు 50 శాతం మించిపోయాయంటూ, అసంబద్ధరాజ్యాంగ విరుద్ధ సుప్రీంకోర్టు పరిమితి ఆటంకం కారణంగా, ఓబీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ఆ విధంగా స్థానిక సంస్థలకు గత ఏపీ ప్రభుత్వం ఓబీసీలకు కేటాయించిన 34 శాతం కాకుండా, 24 శాతంతోనూ, గత తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన 24 శాతాన్ని తగ్గించుకుని,17 శాతంతో ఎన్నికలు జరిగాయన్నారు. ఇప్పటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు ప్రకటించిన 42 శాతం స్థానిక సంస్థల రిజర్వేషన్ల గతి ఏమైందో కూడా మనందరకు తెలుసన్నారు. వాస్తవంగా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల పేరిట కేంద్ర ప్రభుత్వం 103 వ రాజ్యాంగ సవరణ చేసి మరీ, అగ్రవర్ణ పేదలకు కేటాయించిన 10 శాతం రిజర్వేషన్లతోనే సుప్రీం 50 శాతం పరిమితి మించి పోయిందన్నారు. ఎస్సీ ఎస్టీల వలెనే ఓబీసీలకు కూడా వారి జనాభా దామాషాలో రిజర్వేషన్లు కేటాయించాలని, అందుకు ప్రధాన అడ్డంకిగా ఉన్న 50 శాతం పరిమితిని అధిగమించేందుకు, రాజ్యాంగ సవరణ చేసి పెంచిన ఓబిసి రిజర్వేషన్లను షెడ్యూల్9 లో చేర్చి, రాజ్యాంగ పర రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. భారత ప్రజాస్వామ్యంలో మెజారిటీ ప్రజలుగా ఉన్న ఓబీసీలకు అన్ని రంగాలలో అన్ని పార్టీలు సామాజిక న్యాయం చేయాలని, కానీ తద్విరుద్ధంగా వ్యవహరించడం అన్యాయమన్నారు. మహిళా రిజర్వేషన్ చట్టానికి సవరణ చేసి,ఓబీసీ మహిళలకు సబ్ కోటా కేటాయించాలని, ఓబీసీ ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, హైకోర్టు సుప్రీంకోర్టుల నియామకాలలో కూడా ఓబీసీ రిజర్వేషన్లు ఉండాలని, ఓబీసీ బ్యాక్లాగ్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రైవేటు రంగంలో కూడా ఓ బి సి,ఎస్ సి,ఎస్ టి లకు రిజర్వేషన్లు కేటాయించాలన్నారు.

# ప్రభుత్వానికి ఆదాయం వచ్చేలా రుషికొండ ప్యాలెస్‌ను వినియోగిస్తాం

- కేబినెట్ సబ్‌కమిటీ స్పష్టీకరణ - సచివాలయంలో భేటీ... విస్తృత చర్చ - వివరాలు వెల్లడించిన మంత్రులు

సచివాలయం, డిసెంబరు 16 ప్రభాతవార్త: పర్యాటక శాఖకు ఆదాయం వచ్చేలా,ప్రజలకు కూడా ఉపయోగపడేలా రుషికొండ ప్యాలెస్‌పై త్వరలోనే నిర్ణయం తీసుకుంటామని మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాల వీరాంజనేయ స్వామి అన్నారు. రుషికొండ ప్యాలెస్‌ను ఏవిధంగా వినియోగించాలన్న అంశంపై నిర్ణయం తీసుకునేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన సబ్ కమిటీ రెండో భేటీ మంగళవారం వెలగపూడి సచివాలయం రెండో బ్లాక్ కాన్ఫరెన్స్ హాల్లో జరిగింది. భేటీలో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేష్, డోలా బాల వీరాంజనేయస్వామి, పర్యాటక శాఖ ప్రత్యేక కార్యదర్శి అజయ్ జైన్, టూరిజం ఎండి, ఎపిటిఏ సీఈవో ఆమ్రపాలి సుదీర్ఘంగా చర్చించారు. గత భేటీలో సూచనల మేరకు ప్రజలు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాన్ని పర్యాటక శాఖ అధికారులు సబ్ కమిటీ ముందుంచారు. రుషికొండ ప్యాలెస్‌ను ఏవిధంగా వినియోగించాలన్న అంశంపై వెబ్‌సైట్‌లో స్పందన కోరగా 1517మంది ప్రజలు, 44మంది స్టేక్ హోల్డర్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారని తెలిపారు. అత్యధిక శాతం ప్రజలు గత ప్రభుత్వం చేసిన తప్పును త్వరితగతిన సరిదిద్ది ప్రజలకు ఉపయోగపడేలా చేయాలని కోరారని వెల్లడించారు. మరి కొందరు హోటల్, రిసార్ట్, మ్యూజియం, ఆర్ట్ గ్యాలరీ, సైన్స్ ప్లానిటోరియం, మైస్, వెల్‌నెస్ సెంటర్‌గా, ప్రభుత్వ కార్యాలయంగా వినియోగిస్తే బాగుంటుందని అభిప్రాయం వ్యక్తంచేసినట్లు సబ్ కమిటీ వెల్లడించింది. అంతిమంగా సంస్థల సమర్థతను పరిగణనలోనికి తీసుకొని ప్రజలకు ఉపయోగపడుతూనే, ప్రభుత్వానికి ఆదాయం తెచ్చిపెట్టేలా రుషికొండ ప్యాలెస్‌ను వినియోగించేలా నిర్ణయం తీసుకుంటామని సబ్ కమిటీ పేర్కొంది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని ఫలక్‌నామా ప్యాలెస్ కట్టడాన్ని సహజత్వం కోల్పోకుండా ఏవిధంగా వినియోగిస్తున్నారనే అంశాన్ని ఉదహరించారు. ఈ సందర్భంగా మంత్రులు పయ్యావుల, కందుల, డోలా మాట్లాడుతూ గత ప్రభుత్వం రుషికొండపై పర్యాటక శాఖకు అధిక ఆదాయాన్ని చ్చే హరిత రిసార్ట్స్ స్థానంలో విజయనగర, కళింగ, చోళ,



పల్లవ, గజపతి, వేంగి, ఈస్టర్న్ గంగ తదితర పేర్లతో కూడిన 7బ్లాక్‌లతో 19,968చ.మీ రాజప్రసాదంలాంటి ప్యాలెస్‌ను నిర్మించి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిందని విమర్శించారు. గత ప్రభుత్వ నిర్ణయం వల్ల ప్రస్తుతం ప్రతినెలా 25-30లక్షల మెయింటెనెన్స్ చార్జీల భారం పడుతోందన్నారు. ఈ నేపథ్యంలో త్వరితగతిన వినియోగంలోనికి తీసుకొచ్చేందుకు ప్రజలు, స్టేక్ హోల్డర్స్ అభిప్రాయాన్ని తీసుకున్నామని, త్వరలోనే దీన్ని పర్యాటక శాఖకు ఆదాయం వచ్చేలా ప్రజలకు ఉపయోగపడేలా సముచిత నిర్ణయం తీసుకుంటామన్నారు. ఇప్పటికే టాటా,అట్మోస్పియర్ కోర్, ఐహెచ్‌సిఎల్, హెచ్‌ఈఐ తదితర సంస్థలు ప్యాలెస్‌ను ఏ విధంగా వినియోగిస్తే బాగుంటుందో తమ అభిప్రాయాన్ని స్పష్టంగా వెలిబుచ్చాయని, మరికొని విదేశీ సంస్థలు కూడా అభిప్రాయాన్ని వ్యక్తంచేశాయన్నారు. కొన్నింటికి పూర్తిస్థాయి స్పష్టం రావాలి్స ఉందన్నారు. మరో భేటికి పూర్తి స్పష్టత వస్తుందని, అనంతరం ప్రతిపాదనలు కేబినెట్ దృష్టికి తీస్కెళ్ళి ఆ తర్వాత సీఎం చంద్రబాబు సూచనల మేరకు తుది నిర్ణయం తీసుకుంటామన్నారు. సాధ్యమైనంత త్వరగా రుషికొండ ప్యాలెస్‌పై కీలక నిర్ణయం తీసుకుంటామని సబ్ కమిటీ పేర్కొంది. సమావేశంలో పర్యాటక శాఖ అధికారులు రుషికొండ ప్యాలెస్‌కు సంబంధించిన ప్రజంటేషన్ ఇచ్చారు.

# 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించాం

## డిజిటలైజేషన్‌తో అదనంగా 15,618 ఎకరాల వక్ఫ్ భూమిని గుర్తించాం

### ఎపి వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్




విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: విజయవాడ కాళేశ్వర రావు మార్కెట్ వద్ద గల ఏపీ వక్ఫ్ బోర్డ్ కార్యాలయంలో ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ అధ్యక్షతన 9 వ బోర్డ్ సమావేశం జరిగింది. ఈ మేరకు ఏపీ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అబ్దుల్ అజీజ్ మీడియా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఆయన మాట్లాడుతూ, గత ఏడాది కాలంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వక్ఫ్ బోర్డు పనితీరు దేశానికి ఆదర్శంగా నిలిచిందని ఏపీ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ పేర్కొన్నారు. వక్ఫ్ పాలనలో పూర్తిస్థాయి పారదర్శకత, చట్టబద్ధత, బాధ్యతాయుత పరిపాలన తీసుకొచ్చామని ఆయన తెలిపారు. వక్ఫ్ ఆస్తుల రక్షణే ప్రధాన లక్ష్యంగా అక్రమ ఆక్రమణలపై కఠిన చర్యలు తీసుకున్నామని స్పష్టం చేశారు. ఈ కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 953 అక్రమ ఆక్రమణ నోటీసులు జారీ చేసి, దాదాపు 820 ఎకరాల వక్ఫ్ భూమిని రక్షించేందుకు చర్యలు చేపట్టామని, వీటి విలువ సుమారు రూ.2,000 కోట్లు ఉంటుందని తెలిపారు. అలాగే, కర్నూలు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో సుమారు రూ.650 కోట్ల విలువైన వక్ఫ్ భూమి విషయంలో జరిగిన 89 అక్రమ సేల్ డీడ్ల ను రద్దు చేయించామని తెలిపారు. వక్ఫ్ బోర్డు చరిత్రలో తొలిసారిగా ఈటెండరింగ్ విధానం అమలు చేసి, హుండీలు, వాణిజ్య ఆస్తుల ద్వారా గణనీయమైన ఆదాయం సమకూర్చామని తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే రూ.3.50 కోట్ల అదనపు ఆదాయం సాధించి, దాదాపు 46 శాతం ఆదాయ వృద్ధి నమోదు చేసినట్లు వెల్లడించారు. సంక్షేమ రంగంలో భాగంగా ఇమామ్‌లు, మోజాన్లకు పెండింగ్‌లో ఉన్న 18 నెలల గౌరవ వేతనాలను రూ.1.35 కోట్లతో పూర్తిగా చెల్లించామని తెలిపారు. పేద ముస్లిం మహిళల కోసం తలీమ్‌ఎహునర్ వంటి నూతన పథకాలు ప్రారంభించడంతో పాటు, విద్యార్థుల భవిష్యత్తు లక్ష్యంగా ప్రత్యేక ప్రోత్సాహక కార్యక్రమాలు అమలు చేయబోతున్నామని చెప్పారు. ఉమీద్ పోర్టల్ ద్వారా వక్ఫ్ ఆస్తుల డిజిటలైజేషన్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశంలోనే ముందంజలో నిలిచిందని తెలిపారు. వక్ఫ్ భూమి విస్తీర్ణం 65,784 ఎకరాల నుంచి 81,402 ఎకరాలకు పెరిగిందని, అదనంగా 15,618 ఎకరాల వక్ఫ్ భూమిని గుర్తించగలిగామని పేర్కొన్నారు. అలాగే 100 శాతం వక్ఫ్ ఆస్తుల నమోదు పూర్తయ్యిందని ఏపీ వక్ఫ్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ స్పష్టం చేశారు.

# గంజాయి, మత్తు పదార్థాలు లేని సమాజ నిర్మాణమే లక్ష్యం

- 'అభ్యుదయం సైకిల్ యాత్ర'లో విశాఖ డిఐజి గోపినాథ్ జట్టి


శ్రీకాకుళం, డిసెంబరు 16 ప్రభాతవార్త: విశాఖపట్నం డీఐజీ గోపీనాథ్ జట్టి ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన, వాటి వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజల్లో చైతన్యం, అవగాహన కల్పించేందుకు విశాఖపట్నం రేంజ్ పరిధిలోని అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రారంభమైన 'అభ్యుదయం సైకిల్ ర్యాలీ' విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల మీదుగా విజయవంతంగా సాగి మంగళవారం శ్రీకాకుళం జిల్లా శ్రీకాకుళం పట్టణంలోకి చేరుకుంది. శ్రీకాకుళం జిల్లాలోకి ప్రవేశించిన రెండవ రోజు మంగళవారం శ్రీకాకుళం పట్టణంలో స్థానిక రామలక్ష్మణ జంక్షన్ వద్ద ముఖ్య అతిథిగా హాజరైన విశాఖపట్నం రేంజ్ డీఐజి గోపినాథ్ జట్టి, విశిష్ట అతిథులు జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ప్రత్యేక ఆహ్వానితులుగా ఎమ్మెల్యేలు గొండు శంకర్, కూన రవికుమార్, బొగ్గు రమణమూర్తి అభ్యుదయ సైకిల్ యాత్ర బృందం సభ్యులను సాదరంగా ఆహ్వానించారు. ఈ యాత్ర రామలక్ష్మణ జంక్షన్ వద్ద ప్రారంభమై సూర్య మహల్, జీటి రోడ్డు, సెవెన్ రోడ్డు జంక్షన్ మీదుగా ఎన్టీఆర్ మున్సిపల్ మైదానం వరకు సాగింది. అక్కడ ఏర్పాటు చేసిన వివిధ శాఖల ఫోటో ఎగ్జిబిషన్ స్టాల్స్‌ను ముఖ్య అతిథులు తిలకించారు. విద్యార్థులతో కలిసి మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డిఐజి గోపీనాథ్ జట్టి మాట్లాడుతూ మంచి సమాజ నిర్మాణం మంచి వ్యక్తుల వల్లనే సాధ్యమవుతుందని అన్నారు. మత్తు పదార్థాల నియంత్రణకు పూర్తిస్థాయిలో చర్యలు చేపడుతున్నామని వివరించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ పోలీస్ శాఖ చేపడుతున్న ఈ ప్రతిష్టాత్మక కార్యక్రమానికి భాగస్వాములవ్వాలని కోరారు. జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి, ఎమ్మెల్యేలు గొండు శంకర్, బగ్గు రమణ మూర్తి, కూన రవి కుమార్ తదితరులు ప్రసంగిస్తూ... 'డ్రగ్స్ వద్దు- భవిష్యత్తు ముద్దు' అని నినాదం ఇచ్చారు. మున్సిపల్ మైదానంలో నిర్వహించిన అభ్యుదయ



సైకిల్ యాత్ర ప్రజా అవగాహన కార్యక్రమంలో తన కుమారుడు మత్తు పదార్థాలకు బానిస కావడంతో ఎదుర్కొన్న బాధను ఓ తల్లి హృదయవిదారకంగా వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా శ్రీకాకుళం జిల్లా పోలీసులు తమకు అందించిన సహాయం, మార్గనిర్దేశానికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ సిహెచ్ తిరుపతి నాయుడు, అదనపు ఎస్పీ పి.శ్రీనివాసరావు, శ్రీకాకుళం ఆర్డీవో సాయి ప్రత్యూష, డీఎస్పీలు వివేకానంద, లక్ష్మణరావు, డిసిఎం చైర్మన్ అవినాష్, ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, ఉద్యోగులు, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైసిపి కోటి సంతకాల సేకరణ ఓ నాటకం: మంత్రి జనార్దన్ రెడ్డి

విజయవాడ,డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్రంలోని వైద్య కళాశాలల వ్యవహారంలో పీపీపీ విధానంలో వెళ్లాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నిర్ణయాన్ని వైసీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. ఆ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించింది. అలాంటి వేళ పీపీపీ విధానంలో



వైద్య కళాశాలల నిర్మాణంపై పార్లమెంట్ స్థాయి సంఘం పలు సిఫార్సులు చేసింది. దీనిపై రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మంగళవారం విజయ వాడలో మీడియా సమావేశంలో స్పందించారు. ఈ సిఫార్సులు వైసీపీకి చెంపపెట్టు అని ఆయన స్పష్టం చేశారు. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్న క్రమంలో ఎక్కువ మందికి వైద్య విద్య అందించా లంటే ఈ విధానం తప్ప మరో ప్రత్యామ్నా యం లేదని కేంద్రం స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. వైసీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ నాటక మంతా ఒక బూటకమని అభి వర్ణించారు. మెడికల్ కాలేజీల నిర్మాణా నికి ప్రవేటీకరణకు ఉన్న వ్యత్యాసాన్ని సైతం గుర్తించకుండా దుష్ప్రచారం చేస్తోందంటూ వైసీపీపై ఆయన నిప్పులు చెరిగారు. ఈ పీపీపీ విధానం వల్ల కలిగి ప్రయోజనాలను ఆయన సోదాహరణగా వివరించారు. 151 సీట్లతో ప్రజలు అధికారం కట్టబెడితే, 17 మెడికల్ కాలేజీలు నిర్మించలేని.. మీరు నేడు ప్రజలను మభ్య పెట్టేందుకు ప్రయత్నించడం సిగ్గుచేటు అంటూ వైసీపీ నేతల వైఖరిని ఆయన ఎండగట్టారు.

## మాజీ ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్‌పై ఫిర్యాదు

# చర్యలు తీసుకోండి

## కర్నూలు ఎస్పీకి ఎస్సీ కమిషన్ ఆదేశం

కర్నూలు, డిసెంబరు 16 ప్రభాతవార్త: కర్నూలు మాజీ శాసనసభ్యులు హఫీజ్ ఖాన్ పై చర్యలు తీసుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ ఆదేశించింది. ఆ మేరకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కు సిఫార్సు చేసింది. ఇప్పటికే హఫీజ్ ఖాన్ పై కొన్ని వివాదాలు ఉన్న తరుణంలో.. తాజాగా ఎస్సీ కమిషన్ ఆదేశాలు మరింత చర్చనీయాంశమయ్యాయి. గత ఐదు సంవత్సరాల క్రితం మున్సిపల్ కార్పొరేషన్‌కు ఎలక్షన్ ఎన్నికలు జరుగుతున్న తరుణంలో.. కార్పొరేటర్ సీట్‌తో పాటు, డిప్యూటీ మేయర్ పదవి ఇప్పిస్తానని తనకు హామీ ఇచ్చాడని బ్యూటీషియన్ శోభారాణి ఆరోపిస్తోంది. అంతేగాక తనకు కార్పొరేటర్ సీటుతోపాటు డిప్యూటీ మేయర్ పదవి ఇచ్చేందుకుగాను తన నుంచి రూ.3.7 కోట్లు డబ్బు తీసుకున్నాడని ఆమె చెబుతోంది. అదే క్రమంలో వివిధ కారణాలతో తనతో తాంత్రిక పూజలు సైతం చేయించాడని ఆపై తనపై లైంగిక దాడి కూడా చేశారని శోభారాణి తాజాగా ఎస్సీ కమిషన్‌కు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు స్పందించిన కమిషన్ హఫీజ్ ఖాన్‌పై చర్యలు తీసుకోవాలని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంతపాటిల్‌ను ఆదేశించింది.

# ఖాకీ దుస్తుల గౌరవాన్ని కానిస్టేబుళ్లు నిలబెట్టాలి

- కానిస్టేబుల్ ఉద్యోగం పోలీస్ వ్యవస్థకు మూల స్తంభం
- మీరు ప్రజలకు రక్షణ కల్పించండి.. అండగా మేము ఉంటాం
- కానిస్టేబుళ్ల నియామక పత్రాల ప్రదానం కార్యక్రమంలో డి.సిఎం
- మా నాన్న కానిస్టేబుల్‌గానే మాకు ఈ జీవితం ఇచ్చాడన్న పవన్



విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: "కానిస్టేబుల్ ఉద్యోగం పోలీస్ వ్యవస్థకు మూల స్థంభం లాంటిది. మీరు లేకపోతే పోలీస్ వ్యవస్థకు జీవం లేదు. ధైర్యమూ ఉండదు. మీ ఒంటిపై ఉన్న ఖాకీ డ్రస్సు కనబడితే ప్రజలకు ఎక్కడ లేని ధైర్యం వస్తుంది. ఖాకీ.. సమాజానికి రక్షణ కవచం వంటిది. అలాంటి ఖాకీ గౌరవాన్ని తగ్గించుకోవద్దు" అని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సూచించారు. శాంతిభద్రతలపైనే దేశాభివృద్ధి అయినా, రాష్ట్రాభివృద్ధి అయినా ఆధారపడి ఉంటుందన్నారు. అలాంటి శాంతిభద్రతలను పరిరక్షి ంచే మీరు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చోదక శక్తులన్నారు. నియామక పత్రాలు స్వీకరించిన కానిస్టేబుళ్లంతా శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యతలు స్వీకరించి రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షి ంచారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, తాను అసెంబ్లీలో ప్రమాణ స్వీకారం చేసిన మొదటి రోజునే పాలనలో సుస్థిరత కోసం, యువత భవిష్యత్తు కోసం నిలబడతామని మాటిచ్చాం. మేము అధికారంలోకి వచ్చేనాటికి అవినీతి వ్యవస్థీకృతమై ఉంది. వ్యవస్థీకృతమైన అవినీతిని పారదోలేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నం చేస్తున్నాం. అందులో భాగంగా ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి.. పంచాయతీరాజ్ శాఖలో పది వేల పైచిలుకు ఉద్యోగులకు ఒకేసారి పదోన్నతులు కల్పించాం. చంద్రబాబు దార్శనికత, సలహాలు, సూచనలతోనే అత్యంత పారదర్శకంగా ఈ ప్రక్రియను పూర్తి చేయగలిగాం. అదే కోవలో ఈ రోజున ఆరు వేల మందికి ఒకేసారి నియామక పత్రాలు అందిస్తున్నాం. సంఘటిత నేరాల నియంత్రణపై దృష్టి సారించండి, పోలీస్ ఉద్యోగం ఎంతో బాధ్యతతో కూడిన ఉద్యోగం. పోలీస్ విధుల్లో క్రమశిక్షణ, నైతిక విలువలు, ప్రజల పట్ల సేవాభావం ముఖ్యం. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలిగినా, వారి హక్కులకు భంగం వాటిల్లినా, అన్యాయం జరిగినా మొదట గుర్తుకు వచ్చేది పోలీసులే. శాంతి భద్రతల నిర్వహణ, నేరాల నియంత్రణ మీ చేతుల్లోనే ఉంటాయి. మీ విధులు మీరు సక్రమంగా నిర్వహిస్తే సమాజం ప్రశాంతంగా ఉంటుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు 15 శాతం ఆర్థికాభివృద్ధి లక్ష ్యంగా పని చేయాలని మాకు చెబుతూ ఉంటారు. శాంతి భద్రతలు బలంగా ఉంటేనే అది సాధ్యపడుతుంది. ఫిర్యాదు చేసేందుకు స్టేషన్ కి వెళ్తే పోలీసులు ఇబ్బందిపెడతారేమో అన్న భావన ప్రజల నుంచి పోవాలి. అదే సమయంలో విధి నిర్వహణలో ఉన్న పోలీస్ సిబ్బందికి ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుంది. ఇటీవల మాజీ ముఖ్యమంత్రి పోలీసు ఉన్నతాధికారులకు నేరుగా హెచ్చరికలు జారీ చేస్తున్నారు. ఉన్నతాధికారులను కూడా బెదిరించే స్థాయికి వెళ్లారు. ఇలాంటి వ్యవస్థల్లో మార్పు తెచ్చేందుకు మేము బలంగా నిలబడతాం. అందుకు మీ నుంచి సంపూర్ణ మద్దతు కోరుకుంటున్నాం. ఏ రాజకీయ నాయకుడు కూడా పోలీస్ అధికారులను బెదిరించినా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఉపేక్షి ంచదు. చాలా బలంగా తీసుకుంటుంది. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదు. మీరు ప్రజలకు అండగా ఉండండి. మీకు మేము అండగా ఉంటాం. కూటమి ప్రభుత్వం ప్రజల మానప్రాణ సంరక్షణ, శాంతి భద్రతల పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తుంది. మరీ ముఖ్యంగా మహిళల భద్రత అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. శాంతి భద్రతల పరిరక్షణలో తరతమ భేదాలు చూడం. కులం, మతం, ప్రాంతీయత అనే తేడాలు చూడం. కొత్త కానిస్టేబుళ్లంతా అదే పంథాను అనుసరించాలి. మీ ఉద్యోగ జీవితంలో మీరు మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి" అన్నారు.

# నేడు, రేపు కలెక్టర్ల సదస్సు

- 18 నెలల పాలనపై సమీక్ష
- నూతన లక్ష్యాలు, కార్యాచరణపై సిఎం మార్గదర్శనం

విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల కాలంలో అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షి ంచుకుని.. లక్ష్యాలకు అనుగుణంగా పని చేసేలా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. రాష్ట్ర సచివాలయంలోని ఐదో బ్లాకులో బుధవారం ఉదయం 10 గంటలకు 5వ కలెక్టర్ల కాన్ఫరెన్స్ ప్రారంభం కానుంది. తొలి రోజు సీసీఎల్ఏ స్వాగతోపన్యాసంతో మొదలు కానున్న కలెక్టర్ల కాన్ఫరెన్సులో పరిపాలనకు సంబంధించిన కీలకాంశాలపై సీఎం చంద్రబాబు జిల్లాల కలెక్టర్లకు, ఉన్నతాధికారులకు దిశా నిర్దేశం చేయనున్నారు. సుపరిపాలనసుస్థిరాభివృద్ధిసంక్షేమం అజెండాగా రెండు రోజుల కలెక్టర్ల కాన్ఫరెన్స్ జరగనుంది. రాష్ట్ర స్థూల ఉత్పత్తి, కీ పర్ఫార్మెన్స్ ఇండికేటర్స్, అభివృద్ధి లక్ష్యాలు వంటి వాటిపై తొలి రోజు సమావేశంలో కీలక చర్చ జరగనుంది. దీనికి అనుగుణంగా జిల్లా కలెక్టర్లు ఆయా రంగాల్లో ఎలా పని చేయాలనే విషయమై సీఎం సూచనలు చేయనున్నారు. అలాగే వివిధ కార్యక్రమాలు, సంక్షేమ పథకాల అమల్లో ప్రజల సంతృప్త స్థాయి ఏ మేరకు ఉందనే అంశం పైనా తొలి రోజు సమావేశంలో సీఎం సమీక్షి ంచనున్నారు. అలాగే ఇఆఫీస్, ఫైళ్ల పరిష్కారం, ప్రజా ఫిర్యాదులు, డేటా డ్రివెన్ గవర్నెన్స్ వంటి అంశాలపై ఐటీ సెక్రటరీ కాటమనేని భాస్కర్ ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. ఇక కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుపై ప్రభుత్వం పూర్తి స్థాయి ఫోకస్ పెట్టింది. ఈక్రమంలో పథకాల అమలు ఏ విధంగా జరుగుతోంది. కేంద్ర నిధులను ఏ మేరకు వినియోగించారు... వీటికి సంబంధించిన యూసీలు ఆయా శాఖలు ఎంత వరకు జారీ చేశారనే అంశంపై సీఎం సమీక్షి ంచ నున్నారు. దీంతోపాటు పెట్టుబడులకు సంబంధించిన ప్రతిపాదనలు... వాటిని అమలు చేసే అంశంపై జిల్లా కలెక్టర్లు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించనున్నారు. సంక్షేమం ద్వారా సాధికారత సూపర్ సిక్స్ అమలు వంటి అంశాలపై సమీక్షతో తొలి రోజు కలెక్టర్ల కాన్ఫరెన్స్ ముగియనుంది.

### సక్సెస్ స్టోరీస్... బెస్ట్ ప్రాక్టీసెస్.....

వివిధ జిల్లాల్లో ఉత్తమ పద్ధతులు అవలంభించిన జిల్లాల కలెక్టర్లు రెండో రోజైన గురువారం ఉదయం ప్రజెంటేషన్లు ఇవ్వనున్నారు. అలాగే స్వర్ణ ఆంధ్ర:2047 - పది సూత్రాలు, నైపుణ్యాభివృద్ధి, ఉపాధి వంటి అంశాలపై అధికారులు ప్రజెంటేషన్ ఇవ్వనున్నారు. దీంతో పాటు... రెండో రోజు కలెక్టర్ల కాన్ఫరెన్సులో కీలకమైన రెవెన్యూ, ఆదాయార్జన శాఖలపై కీలక చర్చ జరగనుంది. మధ్యాహ్నం నుంచి శాంతి భద్రతలపై సీఎం సమీక్షి ంచనున్నారు. ఈ సమావేశంలో డీజీపీ హరీష్ కుమార్ గుప్తా, హోం కార్యదర్శి విశ్వజిత్ సహా వివిధ జిల్లాల ఎస్పీలు పాల్గొననున్నారు. చివరిగా ముఖ్యమంత్రి

## స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర నూతన వాహనం ప్రారంభం

సత్తెనపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త: సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందుముప్పాళ్ల మండలానికి చెందిన స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర నూతన వాహనాన్ని



ప్రారంభించిన శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ ప్రతి ఒక్కరూ బాధ్యతగా మీ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి గత ప్రభుత్వంలో చెత్త పై పన్ను వేశారు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చెత్త పై పన్ను తొలగించారు స్వచ్ఛాంధ్రకోసం ప్రతి ఒక్కరు ముందుకు రావాలి ప్లాస్టిక్ కవర్లు ప్లాస్టిక్ డబ్బాల నివారణకు స్వచ్ఛందంగా ప్రజలు చైతన్యంతో కట్టడి చేయాలి కాలుష్య నివారణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలి ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న ప్రభుత్వ అధికారులు మరియు రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పంట కోత ప్రయోగాలపై శిక్షణ

సత్తెనపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త: సత్తెనపల్లి మండలం లోని గ్రామ వ్యవసాయ సహాయకులు, గ్రామ ఉద్యానవన సహాయకు లకు మరియు గ్రామ రెవెన్యూ అధికారులకు పంట కోత ప్రయోగాలు పై, మండల రెవెన్యూ అధికారి వారి కార్యాలయం, సత్తెనపల్లి నందు శిక్షణ కార్యక్రమం నిర్వహించటం జరిగినది. సత్తెనపల్లి మండల ఎస్ వి సుబ్రమణ్యం ,బి సుబ్బారెడ్డి రెడ్డి పంట కోత ప్రయోగాలు నిర్వహించాలని సూచించారు. రైతు సేవా కేంద్రాల సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## భవానీ దీక్షల విరమణ



ఇంద్రకీలాద్రి, డిసెంబరు 16 ప్రభాతవార్త: ఇంద్రకీలాద్రిపై కొలువైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో శ్రీభవానీ దీక్షల విరమణ కార్యక్రమాలు అత్యంత వైభవంగా విజయవంతంగా నిర్వహించడం పట్ల ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి, అధికా రులు, సిబ్బందికి ఎమ్మెల్యే సుజనా చౌదరి అభినందనలు తెలిపారు. ఆయన మంగళవారం దుర్గమ్మవారిని దర్శించు కున్నారు. ఆయనకు దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. అనంతరం వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు. ఆలయం నూతన శోభను సంతరించుకుంది. ఇఓ వికె శీనానాయక్ ఆలయ ప్రాంగణ మంతా ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ముస్తాబు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 15 రోజుల పాటు మెరుగైన పారిశుద్ధ్యం నిర్వహణ, ఆలయ ప్రాంగణమంతా రంగులు వేయించి ముస్తాబు చేశామన్నారు.

# స్వర్ణ చతుర్భుజితో రహదారుల వ్యవస్థకు కొత్త రూపునిచ్చిన వాజ్‌పేయి

## మచిలీపట్నంలో వాజ్‌పేయి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి నారా లోకేష్



విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: తన జీవితాన్ని దేశానికే అంకితం చేసిన గొప్ప వ్యక్తి మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి అని, ఆయన పేరు చెబితేనే నమ్మకం, అభివృద్ధి, సుపరిపాలన గుర్తుకు వస్తాయని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ కొనియాడారు. భారతరత్న వాజ్ పేయి శతజయంతి ఉత్సవాల్లో భాగంగా, ఎన్డీయే కూటమి ఆధ్వర్యంలో కృష్ణా జిల్లా మచిలీపట్నంలో నిర్వహించిన ఖిఅటల్ సందేశ్‌మోదీ సుపరిపాలనఖి బస్సు యాత్రలో లోకేశ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యూ హౌసింగ్ బోర్డ్ సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన వాజ్ పేయి కాంస్య విగ్రహాన్ని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్‌తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో లోకేశ్ మాట్లాడుతూ.. వాజ్‌పేయి శతజయంతి ఉత్సవాల్లో పాల్గొని, ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. "చాలామంది నన్ను స్వర్గీయ ఎన్టీఆర్, చంద్రబాబులలో ఎవరిని ఆదర్శంగా తీసుకుంటారని అడుగుతారు. కానీ ఒక మత్స్యకార గ్రామాన్ని అభివృద్ధి చేసిన సింగపూర్ ప్రధాని లీ క్వాన్ యూ, భారతదేశాన్ని సమైక్యంగా ముందుకు నడిపిన అటల్ బిహారీ వాజ్ పేయిలే నాకు స్ఫూర్తి" అని లోకేశ్ స్పష్టం చేశారు.

సమాజంలో నైతిక విలువలు అంటే ఏంటో ఆచరణలో చూపిన గొప్ప వ్యక్తి వాజ్ పేయి అని, ఆయనకు రాజకీయంగా ప్రతిపక్షమే లేదని అన్నారు. చిన్న వయసులోనే కవిత్వానికి, దేశానికి తన జీవితాన్ని అంకితం చేసి, 18 ఏళ్లకే క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్లిన మహనీయుడని గుర్తు చేసుకున్నారు. వాజ్ పేయి మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు చేపట్టారని, తొలిసారి 13 రోజులకే మెజారిటీ లేకపోవడంతో నైతిక విలువలకు కట్టుబడి రాజీనామా చేశారని, ఆ తర్వాత ఆయనకు తిరుగులేకుండా పోయిందని లోకేశ్ వివరించారు. దేశ భద్రత కోసం పోఖ్రాన్‌లో అణుపరీక్షలు నిర్వహించి, కార్గిల్ యుద్ధంలో పాకిస్థాన్ దురాక్రమణను సమర్థంగా తిప్పికొట్టిన ధీశాలి అని ప్రశంసించారు. ఓ వైపు దేశ భద్రత, మరోవైపు అభివృద్ధికి ఆయన పెద్దపీట వేశారని తెలిపారు. స్వర్ణ చతుర్భుజి ద్వారా దేశంలో రహదారుల వ్యవస్థకు కొత్త రూపునిచ్చారని, చంద్రబాబు కోరిక మేరకు టెలికాం రంగంలో విప్లవాత్మక సంస్కరణలు తీసుకొచ్చారని, ఈనాడు మనం చూస్తున్న ఆధునిక విమానాశ్రయాలకు కూడా ఆయన సంస్కరణలే కారణమని అన్నారు. వాజ్‌పేయికి, చంద్రబాబుకు మధ్య తండ్రీకొడుకుల అనుబంధం ఉండేదని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. "ఆనాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఢిల్లీకి వెళితే, సొంత కొడుకు వచ్చినంతగా వాజ్ పేయి ఆనందపడేవారు. 1998లోనే ఏపీలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పడింది. ఈ రోజు హైదరాబాద్ అభివృద్ధి చెందిందంటే దానికి కారణం వాజ్ పేయినే. ఐఎస్‌బీ, బీమా నియంత్రణ సంస్థను హైదరాబాద్‌లో ఏర్పాటు చేసి, ఆఫ్రోఏషియన్ గేమ్స్‌కు నిధులు కేటాయించారు. అందుకే తెలుగు జాతి ఆయనకు ఎప్పటికీ రుణపడి ఉంటుంది" అని లోకేశ్ ఉద్ఘాటించారు. వాజ్ పేయి చూపిన మార్గంలోనే ప్రధాని నరేంద్ర మోడీ పయనిస్తున్నారని, అందుకే ఏపీలో ఇప్పుడు డబుల్ ఇంజన్ కాదు, బుల్లెట్ ట్రైన్ వేగంతో ప్రభుత్వం నడుస్తోందని అన్నారు. ఆర్థికంగా ఎదగడమే కాకుండా, నైతిక విలువలు కూడా ముఖ్యమని, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువలపై బోధన ప్రారంభిస్తామని తెలిపారు. తన నియోజకవర్గం మంగళగిరిలో వాజ్ పేయి భారీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మంత్రి కొల్లు రవీంద్ర, బీజేపీ నేత సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు సుజనా చౌదరి, మండలి బుద్ధప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచానికి ఏసుక్రీస్తు దినం దిక్సూచి



కొల్లూరు, డిసెంబర్ 16 (ప్రభాతవార్త) : ప్రపంచ మానవాళికి ఏసుక్రీస్తు జన్మదినం దిక్సూచిలా ఉన్నదని ఆయన పుట్టుక తర్వాతనే క్రీస్తుకు పూర్వం క్రీస్తుకు తర్వాత అనేది సత్యమని మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు తెలియజేశారు. మంగళవారం కొల్లూరులో ట్రూత్ మినిస్ట్రీస్ సహకారంతో రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రజలకు మంచి చేయగలిగిన పాలకులనే ఎన్నుకోవాలని ఏసుప్రభు ప్రబోధించారన్నారు. టిడిపి నాయకులు డాక్టర్ కనగాల మధుసూధన్‌ప్రసాద్ హార్వెస్ట్ ఇండియా వ్యవస్థాపకులు కత్తెర సురేష్‌కుమార్, మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ రాఘవరావు, జ్ఞానేంద్ర భగవాన్, శుద్ధపల్లి నాగరాజు, వివిధ సంఘాల పాస్టర్లు, నియోజకవర్గంలోని ఐదు మండలాల ఫాస్టర్లు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే 'కన్నా'

సత్తెనపల్లి, డిసెంబర్ 16, ప్రభాతవార్త: కూటమి ప్రభుత్వం వచ్చిన 18నెలల కాలంలోనే సత్తెనపల్లి నియోజకవర్గం లో 555మంది లబ్ధిదారులకు వచ్చిన మొత్తం ఐదు కోట్ల ఐదు



లక్షల ఇరవై నాలుగు వేల నూట నలభై రెండు రూపాయలు బాధితులకు అండగా సీఎం సహాయనిదికార్పొరేట్ స్థాయిలో వైద్యం పొందలేని బాధితులకు ముఖ్యమంత్రి సహాయనిది అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. సత్తెనపల్లి పట్టణం రఘురామ్ నగర్ ప్రజావేదిక నందు.సత్తెనపల్లి నియోజకవర్గంలోని ముఖ్యమంత్రి సహాయ నిధికి చెందిన 46మంది లబ్ధిదారులకు మంజూరైన 32,41,297రూపాయలు విలువైన చెక్కులను కన్నా లబ్ధిదారులకు అందించడం జరిగింది ఈ కార్యక్రమం లో వివిధ హోదాల్లో వున్న రాష్ట్ర జిల్లా నియోజకవర్గ పట్టణ వార్డు మండల గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# జోజినగర్‌లో 42 ఇళ్లు కూల్చివేతపై సిబిఐతో విచారణ జరిపించాలి

## - మాజీ సిఎం వైఎస్ జగన్... బాధితులను పరామర్శించిన వైసిపి అధినేత



విజయవాడ, డిసెంబరు 16 ప్రభాతవార్త ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వం పేదల భూములను భూకబ్జాదారులకు కట్టబెడుతుందని మాజీ సీఎం, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు వైయస్ జగన్ ఆరోపించారు. విజయవాడ నడిబొడ్డున ఖరీదైన భవానీపురం, జోజినగర్‌లో భూకబ్జాపై, 2016లోనే కన్నేశారని, అందుకే అప్పుడు 1981 నాటి డేట్‌తో ఒక ఫేక్ సొసైటీ ఏర్పాటు చేశారని స్పష్టం చేశారు. అప్పుడు టీడీపీ ప్రభుత్వం ఉందని గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు ఏకంగా జోజినగర్‌లో 42 ఇళ్ల నిర్దాక్షి ణ్యంగా కూల్చేశారని, కాబట్టి ఇందులో కూటమి పెద్దల కుట్ర స్పష్టంగా తెలుతోందని వెల్లడించారు. అందుకే జోజినగర్‌లో ఇళ్ల కూల్చివేతపై సీబీఐ విచారణ జరగాలని వైయస్ జగన్ డిమాండ్ చేశారు. అప్పుడే అన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని తేల్చి చెప్పారు. జోజినగర్ బాధితుల బ్యాంక్ రుణాలు ప్రభుత్వమే చెల్లించాలని, కూల్చివేతలో ఇళ్లు కోల్పోయిన ఆ 42 కుటుంబాలకు తిరిగి ఇళ్లన్నీ కట్టించి ఇవ్వాలని వైయస్ జగన్ కోరారు. లేని పక్షంలో తమ ప్రభుత్వం రాగానే విచారణ జరిపించి, ఈ ఘటనకు బాధ్యులను బోనులో నిలబెట్టి తీరుతామని వెల్లడించారు. జోజినగర్ బాధితులకు పూర్తి అండగా నిలబడతామని, వారి న్యాయ పోరాటానికి పార్టీ తోడుగా ఉంటుందని ప్రకటించారు. బెంగళూరు నుంచి గన్నవరం చేరుకున్న వైయస్ జగన్, నేరుగా విజయవాడ, భవానీపురం జోజినగర్ వెళ్లారు. అక్కడ ఇటీవల 42 ఇళ్లు కూల్చివేయగా, రోడ్డున పడ్డ ఆ కుటుంబాల బాధితులను ఆయన పరామర్శించారు. కోర్టు ఉత్తర్వులున్నా, ఏకపక్షంగా తమ ఇళ్లు కూల్చివేశారని, ఎంత చెప్పినా వినకుండా, పోలీసులు తమ బ్రతుకులు రోడ్డు పాల్జేశారని వారు గోడు వెళ్లబోసుకున్నారు. వారి అంతులేని ఆవేదన, బాధలన్నీ సావధానంగా విన్న వైయస్ జగన్ ఓదార్పునిచ్చారు. ప్రభుత్వ తీరును తీవ్రంగా తప్పుబట్టారు. భవానీపురం జోజినగర్ ఇళ్ల కూల్చివేత అధికార దుర్వినియోగానికి పరాకాష్ఠ. సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగానే ఇళ్ల కూల్చివేత దారుణం. ఈ కూల్చివేతలో సీఎం చంద్రబాబు, ఆయన కుమారుడు నారా లోకేష్, ఎంపీ కేశినేని చిన్నితో పాటు, స్థానిక జనసేన కార్పొరేటర్ సోదరుడి ప్రమేయం ఉంది. సుప్రీంకోర్టులో కేసు విచారణలో ఉండగానే ఇళ్లు ఎలా కూల్చేస్తారు? పేదలకు అండగా ఉండాల్సిన ప్రభుత్వమే వారికి వ్యతిరేకంగా అఫిడవిట్లు, పిటిషన్లు వేయడం దుర్మార్గం. విజయవాడ జోజినగర్‌లో 42 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. వారు 25 ఏళ్ల నుంచి ఇళ్లు కట్టుకుని ఉంటే, ఒకేసారి వచ్చి ధ్వంసం చేశారు. సుప్రీంకోర్టులో ఈ స్థలం గురించి న్యాయపోరాటం జరుగుతోంది. దీనిపై విచారణ కొనసాగుతోంది. డిసెంబరు 31 వరకు, 42 కుటుంబాలకు సుప్రీంకోర్టు ఊరటనిచ్చింది. ఇక్కడ 1981 డేట్‌తో ఫేక్ సొసైటీని 2016లో ఏర్పాటు చేశారు. అది కూడా బయటకు రావాలి. ప్రభుత్వం పేదలకు అండగా ఉండాల్సింది పోయి, వారికి వ్యతిరేకంగా అఫిడవిట్లు, పిటిషన్లు వేసింది. అందుకే ఇక్కడి మొత్తం వ్యవహారంపై విచారణ జరగాలి. వాస్తవాలు బయటకు రావాలి అని జగన్ డిమాండ్ చేశఆరు.

# గ్లోబల్‌సౌత్ పటిష్టతకు ఇథియోపియా భారత్ కీలక భాగస్వామి

## ఇథియోపియా ప్రధాని స్వయంగా కారు నడిపి మోడీని హోటల్‌కు తోడ్కొని వెళ్లిన అడ్డీస్



అబాబా(ఇథియోపియా), డిసెంబరు 16: మూడుదేశాలపర్యటనలోభాగంగా ప్రధాని మోడీ మంగళవారం తూర్పుఆఫ్రికా దేశం అయిన ఇథియోపియాలో పర్యటన ప్రారంభించారు. నోబెల్ శాంతిపురస్కార గ్రహీత ఇథియోపియా ప్రధానమంత్రి అబీఅహ్మద్ అలీ స్వయంగా ప్రధాని మంత్రికి ఎయిర్‌పోర్టులో స్వాగతం పలికి ప్రదాని బసచేసే హోటల్‌కు తోడ్కొని వెళ్లారు. మార్గ మధ్యంలో నగరంలోని సైన్స్‌మ్యూజియం, ఫ్రెండిషప్ పార్క్‌లు ప్రధాని సందర్శించారు. నాగరికత పరంగా రెండుదేశాలో ప్రాచీన స్వాభావిక నాగరికతతో ఉన్నాయని మోడీ సందర్భంగా తన సోషల్ మీడియా ఖాతాలో పోస్టు చేసారు. ఇథియేపియో ఒక గొప్పచరిత్ర ఉన్న దేశమని, సంస్కృతి సాంప్రదాయాలకు విలువలిచ్చే దేశంగా మోడీ కొనియాడారు. జోర్డాన్ పర్యటనను ముగించుకున్న ప్రధాని అక్కడి నుంచే నేరుగా ఇథియోపియాకు చేరుకున్నారు. తన జోర్డాన్ పర్యటన సత్ఫలితాలిచ్చిందని భారత్ జోర్డాన్ ఫలితాలు మరింత పటిష్టం కాగలవని ఆకాంక్షిస్తున్నట్లు ప్రధాని తన పోస్టులో పేర్కొన్నారు. మంగళ, బుధవాల్లో జరిగే ఇథియోపియా టూర్‌లోప్రధాని అబి అహ్మద్ అలీతో విస్తృతస్థాయిలో ద్వైపాక్షిక భేటీ నిర్వహిస్తారు. ఆఫ్రికా కూటమికి ప్రధాన కేంద్రంగా కూడా ఉన్న అడ్డీస్ అబాబా పర్యటన తనకు ఎంతో ప్రత్యేకమని మోడీ పేర్కొన్నారు. 2023లో జి20 అధ్యక్ష స్థానంలో ఉన్నపుడు ఆఫ్రికన్‌యూనియన్‌ను జి20లో శాశ్వత సభ్యదేశంగా ఆహ్వానించిన అంశాన్ని గుర్తుచేసుకున్నారు. పార్లమెంటు ఉభయసభలను ద్దేశించి మోడీ ప్రసంగిస్తారు. అలాగే భారత సంతతి కుటుంబాలను కూడా కలుసుకుంటారు. గ్లోబల్‌సౌత్ దిశగా భారత్ ఇథియోపియాల సహకారం వర్ధిల్లుతుందని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. మోడీ పర్యటన లో ఈ సారి ఆయా దేశ అధ్యక్షులు యువరాజులు స్వయంగా తమ వాహనంలో మోడీని తోడ్కొని రావడం విశేషంగా భావిస్తున్నారు. ప్రపంచ దేశాల్లో భారత ప్రతిష్ట ఇనుమడిస్తోందనడానికి ఇదొక ఉదాహరణగా నిలిచింది.

## పెద్దిరెడ్డి వెంకటరెడ్డికి నివాళులర్పించిన డాక్టర్ 'గజ్జల'



సత్తెనపల్లి రూరల్, డిసెంబర్ 16ప్రభాతవార్త : నకరికల్లు మండలం దేచవరం గ్రామానికి చెందిన పెద్దిరెడ్డి వెంకటరెడ్డి గారు అనారోగ్య కారణంగా పరమ పదించారు. సమాచారం తెలుసు కున్న సత్తెనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ..డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.. గారు దేచవరం గ్రామంలోని వెంకటరెడ్డి నివాసానికి వెళ్లి వారి భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి ,కందుల లక్ష్మారెడ్డి , కందుల నాగార్జున రెడ్డి , భవనం రమణారెడ్డి , దొడ్డ బ్రహ్మ రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జడపల్లి తండా-కంచుబోడు తండా రోడ్డు, వంతెనకు అటవీ అనుమతులపై వినతి

అచ్చంపేట, డిసెంబర్ 16, ప్రభాతవార్త: పల్నాడు జిల్లా అచ్చంపేట మండలం జడపల్లి తండా - కంచుబోడు తండాల మధ్య నిర్మించాల్సిన రోడ్డు మరియు వంతెనకు అవసరమైన అటవీ శాఖ అనుమతుల కోసం జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ అంశంపై త్వరలోనే తగు చర్యలు తీసుకుంటామని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట మండల ఎంపీపీ భూక్య స్వర్ణమ్మ రమేష్ నాయక్, పాపిరెడ్డి, బీ.టి. నాయక్, కృష్ణ నాయక్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా, పల్నాడు జిల్లాలోని ఎస్‌డీఎల్సీ, డీఎల్సీ కమిటీలలో అటవీ హక్కుల చట్టం-2006 ప్రకారం నామినేటెడ్ సభ్యులను నియమించాల్సిందిగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారిని గతంలో కోరడం జరిగింది. దీనికి అనుగుణంగా జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి గుంటూరు జిల్లా ముఖ్య కార్యనిర్వహణ అధికారిని సంప్రదించి, కమిటీల నియామకంపై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరినట్లు తెలిపారు.

## గద్దల దాసుకు ఘననివాళి

ముప్పాళ్ల, డిసెంబర్ 16, ప్రభాతవార్త:ముప్పాళ్ళ మండలం ముప్పాళ్ళ గ్రామానికి చెందిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గద్దల కృపారావు గారి తండ్రి దాసు గారు ఇటీవల పరమపదించారు. సమాచారం తెలుసుకున్న సత్తనపల్లి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త ..డాక్టర్ గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి.. ముప్పాళ్ళ లోని దాసు గారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మారూరి రామలింగారెడ్డి గారు, రెండ్డేదుల వెంకటేశ్వర్ రెడ్డి , చావ రమేష్ బాబు , కళ్ళం శివరామి రెడ్డి , జానీ భాష , కాసిం, సుభాని , బాలు, శ్రీనివాస్ రెడ్డి , బ్రహ్మారెడ్డి , సుబ్బారెడ్డి , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

17-12pg10 12 GNT_17-12pg10.qxd 16/Dec/25 9:16 PM Page 1



# కోట్లు కురిపించిన మినీ వేలం

## కామెరూన్ ఆల్ టైమ్ రికార్డ్

## రూ.25.20 కోట్లకుకొన్న కోల్‌కతా



**న్యూఢిల్లీ:** 2026 సీజన్‌కు సంబంధించిన ఐపీఎల్ మినీ వేలంలో గత రికార్డులన్నీ బద్దలయ్యాయి. మొదట్నుంచి అనుకున్నట్లుగానే ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్‌కు భారీ డిమాండ్ ఏర్పడింది. అతడిని కోల్‌కతా నైట్‌రైడర్స్ జట్టు రూ.25.20 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. దీంతో ఐపీఎల్ మినీ వేలం చరిత్రలో అత్యధిక ధర పలికిన ఆటగాడిగా గ్రీన్ ఆల్ టైమ్ రికార్డ్ కొట్టాడు. అయితే ఈ వేలంలో యువక్రికెటర్లు కోట్లు కొల్లగొడుతుంటే, గత సీజన్లలో దంచేసిన ఆటగాళ్లకు మాత్రం చుక్కెదురైంది. కనీస ధరకు కూడా వీళ్లను కొనేందుకు ఏ ఫ్రాంచైజీ ఆసక్తి చూపించలేదు. గతంలో మ్యాచ్ విజేతలుగా పేరొందిన రచిన్ రవీంద్ర, బెయిర్‌స్టో, విజయ్ శంకర్, డెవాన్ కాన్వే, బెయిర్‌స్టో, లివింగ్‌స్టోన్ వంటి హిట్టర్లను కనీస ధరకు కూడా ఎవరూ కొనలేదు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో అర్ధ శతకాలతో రెచ్చిపోయిన పృథ్వీ షా, సర్ఫరాజ్ ఖాన్‌లను సైతం ఫ్రాంచైజీలు పట్టించుకోలేదు. తెలుగు కుర్రాడు శ్రీకర్ భరత్ ను సైతం వదిలేశారు. వీరిలో పాటు న్యూజిలాండ్, ఆస్ట్రేలియా ప్లేయర్లకు కూడా వేలంలో బిగ్ షాక్ తగిలింది. జమ్ముకశ్మీర్ పేసర్ అకీబ్ దార్ రూ.8.40 కోట్లు పలకగా, ఉత్తరప్రదేశ్ కుర్రాడు ప్రశాంత్ వీర్ ఏకంగా రూ.14.20 కోట్లు కొల్లగొట్టాడు. మరో యంగ్‌స్టర్ కార్తిక్ శర్మను సైతం రూ.14.20 కోట్లకు చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకుంది. శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీషా పతిరానా కోసం ఢిల్లీ, లక్నో జట్లు పోటీపడ్డాయి. చివరకు కోల్‌కతా రూ.18కోట్లకు వేలంలో దక్కించుకుంది.

ఆట

## షూటింగ్ ఛాంపియన్‌షిప్‌లో..

# మను, సిమ్రాన్‌కు స్వర్ణాలు



**న్యూఢిల్లీ:** డాక్టర్ కర్ణి సింగ్ షూటింగ్ రేంజ్‌లో జరిగిన 68వ జాతీయ షూటింగ్ ఛాంపియన్‌షిప్ పోటీల లో వరుసగా సీనియర్, జూనియర్ మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లలో డబుల్ ఒలింపిక్ పతక విజేత మను భాకర్, ఐఎస్ఎస్ఎఫ్ ప్రపంచ కప్ ఫైనల్ 2025 బంగారు పతక విజేత సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ అత్యుత్తమ ప్రదర్శనలు ఇచ్చి బంగారు పతకాలు గెలుచుకున్నారు. ఫైనల్లో మను 36 పాయింట్లు సాధించి స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుంది. కర్ణాటకకు చెందిన దివ్య టిఎస్ 32 పాయింట్లతో రజతం గెలుచుకుంది. 28 టార్గెట్లను ఛేధించిన తర్వాత అంజలి చౌదరి కాంస్య పతకాన్ని గెలుచుకుంది. ఇక జూనియర్ మహిళల 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఫైనల్లో సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ తన అద్భుతమైన ప్రదర్శనతో 39 పాయింట్లు సాధించి బంగారు పతకాన్ని గెలుచుకుంది. ద్వారం ప్రణవి రజతం గెలుచుకోగా, హర్యానాకు చెందిన పాలక్ 20 పాయింట్లతో కాంస్యం గెలుచుకుంది. షూట్‌ఆఫ్‌లో ఓడిపోయిన తర్వాత తను శ్రీ తోమర్ (19) నాల్గవ స్థానంలో నిలిచాడు. ఆ తర్వాత సెజల్ రాజు కాంబ్లే (14), మేగానా సాదులా (11), లావణ్య కన్వర్ (7) ఉన్నారు. ఫైనల్‌లో పరిష రాణించలేదు. మహిళల టీమ్ 25 మీటర్ల స్పోర్ట్స్ పిస్టల్ ఈవెంట్‌లో, మహారాష్ట్ర జట్టు శీతల్ ప్రీతమ్ దేశాయ్ (577-12+), అభిద్న్యా అశోక్ పాటిల్ (575-13+), రాహి సర్నోబత్ (574-15+) కలిసి 1726-40+స్కోరుతో బంగారు పతకాన్ని గెలుచుకుంది.

# టీమిండియాలో వైస్ పోరు!

## శుభ్‌మన్ సీటుకే ఎసరు

## పోటీ పడుతున్న ప్లేయర్లు






**న్యూఢిల్లీ:** టీమిండియాలో వైఎస్ కెప్టెన్ కోసం ప్లేయర్ల మధ్య పోరు జరుగుతోంది. టీమిండియా యువ స్టార్, టీ20 వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కెరీర్ ప్రస్తుతం గడ్డు కాలాన్ని ఎదుర్కొంటోంది. ఒకవైపు టీమ్ ఇండియా దక్షిణాఫ్రికాపై విజయాలు సాధిస్తున్నప్పటికీ, గిల్ వ్యక్తిగత ప్రదర్శన మాత్రం అత్యంత పేలవంగా ఉందంటూ సాటి ప్లేయర్లే తెరవెనుక రాజకీయం చేస్తున్నారు. దీంతో 2025 సంవత్సరం గిల్ పాలిట ఒక పీడకలలా మారింది. కేవలం జైస్వాల్ మాత్రమే కాదు, అభిషేక్ శర్మ, సంజు శాంసన్ కూడా ఓపెనింగ్ స్లాట్ కోసం పోటీ పడుతున్నారు. సంజు శాంసన్ కూడా స్మాట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. దీంతో 2026 టీ20 వరల్డ్ కప్ నాటికి గిల్ తన ఫామ్‌ను నిరూపించుకోకపోతే, వైస్ కెప్టెన్సీ మాట దేవుడెరుగు జట్టులో స్థానమే గల్లంతయ్యే ప్రమాదం ఉంది. ఈ ఏడాది గిల్ గణాంకాలు చూస్తే ఎవరైనా ఆశ్చర్యపోవాల్సిందే. ఒక ఓపెనర్‌గా, అందులోనూ వైస్ కెప్టెన్‌గా ఉన్న గిల్ ప్రదర్శన ఏమాత్రం ఆశాజనకంగా లేదు. ఈ ఏడాది ఇప్పటివరకు ఆడిన దాదాపు 15 టీ20 మ్యాచ్‌లలో గిల్ ఒక్క హాఫ్ సెంచరీ (50) కూడా నమోదు చేయలేకపోయాడు. అంతేకాకుండా ఈ ఏడాది అతని బ్యాటింగ్ సగటు కేవలం 24.25 మాత్రమే. ఇక స్ట్రైక్ రేట్ చూస్తే టీ20 ఫార్మాట్‌కు అవసరమైన వేగం గిల్ బ్యాటింగ్‌లో లోపించింది. దీంతో కెరీర్ రికార్డు పెద్ద ఆశాజనకంగా లేదు. ఇప్పటివరకు 35కి పైగా టీ20 మ్యాచ్‌లు ఆడినా, అతని కెరీర్ సగటు ఇంకా 30 లోపే (సుమారు 28.03) ఉండటం గమనార్హం. వీటన్నింటి దృష్ట్యా గిల్ స్థానానికి ఎసరు పెట్టేందుకు కొందరు పావులు కదుపుతున్నారు. గిల్ విఫలమవుతున్న వేళ, దేశవాళీ క్రికెట్‌లో పరుగుల వరద పారిస్తున్న మరో యువ ఓపెనర్, డేంజర్ బ్యాటర్ యశస్వి జైస్వాల్ రూపంలో గిల్‌కు పెద్ద ముప్పు పొంచి ఉంది. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ లో ముంబై తరపున ఆడుతున్న జైస్వాల్, హర్యానాపై అద్భుతమైన సెంచరీ (101 పరుగులు) బాది సెలెక్టర్లకు గట్టి సంకేతాలు పంపాడు. జైస్వాల్ వంటి విధ్వంసకర ఆటగాడు ఫామ్‌లో ఉండగా, నిలకడ లేని గిల్‌ను వైస్ కెప్టెన్ హోదాలో ఎన్నాళ్లు కొనసాగిస్తారనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. అలాగే వైస్ కెప్టెన్ లైన్లో సంజు, అభిషేక్ కూడా పోటీ పడుతున్నారు. కేవలం జైస్వాల్ మాత్రమే కాదు, అభిషేక్ శర్మ, సంజు శాంసన్ కూడా ఓపెనింగ్ స్లాట్ కోసం పోటీ పడుతున్నారు. సంజు శాంసన్ కూడా స్మాట్‌లో అద్భుతంగా రాణిస్తున్నాడు. గిల్ తన బ్యాటింగ్ శైలిని మార్చుకోకపోతే, డగౌట్‌లో కూర్చోక తప్పదనే భావన వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో రాబోయే మ్యాచ్‌లే గిల్ భవిష్యత్తును నిర్ణయించనున్నాయి.

# భారత్ 315 రన్స్‌తో భారీ విజయం

## 93 పరుగులకే కుప్పకూలిన మలేసియా

**న్యూఢిల్లీ:** అండర్19 ఆసియా కప్ 2025లో భారత్ 315 పరుగుల తేడాతో మలేషియాను చిత్తుగా ఓడించింది. దుబాయ్ వేదికగా మంగళవారం టాస్ గెలిచి భారత్‌ను బ్యాటింగ్‌కు ఆహ్వానించిన మలేషియా జట్టు భారీ మూల్యం చెల్లించుకుంది. ఆరంభం నుంచి హిట్టింగ్ ప్రారంభించిన టీమిండియా పవర్ ప్లేలో బౌండరీల మోత మోగించింది. అదే సమయంలో వికెట్లు కూడా చేజార్చుకుంది. కెప్టెన్ ఆయుష్ మాత్రే, ఫస్ట్ డౌన్ బ్యాటర్లు విహాన్ మల్హోత్రా త్వరగా వికెట్లు కోల్పోగా, వైభవ్ సూర్యవంశీ 50 పరుగులు చేసి అవుటయ్యాడు. వేదాంత్ త్రివేది కూడా నిలకడగా





ఆడి సెంచరీ మిస్ చేసుకున్నాడు. అయితే మిడిలార్డర్‌లో బ్యాటింగ్‌కి వచ్చిన టీమిండియా వికెట్ కీపర్ అభిగ్యాన్ కుందు మలేషియా బౌలర్లకు చుక్కలు చూపెట్టాడు. 125 బంతులు ఆడిన అభిగ్యాన్ 17 ఫోర్లు, 9 సిక్సర్లతో 209 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. వేదాంత్, అభిగ్యాన్ నాలుగో వికెట్‌కు ఏకంగా 209 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఆఖర్లో కనిష్క్ చౌహాన్ అభిగ్యాన్ 36 బంతుల్లో 87 పరుగులు బాదడంతో టీమిండియా నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 408 పరుగులు చేసింది. మలేషియా బౌలర్ మొహమ్మద్ అక్రమ్ ఐదు వికెట్లు తీసుకున్నాడు. ఇక లక్ష్య ఛేదనలో మలేషియా 93 పరుగులకే కుప్పకూలింది. ఆ జట్టులో హంజా పంగి (35) టాప్ స్కోరర్ కాగా, డియాజ్ పాత్రో (13), ముహద్ అఫినిద్ (12) పరుగులు చేశారు. అజీజ్ వాజ్జి, మహ్మద్ హైరిల్, మహమ్మద్ అక్రమ్ డకౌట్ అయ్యారు. ముహమ్మద్ అలీఫ్ (1), మహమ్మద్ ఫతుల్ ముయిన్ (6), ఎన్ సత్నకుమారన్ (5) ఇలా వచ్చి అలా పెవిలియన్‌కు చేరారు. భారత్ బౌలర్లలో దీపేశ్ దేవేంద్రన్ (5/22) మలేషియా పతనాన్ని శాసించాడు. ఉదవ్ మోహన్ 2, కిషన్ కుమార్ సింగ్, ఖిలాన్ పటేల్, కాన్షిక్ చౌహాన్ ఒక్కో వికెట్ పడగొట్టారు.

## నేటి సౌతాఫ్రికా సిరీస్:

# టీమిండియాకు షాక్

## అక్షర్ స్థానంలో షాబాజ్ అహ్మద్

**న్యూఢిల్లీ:** ధర్మశాల వేదికగా దక్షిణాఫ్రికా జరిగిన మూడో టీ20 మ్యాచ్‌లో విజయం సాధించి జోష్‌లో ఉన్న భారత జట్టుకు షాక్ తగిలింది. స్టార్ ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ దక్షిణాఫ్రికాతో ఈ నెల 17 నుండి జరగనున్న చివరి రెండు టీ20 మ్యాచ్‌లకు దూరం అయ్యాడు. ఈ విషయాన్ని బీసీసీఐ వెల్లడించింది. అతడు అనారోగ్యంతో బాధపడుతున్నట్లు తెలిపింది. అతడి స్థానంలో లెఫ్టార్మ్ స్పిన్ ఆల్‌రౌండర్ షాబాజ్ అహ్మద్ ను ఎంపిక చేసింది. బెంగాల్‌కు చెందిన 31 ఏళ్ల షాబాజ్ అహ్మద్ టీమిండియా తరపున ఇప్పటి వరకు 3 వన్డేలు, 2 టీ20లు ఆడాడు. మొత్తం 5 వికెట్లు పడగొట్టాడు. ఇక ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ప్రస్తుతం భారత్ 2-1తో ఆధిక్యంలో ఉంది. ఈ నెల 17న లక్నో వేదికగా భారత్, దక్షిణాఫ్రికా జట్ల మధ్య నాలుగో టీ20 మ్యాచ్ జరగనుంది. ఈ మ్యాచ్‌లోనూ విజయం సాధించి సిరీస్‌ను మరో మ్యాచ్ ఉండగానే గెలుచుకోవాలని భారత్ భావిస్తోంది. మరోవైపు ఈ మ్యాచ్‌లో ఎలాగైనా గెలిచి సిరీస్‌ను సమం చేయాలని సౌతాఫ్రికా పట్టుదలగా ఉంది. చివరి రెండు టీ20ల కోసం నవీకరించిన టీమిండియాలో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్), అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, జితేష్ శర్మ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), జస్‌ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, వాషింగ్టన్ సుందర్, షాబాజ్ అహ్మద్ ఉన్నారు.

# ఆల్‌టైమ్ కనిష్టానికి రూపాయి

## డాలర్ వర్సెస్ భారత్ రూపీ 91.14

వాణిజ్యం



**న్యూఢిల్లీ, డిసెంబరు 16:** డాలరుతోరూపాయి చెలామణీ మరింతగా క్షీణించింది. విదేశీ కరెన్సీ మార్పిడి కౌంటర్లలో భారత్‌రూపాయి ముందురోజు 90.78 వద్ద చెలామణి అయితే మంగళవారం మరికొంత క్షీణించింది. 90.98రూపాయలవద్ద చెలామణి కొనసాగింది. ఉదయం 12 గంటలప్రాంతంలో 36 పైసలు క్షీణించి రూ.91.14వద్ద ఆల్‌టైమ్ కనిష్టానికి పడిపోయింది. పది ట్రేడింగ్ సెషన్లలో రూపాయివిలువ 90 నుంచి 91కి క్షీణించడం పతనాన్ని మరింతగా సూచిస్తోంది. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం జాప్యం కావడంతో ఇన్వెస్టర్ల సెంటిమెంట్ దెబ్బతిన్నట్లు కనిపిస్తోంది. ఈ ప్రభావంతో మార్కెట్లనుంచి డాలర్‌పెట్టుబడులు కూడా ఎక్కువ విత్‌డ్రా అవుతున్నాయి. ఫలితంగా డాలర్ రోజురోజుకూ పటిష్టం అయి రూపాయి క్షీణతకు కారణం అవుతోంది. మార్కెట్ల ఒడిదొడుకులుకూడా ఇందుకు కారణం అవుతున్నట్లు అంచనా. ట్రేడింగ్‌ముగిసే సమయానికి 35 పైసలు క్షీణించిందని కరెన్సీ నిపుణులు చెపుతున్నారు. 2025లో ఇప్పటివరకూ రూపాయి 6.3శాతం క్షీణించింది. ఒక్క డిసెంబరులోనే భారత్ కరెన్సీ 1.72శాతం క్షీణించింది. ఈనెల 3వ తేదీ కూడా రూపాయి 90 దిగువకు పడిపోయిన సంగతి తెలిసిందే. దీనికితోడు కరెంటుఖాతా లోటుకూడా కనిపిస్తోంది. దేశ వాణిజ్యలోటు కూడా ఐదునెలల కనిష్టానికి అంటే 24.53 బిలియన్ డాలర్లకు చేరింది. కొంతలో కొంత ఎగుమతులు పెరగడంతో వాణిజ్యలోటు కొంత ఊరటనిచ్చిందని అంచనా. అయితే ఈక్విటీ మార్కెట్లలో ఇన్వెస్టర్లు మాత్రం 1.61 లక్షలకోట్లు ఇప్పటివరకూ విత్‌డ్రాచేసారు. అంటే పెట్టుబడులు ఉపసంహరించుకున్నారు. ఒక్క డిసెంబరులోనే ఇప్పటివరకూ రూ.17,821కోట్లు విత్‌డ్రా అయ్యాయి. ప్రధాన ఆర్థిక సలహాదారు వి.అనంత నాగేశ్వరన్ గత వారం మాట్లాడుతూ వచ్చే ఏడాది మార్చినాటికి భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం ఖరారు కావచ్చని అంచనావేస్తూ చేసిన వ్యాఖ్యలు రూపాయిక్షీణతను కొంత కట్టడిచేసాయి.

# నష్టాల్లోనే ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ

## ఇండో యుఎస్ ట్రేడ్ డీల్ డిలే ఎఫెక్ట్!

## ఆల్‌టైమ్ కనిష్టానికి రూపాయి మూలం



**ముంబయి, డిసెంబరు 16:** దేశీయ స్టాక్ మార్కెట్లు మంగళవారం భారీ నష్టాలతో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, దేశీయంగా మెటల్, రియల్టీ, ఫైనాన్షియల్ రంగాల షేర్లలో వెల్లువెత్తిన అమ్మకాల ఒత్తిడి సూచీలపై తీవ్ర ప్రభావం చూపింది. ట్రేడింగ్ ముగిసే సమయానికి సెన్సెక్స్ 533.50 పాయింట్లు నష్టపోయి 84,679.86 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 167.20 పాయింట్లు క్షీణించి 25,860.10 వద్ద ముగిసింది. సెన్సెక్స్ షేర్లలో యాక్సిస్ బ్యాంక్, ఎటర్నల్ అత్యధికంగా 5 శాతం వరకు పతనమయ్యాయి. హెచ్‌సిఎల్ టెక్నాలజీస్, టాటా స్టీల్, బజాజ్ ఫిన్‌సర్వ్, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫైనాన్స్, ఎన్టీపీసీ వంటి హెవీవెయిట్ షేర్లు కూడా ఒక శాతానికి పైగా నష్టపోయాయి. మరోవైపు, టైటాన్, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు మాత్రం ఒక శాతానికి పైగా లాభపడి మార్కెట్‌కు కొంత మద్దతునిచ్చాయి. ఎంఎం, ఏషియన్ పెయింట్స్, ట్రెంట్ షేర్లు కూడా స్వల్ప లాభాలతో గ్రీన్‌లో ముగిశాయి. విస్తృత మార్కెట్లోనూ ఇదే ధోరణి కనిపించింది. నిఫ్టీ మిడ్‌క్యాప్ 100 సూచీ 0.83 శాతం, స్మాల్‌క్యాప్ 100 సూచీ 0.92 శాతం నష్టపోయాయి. రంగాల వారీగా రియల్టీ, ప్రైవేట్ బ్యాంక్, పిఎస్‌యూ బ్యాంక్, ఐటీ సూచీలు నష్టాల్లో ముగియగా, కన్స్యూమర్ డ్యూరబుల్స్, మీడియా రంగాల షేర్లు మాత్రమే లాభపడ్డాయి. మరోవైపు, డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ మరింత క్షీణించి 91.14 వద్ద చారిత్రక కనిష్ఠ స్థాయికి చేరింది. మార్కెట్ నిపుణుల ప్రకారం, నిఫ్టీ 25,870 కీలక సపోర్ట్ స్థాయిని కోల్పోవడం వల్ల ప్రతికూల సెంటిమెంట్ పెరిగింది. స్వల్పకాలంలో నిఫ్టీ 25,700 స్థాయికి దిగివచ్చే అవకాశం ఉందని, ఎగువన 25,95026,000 జోన్ కీలక నిరోధకంగా పనిచేయవచ్చన్న అంచనాలున్నాయి. బిఎస్ఇలో మొత్తం 1654 షేర్లు పెరిగితే 2523 షేర్లు క్షీణించాయి. 170 కంపెనీల షేర్లు మాత్రం యధాతథంగా కొనసాగాయి. బిఎస్ఇ స్మాల్‌క్యాప్‌సూచీ 0.69శాతం క్షీణిస్తే మిడ్‌క్యాప్‌సూచీ 0.78శాతం పడిపోయింది.

# ఛాట్‌జిపిటిలో కొత్త ఫీచర్ 'అడల్ట్ మోడ్'



**శాన్‌ఫ్రాన్సిస్కో, డిసెంబరు 16:** : ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో సంచలనాలు సృష్టిస్తున్న ఓపెన్‌ఎఐ, తన ఛాట్‌జిపిటిలో మరో కొత్త ఫీచర్‌ను తీసుకురాబోతోంది. ప్రత్యేకించి వయోజనులను లక్ష్యంగా చేసుకుని 'అడల్ట్ మోడ్'ను ప్రవేశపెట్టనున్నట్లు ప్రకటించింది. ఈ కొత్త ఫీచర్ 2026 మొదటి త్రైమాసికంలో అందుబాటులోకి వస్తుందని కంపెనీ వర్గాలు వెల్లడించాయి.

ఓపెన్‌ఎఐ అప్లికేషన్స్ సిఇఒ ఫిడ్జీ సిమో, కొత్త జిపిటి5.2 మోడల్‌పై జరిగిన సమావేశంలో ఈ విషయాన్ని ప్రకటించారు. 'అడల్ట్ మోడ్' అనేది వయసు ధ్రువీకరించబడిన వయోజనులకు మాత్రమే అందుబాటులో ఉంటుందని ఆమె స్పష్టంచేశారు. మైనర్లు దీనిని వినియోగించకుండా కఠినమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందు కోసం ఎంపిక చేసిన కొన్ని దేశాల్లో ఇప్పటికే వయసు నిర్ధారణ ప్రక్రియను పరీక్షిస్తున్నట్లు వివరించారు. ఈ ఫీచర్ వినియోగదారులందరికీ డిఫాల్ట్‌గా ఆఫ్ చేయబడి ఉంటుంది. అవసరమైన వారు ప్రత్యేకంగా అభ్యర్థించి, వయసు ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేస్తేనే అడల్ట్ మోడ్ కంటెంట్‌ను యాక్సెస్ చేయగలరు. ఈ మోడ్‌కు కొన్ని పరిమితులు ఉంటాయని సంస్థ తెలిపింది. ఓపెన్‌ఎఐ సిఇఒ శామ్ ఆల్ట్‌మన్ సైతం తన ఎక్స్ ఖాతా ద్వారా ఈ అప్‌డేట్‌పై స్పందించారు. సున్నితమైన కంటెంట్ విషయంలో బాధ్యతాయుతంగా వ్యవహరించేందుకే ఈ పటిష్ఠమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది.

# 600 బిలియన్ డాలర్లతో మస్క్ టాప్ బిలియనీర్



**న్యూయార్కు, డిసెంబరు 6:** టెక్ దిగ్గజం, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ చరిత్ర సృష్టించారు. 600 బిలియన్ డాలర్ల నికర సంపదను సాధించిన తొలి వ్యక్తిగా ఆయన రికార్డు సృష్టించారు. ఫోర్బ్స్ వెల్లడించిన వివరాల ప్రకారం స్పేస్ టెక్నాలజీ సంస్థ స్పేస్‌ఎక్స్ త్వరలో పబ్లిక్ ఇష్యూకి రానుందన్న వార్తలే ఈ భారీ పెరుగుదలకు కారణంగా నిలిచాయి. స్పేస్‌ఎక్స్‌ను సుమారు 800 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో పబ్లిక్ లిస్టింగ్ చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. స్పేస్‌ఎక్స్‌లో మస్క్‌కు దాదాపు 42 శాతం వాటా ఉంది. ఈ వాల్యుయేషన్ ప్రకారం ఒక్క స్పేస్‌ఎక్స్ నుంచే ఆయన సంపదకు 168 బిలియన్ డాలర్లు అదనంగా చేరతాయి. దీంతో సోమవారం నాటికి ఆయన మొత్తం సంపద 677 బిలియన్ డాలర్లకు చేరినట్లు ఫోర్బ్స్ అంచనా వేసింది. గత అక్టోబర్‌లోనే మస్క్ 500 బిలియన్ డాలర్ల మార్క్‌ను దాటిన విషయం తెలిసిందే. మస్క్ సంపద పెరగడానికి టెస్లా, ఎక్స్‌ఎఐ కంపెనీలు కూడా దోహదం చేస్తున్నాయి. టెస్లాలో ఆయనకు 12 శాతం వాటా ఉండగా, ఈ ఏడాది ఆ కంపెనీ షేర్లు 13 శాతం పెరిగాయి. డ్రైవర్ సీటులో సేఫ్టీ మానిటర్ లేకుండా రోబోట్యాక్సీలను పరీక్షిస్తున్నామని మస్క్ ప్రకటించడంతో సోమవారం టెస్లా స్టాక్ దాదాపు 4 శాతం లాభపడింది. మరోవైపు మస్క్‌కు చెందిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఎక్స్‌ఎఐ కూడా 230 బిలియన్ డాలర్ల వాల్యుయేషన్‌తో 15 బిలియన్ డాలర్ల నిధుల సమీకరణకు చర్చలు జరుపుతోంది. ఈ పరిణామాలపై వ్యాఖ్యానించేందుకు మస్క్, టెస్లా, స్పేస్‌ఎక్స్, ఎక్స్‌ఎఐ సంస్థలు వెంటనే స్పందించలేదని రాయిటర్స్ తెలిపింది.




# ఎటిఎం, యుపిఐలతో పిఎఫ్ విత్‌డ్రా

**న్యూఢిల్లీ,డిసెంబరు 16:** వచ్చే ఏడాది మార్చిలోగా ఎటిఎం, యూపిఐ ద్వారా పిఎఫ్ ఉపసంహరణ సదుపాయాన్ని అందుబాటులోకి తెస్తామని కేంద్ర కార్మిక శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ వెల్లడించారు. ఇపిఎఫ్ఒ చందాదారులు పిఎఫ్ నిధుల ఉపసంహరణ ప్రక్రియను సులభతరం చేసేందుకు కేంద్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఇందులో భాగంగా ఎటిఎం, యూపిఐ ఉపసంహరణ సదుపాయం తీసుకొస్తామని గతంలోనే ప్రకటించింది. పిఎఫ్ సొమ్ము ఉద్యోగులదేనని, ఈ మొత్తాన్ని ఉపసంహరించుకునే ప్రక్రియను సులభతరం చేయాలని చూస్తున్నామని అన్నారు. ఎటువంటి కారణం చూపకుండా 75 శాతం వరకు పిఎఫ్‌ను ఉపసంహరించుకోవచ్చని స్పష్టం చేశారు. ఎటిఎం ద్వారా పిఎఫ్ ఉపసంహరణకు సంబంధించిన ప్రక్రియ కొనసాగుతోందని అన్నారు. 2026 మార్చిలోపు అందుబాటులోకి వస్తుందని తెలిపారు.

ఇపిఎఫ్ఒ ఖాతాలో ఉన్న సొమ్మును ఉపసంహరించుకోవడానికి ఉద్యోగులు ఎన్నో పత్రాలు సమర్పించవలసి వస్తోందని అన్నారు. ఇప్పటికే ఆధార్, యూఎఎన్ అనుసంధానమయ్యాయని గుర్తు చేశారు. పిఎఫ్ ఖాతాను బ్యాంకు ఖాతాకు అనుసంధానం చేయడం ద్వారా డెబిట్ కార్డుతో ఎటిఎంలో ఉపసంహరించుకునే సదుపాయం అందుబాటులోకి తీసుకువస్తామని అన్నారు.

# భారత్ కరెన్సీని దేశంలోకి అనుమతించిన నేపాల్

## రూ.200, రూ.500 నోట్లు తెచ్చుకునే సౌలభ్యం




**ఖాట్మండు, డిసెంబరు 16:** భారత్-నేపాల్ మధ్య ప్రయాణించే వారికి నేపాల్ ప్రభుత్వం శుభవార్త అందించింది. భారత కరెన్సీకి చెందిన రూ.200, రూ.500 నోట్లను తమ దేశంలోకి తీసుకురావడానికి, తీసుకెళ్లడానికి అనుమతిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం నేపాల్, భారత పౌరులిద్దరికీ వర్తిస్తుంది. కేబినెట్ సమావేశం నేపాల్‌సమాచార మంత్రి జగదీశ్ ఖరేల్ ఈ వివరాలు వెల్లడించారు. భారత రిజర్వ్ బ్యాంక్ (ఆర్బీఐ) నవంబరు 28న జారీ చేసిన నోటిఫికేషన్‌కు అనుగుణంగా ఈ నిర్ణయం తీసుకున్నారు. దీని ప్రకారం, ఇరు దేశాల పౌరులు రూ.25 వేల పరిమితి వరకు ఈ నోట్లను తమ వెంట ఉంచుకోవచ్చు. ఈ నిర్ణయం వల్ల వైద్య చికిత్సల కోసం భారత్‌కు వచ్చే నేపాల్ పౌరులకు, అలాగే నేపాల్‌ను సందర్శించే భారత పర్యాటకులకు, యాత్రికులకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని నేపాల్ రాష్ట్ర బ్యాంక్ సీనియర్ అధికారి ఒకరు తెలిపారు. ఇప్పటి వరకు రూ.100 కంటే ఎక్కువ విలువైన భారత నోట్లను కలిగి ఉండటం నేపాల్‌లో చట్టవిరుద్ధం కావడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారు. 2016 నవంబర్‌లో భారత్ రూ.500, రూ.1000 నోట్లను రద్దు చేసిన తర్వాత నేపాల్ కూడా ఆ నోట్ల వినియోగాన్ని నిషేధించింది. ఆ సమయంలో మార్పిడి కాని సుమారు రూ.5 కోట్ల విలువైన పాత నోట్లు ఇప్పటికీ నేపాల్ బ్యాంకింగ్ వ్యవస్థలోనే ఉన్నాయని అక్కడి సెంట్రల్ బ్యాంక్ గణాంకాలు చెబుతున్నాయి. తాజా నిర్ణయంతో సరిహద్దు ప్రాంతాల ప్రజల దైనందిన కార్యకలాపాలు సులభతరం కానున్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14